28-9Pg1exHMNWJQE.qxd:28-9Pg1exHMNWJQE.qxd 01/01/01 9:04 AM Page 1

సంచిక గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 241 పేజీలు: 12 వెల: 6.50

**సిఎం సిద్ధరామయ్యపై లోకాయుక్త కేసు నమోదు** 9లో

**జపాన్ కొత్త ప్రధానిగా మాజీ రక్షణ మంత్రి**




శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవంలో కళాకారులతో సీఎం చంద్రబాబు,మంత్రి కందుల దుర్గేష్

## పర్యాటక ప్రాంతాలుగా అన్ని కీలక దేవస్థానాలు

### ప్రార్థనాలయాలు, దేవాలయాలకు సంబంధించి కొత్త చట్టం

### ప్రపంచాన్ని ఆకర్షించే దిశలో ఏపి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని కీలక దేవస్థానాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.మన రాష్ట్రంలో ఎన్నో పవిత్ర క్షేత్రాలున్నాయని, భవిష్యత్తులో ఏ దేవాలయంలో అపవిత్ర జరగకుండా చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. విజయవాడలో అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్య >>2

# రాష్ట్రానికి భారీ పెట్టుబడులు

## పెద్ద పరిశ్రమలకూ మూలధన రాయితీ

### కొత్త పారిశ్రామిక విధానంతో మరింత అభివృద్ధి

### పొరుగు రాష్ట్రాల విధానాలపై పరిశీలన: సిఎం చంద్రబాబు




**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ఆకర్షిస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చేవారి మూలధనంపై ప్రోత్సహకర రాయితీ ఇస్తామని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులతో వచ్చేవారికి మూలధన రాయితీ ఇచ్చేలా కొత్త నిబంధన తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. పొరుగు రాష్ట్రాలతో పోటీపడి పెట్టుబడులను ఆకర్షించడానికి ఇది తప్పనిసరని యోచిస్తోంది. ఆ మేరకు కొత్త పారిశ్రామిక విధానం ద్వారా కీలక నిర్ణయాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు తెలిసింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా కొత్త పారిశ్రామిక విదానం ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. నూతన పారిశ్రామిక విధానంలో తీసుకురావాల్సిన కీలక అంశాలపై సచివాలయంలో పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో సీఎం గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కొత్త పాలసీ ఎలా ఉండాలి? ఇతర రాష్ట్రాలతో పోటీపడి పెట్టుబడుల ఆకర్షణకు అనుసరించాల్సిన విధానాలుఏమిటి? తమిళనాడు కర్ణాటక, ఒడిశా, మహారాష్ట్ర తెలంగాణ వంటి పోటీ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న పాలసీ నిబంధనలు ఏమిటి? వంటి వివరాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముసాయిదా పారిశ్రామిక విధానంలో కొన్ని మార్పులను సూచించారు. త్వరలో మరోసారి సమీక్షించి నూతన పారిశ్రామిక విధానానికి తుది రూపాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. పొరుగు రాష్ట్రాలు పరిశ్రమలకు మూలధన రాయితీ కింద 20 నుంచి 40 శాతం వరకు ఇస్తున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు అమలైన పారిశ్రామిక విధానాల ప్రకారం భారీ పరిశ్రమలకు మూలధన రాయితీ ఇచ్చేలా నిబంధనలు లేవు. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర , ఒడిశా, తెలంగాణ రాష్ట్రాలు ఎప్పటి నుంచో ఈ విధమైన రాయితీని పారిశ్రామికవేత్తలకు అందిస్తున్నాయి .దీంతో పెట్టుబడిదారులకు ఆయా రాష్ట్రాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాలతో పోటీ పడి పెటుబడులను ఆకర్షించాలంటే మూలధన రాయితీ నిబంధన తీసుకురావాలని అధికారులు సీఎంకు సూచించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కియా కార్ల తయారి పరిశ్రమకు మాత్రమే ఈ రకమైన రాయితీని ప్రభుత్వం ఇచ్చింది. అలాగే ఎంఎస్ఎంఈలు మూలధన రాయితీ పొందుతున్నాయి. ఒక మీదట భారీ, మెగా పరిశ్రమలకు కూడా ఈ రాయితీ ఇచ్చేలా కొత్త పారిశ్రామిక పాలసీలో నిబంధనలను తీసుకురావాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. పరిశ్రమ ఏర్పాటు చేసి ఉత్పత్తిలోకి వచ్చిన 10ఏళ్ల పాటు మూలధన రాయితీఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం, ఒకవేళ 20 శాతం రాయితీ కింద పరిశ్రమకు చెల్లించాలని భావిస్తే ఆ మొత్తాన్ని ఏటా 2 శాతం చొప్పున 10 ఏళ్లలో ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్నట్లు తెలిసింది. ప్రస్తుతం కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాలు 40శాతం, గుజరాత్ 30 శాతాం చొప్పున పారిశ్రామిక వేత్తలకు మూలధన రాయితీలను అందిస్తున్నాయి. దీన్ని పరిగణనలోకి తీసుకుని ఎంతమొత్తాన్ని అందించాలనే దానిపై సీఎం అధికారులతో చర్చించారు.రాష్ట్రంలో అందుబాటులో ఉన్న నైపుణ్య మానవవనరులు, ముడిసరుకు, మార్కెట్ అంశాలను కూడా పరిగణనలో ఉంచుకునిరాయితీగా ఎంత మొత్తాన్ని ఇవ్వాలనే దానిపై ప్రభుత్వం తుదినిర్ణయం తీసుకోనుంది. దీనికి సంబం ధించిన విదివిధా నాలను తయారుచేయాలని సీఎం అధికారులను >>2

# 24 స్థాయీ సంఘాలకు చైర్మన్ల నియామకం

### బిజెపికి 11 కమిటీలు, కాంగ్రెస్‌కు నాలుగు, ఎన్డీయే పార్టీలకు నాలుగు

### డిఎంకె, టిఎంసిలకు రెండేసి,సమాజ్‌వాది పార్టీకి ఒకటి కేటాయింపు

### స్థాయీ సంఘ కమిటీల్లో రాహుల్, కంగనారనౌత్‌లు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పార్లమెంటు స్థాయిలోనియమించాల్సిన 24 స్థాయీ సంఘాల కమిటీలను కేంద్ర ప్రభుత్వం ఏరానపటుచేసింది. ఈనెల 26వ తేదీనుంచే ఈకమిటీలు అమలుకు వచ్చినట్లు అధికారికంగా ప్రకటించింది. మొత్తం 24 కమిటీల్లో శాఖలవారీగా బిజెపికి 11 కమిటీల ఛైర్మన్‌పదవులురాగా బిజెపి మిత్రపక్షాలు నాలుగు ప్యానెళ్ల చీఫ్ పదవులు పొందాయి కాంగ్రెస్ నాలుగు కమిటీలు, డిఎంకె, టిఎంసిలకు రెండేసి చొప్పున సమాజ్‌వాదిపార్టీ ఒక కమిటీ ఛైర్మన్‌పదవులు పొందాయి. ప్రతి కమిటీలోను 31 మంది సభ్యులుంటారు. 21 మంది లోక్‌సభనుంచి పది మంది రాజ్యసభనుంచి ఎన్నికవుతారు. లోక్‌సభలో ఇండియా కూటమి నేతగా ఉన్న రాహుల్‌గాంధీని రక్షణరంగ స్థాయీ సంఘంలో సభ్యునిగా నియమిస్తే బిజెపి ఎంపి కంగనా రనౌత్‌ను కూడా కమ్యూనికేషన్స్, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం స్థాయి సంఘ సభ్యురాలిగా నియమించారు. వివిధ >>2



## ఆరు అంశాలపై కర్ణాటకతో ఒప్పందం

### ఉభయ రాష్ట్రాల అటవీ మంత్రులు భేటీ

### కుంకీ ఏనుగులు ఎపికి తరలింపు సహా ఆరు అంశాలపై కర్ణాటక మంత్రి ఈశ్వర్‌తో కుదిరిన ఒప్పందం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల మధ్య ఆరు కీలకమైన ఒప్పందాలు జరిగాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పనవ్ కల్యాణ్‌తో కర్ణాటక రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖల మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే సమావేశం అయ్యారు. >>2

## గనుల శాఖ మాజీ డైరెక్టర్‌కు జ్యుడీషియల్ రిమాండ్

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డికి అక్టోబరు 10 వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది.గురువారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఆయనను ఏసీబీ అధికారులు హైదారాబాద్‌లో ఆయను అరెస్ట్ చేసారు.గనుల లీజులో అక్రమాలు చేసారనే ఫిర్యాదుపై ఏసీబీ ఆయనపై కేసు నమెదు చేసింది. జెపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమసంస్థలకు >>2

# జగన్ తిరుమల పర్యటన రద్దు



### డిక్లరేషన్ వివాదం తలెత్తడంతో నిర్ణయం మార్చుకున్న మాజీ సిఎం

**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి ఎవరైనా హిందూయేతరులు వస్తే ఖచ్చితంగా స్వామివారిపై, హిందు మతంపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వాలి. ఇప్పుడు ఇదే డిక్లరేషన్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తిరుమలకు శుక్రవారం రావలసి ఉన్నా దీనిపై పెద్ద రాద్ధాంతం జరగడంతో ఆయన ఏకంగా తన పర్యటనను రద్దు చేసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రిగా ఈ తతంగం ఏమిటని, లడ్డూతయారీలో కల్తీనెయ్యి జంతువుల కొవ్వునూనెతో వాడారనే ఆరోపణల నేపథ్యంలో స్వామివారి దర్శనం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు ఆయన శనివారం ఉదయం స్వామివారి దర్శనం చేసుకోవాల్సి ఉంది. కానీ ఎన్‌డిఎ కూటమి నేతలు డిక్లరేషన్‌పై పట్టుబడటం, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశంపై టిటిడికి ఆదేశాలతో జగన్ తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారు. జగన్ కారణంగా డిక్లరేషన్ మరో సారి చర్చనీయాంశంగా మారింది. హిందువులే కాదు, ఏ మతానికి చెందిన వారైనా తిరుమలకు రావచ్చు. ఏడుకొండలస్వామిని దర్శనం చేసుకోవచ్చు. అయితే హిందూయేతరులు ఆలయం లోనికి ప్రవేశించే ముందు ఈ డిక్లరేషన్ ఇవ్వాలి. దీనిపై టిటిడి నియమావళి పుస్తకంలో 18వ అధ్యాయం పూర్తిగా ఇదే అంశంపై ఉంది. హిందూయేతరులు తమ పేరు, చిరునామా రాయాలి. ఆలయంలో దేవుని పేరు రాయాలి. ఈ తతంగంపై జగన్‌ఒకింత అసహనం వ్యక్తం చేయడం, పైగా ఆయన రాకకుముందే తిరుమల, >>2

**లడ్డూ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు డిక్లరేషన్ వివాదం: వైఎస్ జగన్** 2లో




## జగన్ రాకముందే తిరుమలలో డిక్లరేషన్ బోర్డులు

### హిందూయేతరులు పాటించాల్సిందేనన్న టిటిడి

**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని హిందూయేతరులు దర్శనం చేసుకోవాలంటే తప్పని సరిగా హిందూ మతంపై విశ్వాసం ఉందనే "డిక్లరేషన్"ఇవ్వాల్సి ఉంది. ఈ అంశం తరత రాలుగా అనాదికాలంనుండి తిరుమలతిరుపతి దేవస్థానం >>2

# జగన్‌ను ఎవరు వెళ్లొద్దన్నారు?

### పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు..

### భక్తుల మనోభావాలు దెబ్బతీయకూడదు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** మత మనోభావాలను రెచ్చగొట్టి లబ్దిపొందాలనే నీచ రాజకీయాలకు దిగిన వారి వ్యవహర సరళిని ప్రజలు గమనిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు.వైకాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను తిరుమల వెళ్ళవద్దని ఎవరు చెప్పలేదని స్పష్టం చేసారు. తిరుమల శ్రీహరి దర్శనం ముసుగులో ర్యాలీలు, జనసమీకరణలు చేయొద్దని మాత్రమే తాము చెప్పామన్నారు.

వెలగపూడి సచివాలయంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో చంద్రబాబు ఉద్వేగంతో మాట్లాడుతూ జగన్ తాను తిరుమల వెళ్తానంటే నోటీసులు ఇచ్చారని,కార్యక్రమాన్ని నిలుపుదల చేసారని ఆరోపిస్తున్నారన్నారు.అదంతా పచ్చి అబద్దమన్నారు.జగన్‌కు ఏమైనా నోటీసులు పోలీసులు ఇచ్చారా ? అని ప్రశ్నించారు.జగన్‌ను వెళ్లొద్దని నోటీసులు ఇస్తే మీడియాకు చూపించాలని డిమాండ్ చేసారు.అబద్దాలు ప్రచారం చేస్తూ, ప్రజలను ఎందుకు మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానంలో చోటు చేసుకున్న అవాంచనీయ పరిణామాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. దీంతో భక్తులు ఆందోళనలో ఉన్నారన్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకూడదనే ఉద్దేశంతో తిరుపతిలో సెక్షన్ 30ని అమలు చేస్తున్నారన్నారు. ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు,ఆచారాలు ఉంటాయి. తిరుమలకు వెళ్ళాంటే ఎవరైనా ఆచారాలు, నియమాలు పాటించాల్సిందేనన్నారు.ఆచారాలు పాటించకపోతతే భక్తులు మనోభావాలు దెబ్బతింటాయన్నారు.

భక్తులు పవిత్రంగా భావించే క్షేత్రాన్ని రక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఇతర మతాలను గౌరవించాలన్నారు. సొంత మతాన్ని ఆచరించాలన్నారు. తిరుమల ప్రసాదంలో కల్తీని ప్రపంచ వ్యాప్తంగా హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి, వారికి తిరిగి భరోసా ఇవ్వాలన్నారు. ఆలయ సంప్రోక్షణ అందుకే జరగాలన్నారు.తిరుపతి ప్రసాదం కల్తీ అంశంపై సిట్ ఏర్పాటయింది.వాస్తవాలు వెలుగు లోకి వస్తాయన్నారు. దేవుడితో ఆటలాడాలకున్న వారికి గట్టిగానే ఆయన శిక్షిస్తారని వ్యాఖ్యానించారు.

# బాలినేనికి జనసేన బలమైన స్థానమేనా?

### ముందే పార్టీలో చేరిన మాజీ మంత్రి బాలినేని

### జనార్ధన్‌తో వ్యతిరేకత ఫలితం?



**ఒంగోలు, ప్రభాతవార్త :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం జనసేన పార్టీలోకి చేరారు. ఆయనతో పాటు మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు జనసేనలోకి చేరారు. బాలినేని శ్రీనివాసరెడ్డి అమవాస రోజులు పోయిన తరువాత వచ్చే నెల 4న జనసేనలోకి చేరాలనుకున్నారు. అయితే జనసేన అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల 26న చేరాలని, పార్టీలో చేరేవారు ఆ రోజు సాయంత్రం 5గంటలకు చేరవచ్చని ప్రకటించారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ ముందుగానే వారికి సమాచారం అందించి తేదీని ఖరారు చేశారు. హంగు ఆర్భాటాలు వద్దని, పార్టీ కార్యాలయానికి వచ్చి చేరాలని వారిని పవన్ కళ్యాణ్ కోరారు. జనాలను తీసుకుని రావద్దని చెప్పారు. వారు పార్టీలో చేరుతున్న కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు మీడియా వారిని కూడా అనుమతించలేదు. ఎందుకు ఇలా జరిగింది. దీని వెనుక ఏముంది. ఎన్డీఏ భాగస్వామి కూటమి అయిన తెలుగుదేశం పార్టీ నుండి బాలినేని శ్రీనివాసరెడ్డి చేరికపై పూర్తి వ్యతిరేకత ఉంది. నా నుంచి బాలినేని తప్పించుకోలేరని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హెచ్చరికలు చేయడం విశేషం. తెలుగుదేశం పార్టీ నుండి వ్యతిరేకత ఉన్నందున వలన సభ పెట్టి జనబలం చూపించి చేర్చుకుంటే ఒంగోలులో జనసేన టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు జరిగే అవకాశం ఉందని భావించిన పవన్ కళ్యాణ్ ఈ విధమైన నిర్ణయం తీసుకున్నారని సమాచారం. బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరడాన్ని ఎందుకు అంత తీవ్రంగా జనార్ధన్ వ్యతిరేకిస్తున్నారని పలువురు అంటున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరడంలేదు.జనసేనలో చేరితే దామచర్లకు ఎందుకు అంత ఆగ్రహం వస్తుందనేది పలువురిని వేదిస్తున్న ప్రశ్న. పవన్ కళ్యాణ్ కూడా బాలినేని శ్రీనివాసరెడ్డిని కాపాడలేదని బహిరంగంగానే దామచర్ల అనడం చర్చకు దారి తీసింది. బాలినేని మంత్రిగా ఉన్నప్పుడు జనార్ధన్‌కు వ్యక్తిగత వార్నింగ్‌లు ఇచ్చారని, పలు సంఘటనల్లో కేసులు నమోదు చేయించారన్న ప్రచారం సాగుతుంది. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను బాలినేని శ్రీనివాసరెడ్డి ఎలా ఎదుర్కొంటారనే చర్చ జరుగుతుంది. ఎన్డీఏ కూటమిలో జనసేన ఉంది. పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా ఉన్నాడు. జనసేన కూడా సగం అధికారం అనుభవిస్తున్నట్లే. చంద్రబాబు కూడా తనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ దశలో తనకు కావాల్సిన పనులు చేసుకోవచ్చు. తనతో పాటు కలిసి వచ్చే వారికి రాజకీయ ఇబ్బందులు లేకుండా చేసుకోవచ్చునేది బాలినేని ఆలోచన. బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీలో చేరుతున్న సందర్భంగా ఒంగోలు పట్టణంలో పలు చోట్ల జనసేన కార్యకర్తలు,బాలినేని అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి ఫ్లెక్సీలు వెలిశాయి. బుధవారంరాత్రి ఫ్లెక్సీలపై బాలినేని బొమ్మ వరకు కత్తిరించి >>2

## సాగునీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం: మంత్రి నిమ్మల

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు సాగునీటి వ్యవస్థకు పునరుజ్జీవం తీసుకురావాలని నిర్ణయించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. సాగు నీటి సంఘాల ఎన్నికలు సిద్దమన్నారు. నవంబరు మొదటి వారం లోగా ఎన్నికలు పూర్తి చేస్తామని వెల్లడించారు. నిర్వీర్యమైన సాగు నీటి వ్యవస్థనున,సాగునీటి సంఘాల ద్వారా రైతుల ప్రాతినిథ్యంతో గాడిలో పెడతామన్నారు. గత ఐదేళ్ళ వైకాపా పాలనలో ఇరిగేషన్ వ్యవస్థలో పూడికతీత, మరమ్మత్తులు,గేట్లు,గట్లవంటి వాటికి నిర్వహణ,పర్యవేక్షణలేదని ధ్వజమె >>2

28-9pg2exHMNWJQE.qxd:28-9pg2exHMNWJQE.qxd 01/01/01 9:02 AM Page 1





శుక్రవారం న్యూఢిల్లీలో సోనియాగాంధీతో, భేటీ అయిన తమిళనాడు సీఎం స్టాలిన్

## 24 స్థాయీ సంఘాలకు చైర్మన్ల నియామకం

>> శాఖలవారీగా ఉన్న కమిటీ చైర్మన్ ను పరిశీస్తే వ్యక్తిత్వ, ప్రజాఫిర్యాదులు, న్యాయం వట్టం కమిటీకి బీజేపీ ఎంపీ బ్రిజ్‌లాల్ నియమితులు కాగా భువనేశ్వర్ కలితను సైన్స్, టెక్నాలజీ పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పుల కమిటీకి చైర్మన్‌గా నియమించారు. బీజేపీ ఎంపీ భర్తృహరి మెహతాబ్‌ను ఆర్థికరంగ కమిటీ ఛైర్మన్‌గాను మరోనేత బసవరాజ్ బొమ్మైని కార్మిక, వస్త్రపరిశ్రమ, నృత్యనైపుణ్యవిభాగాల కమిటీకి ఛైర్మన్‌గా నియమించారు. బీజేపీనేత పిసిమోహన్‌కు సోషల్‌జస్టిస్ సాధికారత కమిటీ, రాజీవ్‌ప్రతాప్‌రూడీకి జలవనరుల విభాగం కమిటీ, అనురాగ్‌సింగ్‌ఠాకూర్‌ను బొగ్గుగనులు, ఉక్కుకమిటీకి, నిశికాంత్ దూబేను కమ్యూనికేషన్స్ ఐటిశాఖ ఛైర్మన్లుగా నియమించారు. అలాగే రాధామోహన్‌సింగ్‌ను రక్షణరంగ కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. టిడిపి నాయకుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని సహోసింగ్ అర్బన్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్‌గాను, ఎన్సీపీ నాయకుడు సునీల్ దత్తాత్రేయ తత్కారేను పెట్రోలియం గ్యాస్ కమిటీకి, జెడియునేత సంజయ్‌కుమార్‌ఝాను రవాణా, పర్యాటకం, సాంస్కృతిక విభాగం ఛైర్మన్‌గాను నియమించారు. శివసేన నేత శ్రీరంగ్ అప్ప చందు బార్నేను ఇంధనశాఖ అంటే విద్యుత్‌శాఖ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎంపి సప్తగిరి శంకర్ ఉలకాను గ్రామీణాభివృద్ధిపంచాయతీరాజ్‌శాఖకు, దిగ్విజయ్‌సింగ్‌ను విద్య, మహిళ, శిశు సంక్షేమం, యువజన క్రీడల విభాగాలలోను, చరణ్‌జీత్‌సింగ్ చన్నిని వ్యవసాయం పశుసంవర్ధకశాఖ, ఆహారశుద్ధికమిటీలోను, శశిథరూర్‌ను విదేశీ వ్యవహా రాలశాఖ సంఘం ఛైర్మన్‌గానియమించారు. ఇక ఇతర విపక్షాలకు సంబంధించి టిఎంసి ఎంపీ దోలాసేన్‌ను వాణిజ్యశాఖ ఛైర్మన్‌గాను, కీర్తి ఆజాద్‌ను రసాయనాలు, ఎరువుల విభాగం కమిటీకి, డిఎంకేనేత కణిమోజిని వినియోగారంగ వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ వ్యవస్థ కమిటీకి ఛైర్మన్‌గా నియమించారు. డిఎంకె నేత తిరుచ్చి శివను పరిశ్రమల స్థాయి సంఘం, సమాజ్‌వాదిపార్టీ నేత రామ్‌గోపాల్‌యాదవ్‌ను వైద్యఆరోగ్యశాఖ స్థాయీ సంఘంలోను ఛైర్మన్లుగా నియమించారు.

## తిరుమల వెళ్లేవారు నిబంధనలు తప్పక పాటించాలి: సీఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ టీటీడీ నిబంధనలను పాటించాలని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "ఎక్స్" వేదికగా విజ్ఞప్తి చేశారు. కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్ల మంది హిందువుల అతిపెద్ద పుణ్యక్షేత్రం. ఈ దివ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండడం మన అందరి అదృష్టం ఏడుకొండల వాడి పవిత్రతను కాపాడేందుకు, భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు మా ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది.

తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమనిష్ఠలతో శ్రద్ధాసక్తులతో స్వామివారిని కొలుస్తారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలను , ఆగమశాస్త్ర ఆచారాలను టీటీడీ నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నాను. భక్తుల మనోభావాలకు ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

## పర్యాటక ప్రాంతాలుగా అన్ని కీలక దేవస్థానాలు

>>క్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. త్వరలో కొత్త చట్టాన్ని కూడా తీసుకొస్తా మన్నారు. దీని ప్రకారం ఎవరు ఏ ప్రార్థనాల యాలకు వెళ్ళినా అక్కడి సాంప్రదాయాలు, గౌర వించాల్సిందేన్నారు. మాజీ ముఖ్యమంత్రినే తిరుమలకు రానివ్వకుంటే దళితులను రానిస్తారా ? అంటూ ప్రశ్నించారన్నారు. తిరుమల వెళ్లడం ఇష్టం లేక వివిధ రకాలుగా బురద జల్లు తున్నారు. జగన్ చెప్పే మాటలకు విశ్వసనీయత ఉండదన్నారు. 4 ట్యాంకులు నెయ్యిని వాడ కుంటే సంతోషించేవాడినన్నారు." ఇంట్లో పూజ చేసినా పవిత్రమైన భావంతో చేస్తాం. దేవుని దగ్గర చౌక నెయ్యితో ప్రసాదం చేసారు. చెప్పినా వినకపోతే ఎన్‌డీడీబీకి పంపించామన్నారు. తిరుమలకు వంపిన నెయ్యిలోయానిమల్ ఫ్యాట్ కూడా ఉందని వాళ్లు సర్టిఫై చేసారు. ఈ విషయం నేను చెప్పలేదే వెంకటేశ్వరస్వామికి ద్రోహం చేసిన వ్యక్తిని అవుతాను. అందుకే ప్రజలకు చెప్పాను. భవిష్యత్తులో వెంకటేశ్వ రస్వామి వద్ద కానీ, దేవాలయాలలోగాని, అపచా రాలు చేయకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని పవిత్ర, స్వచ్ఛత మనం కాపాడకుంటే అవే మనల్ని కాపాడుతాయన్నారు. నాకు బాగా నచ్చిన పుణ్యక్షేత్రాల్లో పుట్టపర్తి ఒక్కటన్నారు. పుట్టపర్తి సాయిబాబా కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వారా చేసారు. విజయవాడకు వరదలొస్తే రూ.425 కోట్లు వచ్చాయి. నా చరిత్రలో చాలా సంక్షోభాలు చూసాను, ఈ సారి ప్రజలు స్ఫూర్తితో, నమ్ముకంతో ముందుకు వచ్చారన్నారు. ప్రపంచ పర్యాటక రంగంలో అగ్రభాగాన ఆంధ్రప్రదేశ్‌ను నిలుపుతా మన్నారు. పర్యాటక రంగ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీని మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతితో పాటు అరకు లంబసింగి తో పాటు మన ప్రాచీన ప్రసిద్ధ ప్రదేశాలను ఆక ర్షణీయంగా తీర్చిదిద్దుతామన్నారు. జిల్లా కలెక్టరు జి.సృజనతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ విశేష సేవలు అందిస్తున్న అధికారులను, సంస్థలను ఏపీ సీఎం చంద్రబాబు ఘనంగా సన్మానిం చారు. పర్యాటక దినోత్సవం సంద ర్భంగా పలు కళా ప్రదర్శనలను చేసిన కళా కారులను సీఎం చంద్రబాబు సత్కరించారు.

## ఆరు అంశాలపై కర్ణాటకతో ఒప్పందం

>>ఈ భేటీలో రెండు రాష్ట్రాల అటవీ శాఖ ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. అనంతరం మీడ యాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్తూరు, మన్యం. విజయనగరం పార్వతీపురం జిల్లాల్లో పంటపొలాలపై ఏనుగుల దాడిఅంశాలు మా దృష్టికి మీడియా తీసుకొచ్చింది. పంటపొలాల పై ఏనుగుల దాడి అంశంలో కర్ణాటక నుంచి సహాయం అందుతుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు. రెండు రాష్ట్రాల మధ్య దేశంలోనే ఇలాంటి ఎంఒయు గతంలో జరగలేదని పవన్ కల్యాణ్, ఏపీ కర్ణాటక మధ్య ఆరు అంశాలపై ఇక కీలక నిర్ణయం తీసుకున్నాం అని వెల్లడించారు. ఏనుగులను మనుషులకు మధ్య ఎలా ఉండాలి అనే అంశం. మావటీలకు కావటీలకు శిక్షణ, కుంకీ ఏనుగులను ఏపీకి తరలింపు, ఏనుగుల శిబిరాల సంరక్షణ, ఆహారం , ఎర్రచందనం, శ్రీగంధం సమన్వయం జాయింట్ టాస్క్ ఫోర్స్ ,అడవులలో ఏం జరుగుతుందని రియల్ టైంలో తెలిసేలా ఐటీ అభివృద్ధి. ఇక ఏకో టూరిజంను అభివృద్ధి చేయడంలో కర్ణాటక తీసుకొచ్చిన విధానాలు ఏపీకి వచ్చేలా నిర్ణయం తీసుకున్నట్లు పవన్ వెల్లడించారు. రెండు రాష్ట్రాల పీసీసీఎఫ్ లు కలిసి పనిచేస్తాయి. పార్టీల పరంగా కర్ణాటక, ఏపీ ప్రభుత్వాలు వేరైనా ప్రజల కోసం కర్ణాటక ప్రభుత్వం ముందుకొచ్చింది. వంద కోట్ల విలువైన ఎర్రచందనం కర్ణాటకలో పట్టుకు న్నారు. ఎర్రచందనం స్మగ్లర్లు తమిళనాడు నుంచి ఎక్కువగా వస్తున్నారని పేర్కొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం: మంత్రి నిమ్మల

>>త్రూ. వైఎస్సార్‌సీపీ పాలన రైతులకు శాపంగా మారిందన్నారు. నేడు రైతుల ప్రాతినిధ్యంతో ఇరిగేషన్ శాఖ పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రతి దీవర ఎకరం భూమి సాగు నీరు అందేలా సాగు నీటి సంఘాలు ప్రాతినిధ్యంతో ఇరిగేషన్ శాఖ ప్రణాళికాబంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.

**సాగు నీటి సంఘాల ఎన్నికలకు ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం:** సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. భారీ,మధ్య,చిన్న నీటి పారుదల శాఖల ప్రాజెక్టుల వారీగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరుగనున్నాయి. సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనరకు ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టుల పరిధి ఆధారంగా ఓటర్ల జాబితాను సవరించాలని అధికారులకు సూచించింది. ఆయకట్టు, డిస్ట్రిబ్యూటర్‌లు, ప్రాజెక్టుల పరిధిలో కొత్తగా వచ్చిన ప్రాంతాలను కలిపి ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించింది.



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రపంచ పర్యాటక దినోత్సవాలను ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## లడ్డూ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు డిక్లరేషన్ వివాదం: వైఎస్ జగన్

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** దైవ దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునే ప్రయత్నం చేయడం దేశంలో ఎప్పుడూ జరిగి ఉండదని అని వైకాంగ్రెస్ పార్టీ అదినేత,మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. తిరుమల పర్యటన రద్దుపై తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ తిరుమల పర్యటనకు అనుమతి లేదని మా పార్టీ నేతలకు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎప్పుడూ చూడలేదు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భాజపా శ్రేణులకు రప్పిస్తున్నారు. లడ్డూల అంశాన్ని పక్కదారి పట్టించేందుకు డిక్లరేషన్ అంశాన్ని తీసుకొచ్చారు. తిరుమల లడ్డూపై చెప్పినవన్నీ అబద్ధాలని రుజువులు కనిపిస్తున్నాయి. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అసత్యాలు చెబుతున్నారు. తిరుమల పవిత్రతను, శ్రీవారి ప్రసాదాన్ని రాజకీయం చేస్తున్నారు అని జగన్ ఆరోపించారు. జంతువుల కొవ్వుతో ప్రసాదాలు చేశారని అబద్దాలు చెబుతున్నారు. అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆధారాలు చూపిస్తాం. తితిదేలో 6 నెలలకు ఒకసారి టెండర్లు పిలవడం దశాబ్దాలుగ జరుగుతున్నదే. తక్కువ రేటుకు కోట్ చేసిన వారికి తితిదే టెండర్ ఖరారు చేస్తుంది. దశాబ్దాలుగా జరుగుతున్న కార్యక్రమాన్ని వివాదాస్పదం చేస్తున్నారు. క్వాలిటీ చెక్ చేయించాకే వాహనాలు వస్తాయి. తితిదే కూడా క్వాలిటీ చెక్ చేస్తోంది. పరీక్షలో విఫలమైన వాహనాలను వెనక్కి పంపడంసాధారణం. గతంలో తెదేపా హయాంలో కూడా కొన్ని ట్యాంకర్లను వెనక్కి పంపించారు. కల్తీ ప్రసాదాలను భక్తులు తిన్నట్టుగా దుష్ప్రచారం చేస్తున్నారు. తితిదే బోర్డు సభ్యులుగా తీసుకోవాలని కేంద్రం సీఎంలు సిఫారసు చేస్తారు. తితిదే బోర్డు సభ్యులు ప్రముఖులు పారదర్శకంగా పనిచేస్తారు అని జగన్ అన్నారు. తప్పు చేసుందుకు అవకాశం లేనివ్యవస్థలో తితిదేలో ఉంది. మా హయాంలోనూ 18 సార్లు నెయ్యి ట్యాంకర్లను వెనక్కి పంపాం. శ్రీవారి ప్రసాదాల్లో వాడని నెయ్యిని వాడినట్లు ఎందుకు అంటున్నారు. అప్పుడప్పుడు నమూనాలను సీఎఫ్‌టీఆర్‌ఐ మైసూర్‌కు పంపిస్తారు. ఇప్పుడు నమూనాల పరీక్షకు మొదటిసారిగా గుజరాత్‌కు పంపారు. గుజరాత్ నుంచివచ్చిన నివేదికను తెదేపా కార్యాలయం రిలీజ్ చేసింది. రహస్య నివేదిక అయితే తెదేపా ఆఫీసు నుంచి ఎలా బయటకు వస్తుంది? ట్యాంకర్లలో వచ్చిన నెయ్యిని వాడలేదని తితిదే ఈవో చెప్పారు. సెప్టెంబరు 22న తితిదే ఈవో ప్రభుత్వానికి లేఖ పంపారు. తితిదే ఈవో పలుమార్లు చెప్పినా వినకుండా సీఎం మళ్లీ అబద్దాలు చెప్పారు. రాజకీ యంగా లబ్ధి పొందేందుకే ఇలా అబద్దాలు ఆడుతున్నారు. తిరుమల ప్రసాదాలపై ఇలా దుష్ప్రచారం చేయడం అపవిత్రత కాదా? అని జగన్ ప్రశ్నించారు.

## జగన్ తిరుమల పర్యటన రద్దు

>> తిరుపతి జిల్లాలో వైసిపి శ్రేణులను పోలీసులు గృహనిర్బంధం చేయడం తెలిసిందే. దీంతో పార్టీ శ్రేణులను ఇబ్బందిపెట్టారనే అం శంతో జగన్ తిరుమలకు రావాల్సింది రద్దుచేసు కున్నారు. వైసిపి అధినేత .మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తిరుమల పర్యటన ఉన్నందున డిక్లరేఫన్‌లో సంతకం చేయాల్సిన అవసరం లేదని మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన ఎందుకు సంతకం చేయాలని కూటమి నేతలను ప్రశ్నించారు. ఈ అంశంపై టిటిడి అధికారులు ఎటువంటి ప్రకటన చేయలేదని ఆయన అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. డిక్లరేషన్‌పై జగన్ ఎందుకు సంతకం పెట్టాలని భూమన ప్రశ్నించార. సంతకం చేయకుండానే ఆలయంలోనికి వెళ్ళి స్వామివారిని దర్శనం చేసుకుంటామని, ఎవరు అడ్డుకుంటారో చూస్తామని అన్నారు. మరోవైపు చివరి క్షణంలో జగన్ తిరుమలకు రావాల్సింది రద్దు చేసుకున్నారు.

## భారీ పెట్టుబడులు

>> ఆదేశించారు. ప్రస్తుత పారిశ్రామిక విధా నంలో అందిస్తున్న విద్యుత్‌సబ్సిడీ, జీఎస్టీ తిరిగి చెల్లింపు ఇతర, రాయితీలు కొనసా గించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమా చారం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ప్రాధా న్యత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోందని ముఖ్య మంత్రి స్పష్టం చేసారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 27/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 594899
2nd Prize Rs.7000/- 12753
3rd Prize Rs.3500/-
09893 51177 51604 63463 69102
74263 76342 83514 90902 96990
4th Prize Rs.200/-
0076 0737 2939 4711 6131
6573 6599 6880 7273 8771
5th Prize Rs.100/-
0598 0699 2526 4761 5409
6369 7448 8758 9008 9093
6th Prize Rs.50/-
0018 1722 3496 5228 7578 9032
0106 1772 3576 5439 7686 9067
0220 2178 3655 5541 7793 9341
0296 2181 3758 5645 7994 9387
0375 2232 3994 5709 8022 9428
0381 2255 4051 5858 8026 9479
0556 2276 4058 6017 8058 9577
0564 2340 4169 6220 8087 9612
0715 2632 4226 6229 8148 9616
0862 2714 4277 6433 8266 9667
0880 2894 4316 6670 8357 9681
0960 2926 4371 6693 8389 9753
1140 3058 4426 6754 8414 9775
1233 3137 4524 7103 8429 9821
1340 3155 4796 7169 8709 9835
1426 3371 4947 7390 8785
1667 3484 5041 7421 8972

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 358571
2nd Prize Rs.7000/- 01448
3rd Prize Rs.3500/-
03272 07441 12185 34291 34673
35026 44823 71765 78575 82945
4th Prize Rs.200/-
1212 1324 1485 2433 2920
3495 5177 7097 7874 8978
5th Prize Rs.100/-
1723 2549 3434 5896 5973
6255 6995 8274 8472 9901
6th Prize Rs.50/-
0330 2191 3823 5616 7391 8454
0560 2282 3941 5738 7393 8496
0634 2423 3982 5882 7486 8519
0685 2596 4096 6051 7488 8677
0931 2637 4173 6076 7591 8732
0965 2646 4245 6145 7613 8746
1062 2710 4426 6192 7668 8947
1088 2732 4472 6275 7834 9005
1096 2745 4500 6353 7957 9016
1123 2824 4524 6436 7973 9037
1235 2922 4551 6580 8057 9055
1370 2930 4584 6645 8255 9246
1571 2990 4755 6810 8326 9718
1733 3169 4854 6819 8337 9806
1813 3209 5014 6997 8349 9884
2021 3653 5321 7300 8411
2066 3821 5473 7359 8447

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 037052
2nd Prize Rs.7000/- 63497
3rd Prize Rs.3500/-
25588 27687 35103 48822 53362
60163 76341 77074 80652 88901
4th Prize Rs.200/-
0684 1244 1656 2861 5670
5970 7997 8776 8848 9998
5th Prize Rs.100/-
1084 2505 3243 3712 4048
6515 6651 7061 7151 9147
6th Prize Rs.50/-
0391 2161 3809 5861 7548 8732
0411 2243 3938 5918 7787 8779
0547 2351 4059 6074 7865 8780
0654 2514 4165 6106 7962 8824
0775 2712 4219 6143 7973 8864
0790 2777 4429 6264 7977 9074
0819 2806 4645 6324 8125 9086
1239 2913 4699 6434 8172 9265
1303 2968 4723 6478 8333 9278
1368 3054 5285 6553 8338 9384
1399 3056 5329 6736 8348 9586
1521 3077 5434 6746 8393 9623
1643 3087 5492 6884 8517 9829
1665 3128 5524 6931 8548 9836
1748 3324 5572 7056 8570 9876
1988 3373 5727 7319 8592
2137 3593 5857 7533 8707

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 495129
2nd Prize Rs.7000/- 30609
3rd Prize Rs.3500/-
15386 21173 35379 37971 50192
63953 63962 85174 85472 87026
4th Prize Rs.200/-
3271 3341 3520 3721 4604
4915 6092 6634 9191 9441
5th Prize Rs.100/-
0387 1560 2433 5855 6506
6884 8113 8319 9519 9671
6th Prize Rs.50/-
0182 1970 4040 5378 7126 8252
0202 1981 4187 5465 7136 8298
0276 2100 4277 5712 7227 8398
0313 2307 4313 5903 7273 8446
0672 2550 4319 5964 7290 8650
0684 2637 4452 6122 7384 8795
0985 2750 4489 6171 7389 8867
1400 2813 4500 6205 7450 9006
1433 3304 4625 6280 7524 9079
1477 3421 4635 6356 7549 9229
1516 3430 4667 6553 7580 9320
1524 3479 4702 6668 7647 9340
1559 3480 4713 6829 7783 9475
1716 3495 4738 6860 7938 9796
1804 3600 4886 6939 7955 9911
1806 3951 4895 6989 8005
1850 3979 4907 7052 8013

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 372765
2nd Prize Rs.7000/- 67410
3rd Prize Rs.3500/-
17733 18232 20761 32428 37678
56001 58616 65150 70829 96477
4th Prize Rs.200/-
1272 1469 3367 6648 6996
7045 8524 8981 9220 9489
5th Prize Rs.100/-
1009 2485 3210 4632 5473
7132 7740 8479 8712 9277
6th Prize Rs.50/-
0018 1765 3491 4801 7270 8615
0165 1950 3570 5035 7337 8854
0289 2091 3579 5049 7390 8877
0491 2463 3582 5327 7505 8878
0647 2516 3633 5385 7620 8933
0679 2979 3756 5485 7662 9004
0766 2989 3761 5511 7857 9046
0772 2995 4038 5514 7909 9086
0790 3101 4266 5639 7917 9145
0819 3121 4278 5721 8057 9239
1232 3194 4570 5941 8100 9264
1321 3262 4625 6377 8101 9634
1453 3279 4668 6467 8150 9765
1522 3300 4728 6691 8190 9814
1531 3307 4733 6905 8263 9846
1677 3361 4740 7040 8416
1731 3456 4755 7264 8597

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 526106
2nd Prize Rs.7000/- 37868
3rd Prize Rs.3500/-
17454 28214 35273 51385 61792
68764 73693 78878 81755 97702
4th Prize Rs.200/-
1182 2135 2201 3695 4534
5611 6094 6571 7966 8802
5th Prize Rs.100/-
0341 2340 4127 4724 4987
5737 6193 7134 7774 9755
6th Prize Rs.50/-
0125 1881 4623 5499 6848 8934
0453 2097 4718 5558 6935 8953
0565 2187 4798 5632 6977 9022
0695 2266 4802 5643 7248 9178
0741 2438 4815 5664 7322 9198
0842 2445 4976 5749 7328 9229
1038 2488 5066 5778 7512 9469
1048 2530 5090 5880 7737 9720
1168 2784 5097 5998 7762 9739
1211 3147 5188 6068 7817 9823
1236 3273 5196 6171 7824 9902
1282 3312 5198 6224 8065 9927
1438 3496 5204 6299 8076 9941
1486 4044 5263 6334 8470 9947
1489 4082 5359 6453 8524 9989
1525 4194 5430 6471 8607
1733 4438 5463 6645 8643

THE GOVERNMENT OF BODOLAND
Results of 27/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 667719
2nd Prize Rs.7000/- 78159
3rd Prize Rs.3500/-
00025 18808 37895 46016 65388
73797 79541 82683 86823 96524
4th Prize Rs.200/-
0781 0807 2957 3423 4519
7022 7804 9073 9346 9454
5th Prize Rs.100/-
0679 0948 2268 2706 3152
7496 7530 7740 7887 7891
6th Prize Rs.50/-
0060 1626 3358 5271 6622 8386
0065 1739 3381 5410 6708 8637
0079 2086 3616 5417 6851 8721
0134 2226 3741 5426 6998 8846
0354 2368 3834 5510 7089 8956
0458 2537 3919 5624 7100 9112
0466 2676 4223 5709 7173 9174
0725 2753 4280 6056 7226 9210
0812 2789 4341 6108 7345 9407
0839 2847 4470 6223 7445 9438
0952 2888 4773 6362 7513 9626
1035 2994 4777 6416 7556 9786
1181 3010 4974 6479 8018 9800
1272 3060 5005 6489 8078 9837
1427 3144 5012 6568 8148 9894
1439 3210 5089 6578 8181
1475 3229 5230 6608 8329

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 547650
2nd Prize Rs.7000/- 31328
3rd Prize Rs.3500/-
03790 11581 18124 21856 41617
50331 53490 57985 63549 75722
4th Prize Rs.200/-
0443 1251 2231 4627 5405
5776 6604 6743 6823 8060
5th Prize Rs.100/-
0129 2232 4362 4698 5311
5327 7034 7701 8470 8986
6th Prize Rs.50/-
0196 2169 3369 5383 7153 8974
0278 2238 3721 5567 7295 8978
0320 2287 3784 5611 7405 9047
0361 2299 3876 5656 7508 9088
0365 2437 3904 5883 7532 9117
0395 2514 3956 6089 7707 9134
0553 2693 3971 6265 7724 9189
0622 2716 3982 6275 7810 9310
0632 2725 4106 6378 7884 9420
0872 2777 4254 6558 8013 9681
1288 2855 4401 6606 8091 9848
1367 2882 4502 6641 8107 9881
1469 2922 4661 6916 8877 9886
1579 2923 4673 7022 8928 9931
1628 3021 5118 7110 8968 9944
1811 3028 5204 7124 8970
1881 3355 5216 7140 8972

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 566679
2nd Prize Rs.7000/- 98204
3rd Prize Rs.3500/-
04967 15567 19737 54872 61936
71417 77084 88786 91619 94310
4th Prize Rs.200/-
0348 2188 2664 3036 4314
5151 6421 6464 8053 8685
5th Prize Rs.100/-
0048 1363 2847 3328 3628
3694 4562 7357 7622 8779
6th Prize Rs.50/-
0271 1414 3520 4989 6685 8550
0337 1565 3710 5020 6881 8556
0471 1766 3730 5021 6981 8858
0489 1785 3811 5129 7012 8866
0511 1906 3812 5427 7144 8943
0677 1919 3912 5525 7183 9243
0891 2496 3922 5768 7191 9309
1015 2527 3961 5776 7223 9322
1054 2533 3972 5786 7541 9626
1117 2652 3996 5940 7551 9655
1127 2748 4156 6056 7656 9746
1160 2787 4274 6078 7876 9832
1185 3031 4349 6140 8021 9854
1186 3303 4390 6416 8097 9922
1200 3348 4459 6448 8341 9992
1284 3426 4550 6449 8472
1287 3467 4690 6661 8546

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 738471
2nd Prize Rs.7000/- 21544
3rd Prize Rs.3500/-
04547 23580 34057 39229 43281
48355 58587 76385 90703 94880
4th Prize Rs.200/-
1222 2970 3086 4707 5525
5747 6410 8612 9329 9834
5th Prize Rs.100/-
1823 2870 3263 3295 4183
5613 6534 7160 8208 8486
6th Prize Rs.50/-
0150 1659 4054 4924 6531 8946
0194 1691 4130 5101 6674 8992
0249 1975 4145 5146 6863 9125
0259 2121 4154 5253 6875 9133
0382 2193 4176 5392 6951 9183
0530 2454 4185 5498 7013 9220
0542 2697 4249 5619 7233 9444
0648 2844 4262 5644 7467 9481
0672 2972 4263 5771 7555 9586
0858 3144 4306 5779 7619 9587
1040 3166 4351 6076 7902 9599
1148 3222 4393 6087 8116 9719
1223 3387 4535 6334 8228 9740
1300 3482 4556 6466 8540 9893
1334 3755 4618 6467 8808 9931
1360 3928 4668 6507 8844
1379 3978 4888 6515 8882

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 929838
2nd Prize Rs.7000/- 53232
3rd Prize Rs.3500/-
18445 29322 31280 42879 64275
75281 86303 86825 97373 97966
4th Prize Rs.200/-
0142 1150 1157 1525 3115
3247 4766 5469 8266 8998
5th Prize Rs.100/-
0348 0617 2180 4423 6877
7208 7251 7486 7930 8708
6th Prize Rs.50/-
0113 1835 3152 4446 6304 8435
0186 1999 3153 4578 6307 8502
0292 2132 3282 4582 6327 8656
0534 2141 3408 4674 6470 8699
0798 2243 3450 4839 6581 8833
0904 2286 3486 4931 6619 8841
1122 2327 3548 5328 6743 8853
1256 2364 3613 5430 6752 9092
1291 2409 3651 5452 7060 9220
1403 2437 3657 5524 7420 9443
1480 2556 3660 5700 7776 9449
1565 2710 3889 5897 7813 9490
1619 2770 3909 5917 7886 9519
1632 2859 3939 5999 7910 9702
1749 2888 4287 6114 8000 9969
1774 2921 4372 6193 8192
1785 3082 4381 6294 8343

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 417189
2nd Prize Rs.7000/- 28826
3rd Prize Rs.3500/-
17993 28126 39465 41707 52966
63376 74447 85533 96512 96863
4th Prize Rs.200/-
0060 1287 2127 3419 3527
4457 5055 5655 5968 8032
5th Prize Rs.100/-
0098 1076 1203 2852 4770
5608 6053 6375 7144 8592
6th Prize Rs.50/-
0102 1593 3924 5079 6529 7877
0139 1617 3938 5111 6719 8059
0310 2157 3997 5213 6885 8165
0379 2377 4080 5417 7107 8240
0386 2486 4114 5498 7188 8298
0451 2638 4149 5543 7206 8437
0595 2920 4196 5667 7222 8516
0754 2925 4271 5741 7422 8537
0788 3031 4313 5800 7499 8738
0856 3045 4318 5808 7505 9023
1103 3049 4568 6042 7509 9073
1208 3141 4791 6070 7518 9162
1399 3361 4797 6076 7562 9295
1453 3458 4951 6110 7582 9304
1475 3460 5023 6147 7625 9827
1482 3517 5028 6177 7628
1569 3799 5060 6241 7806


## గనుల శాఖ మాజీ డైరెక్టర్‌కు జ్యుడీషియల్ రిమాండ్

>>ఆయననిబంధనలకు విరుద్ధంగా ప్రయోజ నంకల్పించారనే ఆరోపణలు కీలకంగా ఉన్నాయి. ఈ నెల 11న అతడిపై కేసు నమోదు చేసిన అధికారులుతాజాగా అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చారు. దీంతో కోర్టు ఆయనకు రెండు వారాల పాటు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది.

## జగన్ రాకముందే తిరుమలలో డిక్లరేషన్ బోర్డులు

>> అమలుచేస్తోంది. ఈ నిబంధనలు తిరుమల ఆలయంలో అమలవుతున్నట్లు గతంలో ప్రధాన అతిథిగృహాల వద్ద, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలోనికి ప్రవేశించడానికి ముందు బోర్డులు ఉండేవి. ఈ డిక్లరేషన్ అంశం బోర్డు ఇప్పుడు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-1లోనే ఉందనేది టిటిడి వర్గాల సమాచారం. ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రపంచంలోని ఇతర దేశాల ప్రధానులు, దేశ అధ్యక్షులు హిందూయేతరులు తిరుమలకు వచ్చినపుడు ఖచ్చితంగా హిందూ మతంపై విశ్వాసం ఉందని, శ్రీవేంకటేశ్వరస్వామి వారి పై నమ్మంతో దర్శనానికి వచ్చామని స్వయంగా ప్రముఖులు ఈ డిక్లరేషన్‌ను సంబంధిత టిటిడి అధికారులకు ఇస్తారు. ఇలా ఈ సాంప్రదాయం ఎప్పుడో తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటైనప్పటినుండి అమలవుతోంది. మన దేశంలోని ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు హిందూయేతరులు ఎవరైనా తిరుమలకు వచ్చినా ఆ సమయంలో ఈ డిక్లరేషన్ ఇవ్వడం అనేది సాధారణమైన విషయం. మరీ ఇప్పుడు వైసిపి అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విషయంలో అధికార ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హిందూయేతరులు డిక్లరేషన్ అంశాన్ని మరింత పటిష్టం చేశారు. ఎవరైనా తిరుమలకు వస్తే ఇలా చేయాల్సిందేనని టిటిడి అధికారులకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్యమతస్థుడని, హిందూయేతర మతానికి చెందినవాడని ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెద్దగా తెరపైకి తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో తిరుమలకు రావాల్సిన జగన్ నుండి ఖచ్చితంగా డిక్లరేషన్ తీసుకోవాలనేది ఆదేశాలు. టిటిడిలో మళ్ళీ డిక్లరేషన్ అంశం బహిరంగంగా చర్చనీయాంశంగా మారింది.

గత ఐదేళ్ళలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు స్వామివారికి ఐదేళ్ళు పట్టువస్త్రాలు తీసుకువచ్చి సమర్పించారు. పలు సందర్భాల్లో తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అంతేగాక గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నసమయంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి అనేక సందర్భాల్లో తిరుమలకు రావడం, శ్రీవారిని దర్శించుకోవడం, పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. అయితే అంతకాలం డిక్లరేషన్ అంశం పెద్దగా చర్చకు రాలేదు. ఇప్పుడు గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో, లడ్డూల తయారీ నెయ్యిలో జంతువుల కొవ్వు నూనె వాడారనే దుమారం రేపిన సమయంలో జగన్ తిరుమలకు వస్తే ఆయన అన్యమతస్థుడని, డిక్లరేషన్ ఇవ్వాలని కీలకంగా మారింది. ఉన్నఫళంగా తిరుమలలో టిటిడి అధికారులు వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లవద్ద, ఏటిసి సర్కిల్, గోకులం గెస్ట్ హస్‌వద్ద ,ఆలయం ప్రాంతంలో డిక్లరేషన్ బోర్డులు ఏర్పాటు చేశారు. అన్యమతస్థులు తిరుమలకు వచ్చినపుడు పాటించాల్సిన నియమ నిబంధనలను ఈ బోర్డులో పొందుపరిచారు. మరీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలను టిటిడి అమలు చేసిందని పలువురు భక్తులు చర్చించుకోవడం విశేషం.

## బాలినేనికి జనసేన బలమైన స్థానమేనా?

>> తొలగించారు. పవన్ కళ్యాణ్ బొమ్మను మాత్రం అలాగే వదిలేశారు. దీంతో జనసేన, టీడీపీ కార్యకర్తల మధ్య కనిపించని ఉద్రిక్తత చోటుచేసుకుంది. బాలినేని శ్రీనివాసరెడ్డి బుధవారం ఒంగోలు ఎస్పీ దామోదర్‌ను కలిసి ప్లెక్సీలను చించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఘర్షణ వాతావరణం లేకుండా చూసుకుంటానని ఎస్పీ ఇచ్చిన ఆదేశంతో బాలినేని అక్కడి నుంచి వచ్చారు. బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరుతున్న సందర్భంగా తన బలంఏమిటో చూపించేందుకు పవన్ అంగీకరించకపోవడంతో కొద్ది రోజులు గ్యాస్ ఇచ్చి వైసీపీలో ప్రజాప్రతినిధులుగా ఉన్న చాలా మందిని ఒకే వేదికపై తీసుకువచ్చి జనసేనలో చేర్చుకునేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయం త్వరలో పవన్‌కళ్యాణ్‌కు బాలినేని చెప్పనున్నారు. వైఎస్సార్‌సీపీలో ఇప్పటి వరకు ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తిరుగులేని నాయకుడిగా ఎలా ఉన్నాడో, అలాగే జనసేనలో కూడా ప్రకాశంజిల్లాలో తిరుగులేని నాయకుడిగా ఉండగలడా అనే సందేహం పలువురిలో ఉంది. తనకు తాను మాత్రం జనసేనలో తిరుగులేని నాయకుడిగా ఉండగలడనే నమ్మకంతో ఉంటూ ఉన్నారు. చాలా కాలంగా పవన్ కళ్యాణ్‌తో బాలినేని శ్రీనివాసరెడ్డికి పరిచయం, స్నేహసంబంధాలు ఉన్నాయి. అందువల్ల బాలినేని అడిగిన పనులు కాదనడనే నమ్మకంతో బాలినేనిఉన్నారు. అందుకే బాలినేని జనసేనను ఎంచుకున్నారు.

ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీకి బాలినేని మాది రిగా జనాధారణ ఉన్న నాయకుడు లేడు. ఈయ నకుజిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ నాయ కులతో సత్సంబంధాలు ఉన్నాయి. ఇవి తన రాజకీయ బలాన్ని పెంచుకునేందుకు ఉప యోగ పడుతుందని చెప్పవచ్చు.

### వారం - వర్జ్యం

తేది : 28-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి మ.2.50
ఆశ్లేష రా.3.37
వర్జ్యం : మ.3.21-5.06
దు.ఉ.6.05-7.41
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు. గృహ యోగం.

**వృషభం :**జీవితభాగస్వామి సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శుభవార్తలు వింటారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**సింహం:** ఆరోగ్య, వాహనాల విషయాలలో మెలకువ చాలా అవసరం. ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలు.

**కన్య :** ఏపని చేపట్టినా విజయవంతంగా పూర్తిచేస్తారు. విలువైన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**తుల :**బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** వైద్య, విద్య రంగాలలో వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**ధనుస్సు:** సంఘంలో ప్రత్యేక గుర్తింపుపొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపందాలుస్తాయి.

**మకరం:** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కుంభం:** పారిశ్రామిక, వైద్య రంగాలలోని వారికి విదేశీ పర్యటనలువుంటాయి. ఉద్యోగ యత్నాలు కలిసివస్తాయి.

**మీనం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

28-9Pg3exHMNWJQEK.qxdFFFF:28-9Pg3exHMNWJQEK.qxd 01/01/01 9:50 AM Page 1





గంధోత్సవం మెరవణి జరుగుతున్న దృశ్యం

## కన్నుల పండువగా ఉరుసుమహోత్సవం :గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని జీవనది స్వర్ణముఖి నదీ తీరాన వెలసిన సయ్యద్ జుంలేపీర్‌షావలి అల్లాహ్ వారి వార్షిక గందోత్సశం కన్నుల పండువగా సాగుతుంది. శుక్రవారం గంధం మెరవణి అంగరంగవైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి దర్గా వద్ద అతిధులు దర్శించుకున్నారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి బాబాకు భక్తి శ్రద్ధలతో పూల దుప్పటిని నైవేద్యం మిఠాయిలను అందించారు. వలీఅల్లాహ్‌ను మొక్కుకున్నారు. కాగా రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి ముజావర్ (గురువుల) ఇంటి నుంచి కన్నుల పండువగా మెరవణి నిర్వహించారు. ప్రధాన గురువు సయ్యద్ జహంగీర్ వారి కుటుంబసభ్యులు సయ్యద్ అహమ్మద్, బాబాఫరీద్‌లు వెంటరాగా గంధం మెరవణి సాగింది. గ్రామోత్సవాన్ని కమిటి సభ్యులు ఓరుగంటి నాగేశ్వరరావు, జమృద్‌బాషా, రాజేశ్వరరావు వారి సహాచరులు హాజరు కాగా ఉత్సవం అంగరంగవైభవంగా ముందుకు సాగింది.

## 57 రెవెన్యూ డివిజన్లకు కొత్త ఆర్డీవోలు

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రెవెన్యూశాఖలో భారీ ప్రక్షాళనకు ప్రభుత్వం అడుగులు ప్రారంభించింది. రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో అక్రమాలు, అవినీతి పెరిగిందని స్వయంగా ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు ఆరోపించారు. వారు ప్రకటించినట్లుగానే రెవెన్యూ శాఖలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రెవెన్యూ పరిధిలోని వివిధ కార్యాలయాలపై ప్రభుత్వం కీలకంగా దృష్టి పెట్టింది. ఆ దిశలో బదిలీలు, పోస్టింగులు ఇస్తోంది,. రాష్ట్రవ్యాప్తంగా 77 రెవెన్యూ డివిజన్లు ఉండగా , 57 డివిజన్లకు ఆర్డీవోలను నియమిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఇప్పటికే ఆర్డీవోలుగా పనిచేస్తున్న 27 మందికి వేరే డివిజన్లలో పోస్టింగులు ఇవ్వగా , 30 మందిని సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. అప్రాదాన్య స్థానాల్లో నియమితులైన పలువురుకి ఆర్డీవోలుగా పోస్టింగులు దక్కాయి.

# వరద బాధితులకు రూ.20కోట్లు

## విరాళం అందించిన రిలయన్స్ ఫౌండేషన్

**విజయవాడ,ఆగస్టు27 ,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలు, వరదలతో ఇబ్బందులు పడిర ఆంధ్రప్రదేశ్‌కు రిలయన్స్ ఫౌండేషన్ సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. తన వంతుగా సీఎం సహాయనిధికి రూ.20కోట్లు సాయాన్ని అందజేసింది. ఈ మేరకు రిలయన్స్ సంస్థ ప్రతినిధులు పీఎంఎస్ ప్రసాద్, పీవీఎల్ మాధవరావు సీఎం చంద్రబాబును కలిసి చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. వరద బాధితుల కోసం భారీగా విరాళాలే అందుతున్నాయి. విజయవాడకు చెందిన బాలుడు కోడె శ్రీకరణ్ తాను నాలుగేళ్ళగా కిడ్డి బ్యాంకులో దాచుకున్న సొమ్ము రూ.10వేలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేసారు. ఆ బాలుడిని చంద్రబాబు ముద్దాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన



చంద్రబాబుకు రూ.25లక్షల విరాళం అందిస్తున్న నటులు మాజీ ఎంపీ మోహన్‌బాబు,మా అధ్యక్షుడు మంచు విష్ణు

తనుయుడు మంచు విష్ణులు రూ.25లక్షల



చంద్రబాబునాయుడికి రిలయన్స్ పౌండేషన్ ప్రతినిధులు రూ.20కోట్లు విరాళం అందిస్తున్న దృశ్యం

చెక్కును శ్రీవిద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్టును అందించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడుకు రూ.71.50లక్షల చెక్కును బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన( రావ్ వెంకటవ్వే, చలపతికుమార కృష్ణరంగారావు), సుజయ్‌కృష్ణలు అందజేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రూ.1కోటి చెక్కును అందజేస్తున్న సాగర్ గ్రంథి ఎక్స్‌పోర్ట్సు ప్రైవేటు లిమిటెడ్ ఎండీ జీ.గ్రంథి చెల్లారావ్‌లు అందజేసారు. ఎల్జీ పాలిమర్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధి కె.రానా తదితరులు విరాళాలు అందించారు.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో రాజీ ఉండకూడదు

### - ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి :టిటిడి ఇఒ

**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తోబాటు అక్టోబర్‌లో జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఎక్కడా రాజీలేని ధోరణితో పనిచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులకు సూచించారు. అన్న ప్రసాదం, పారిశుధ్యం విభాగాలు



రెండు ముఖ్యమైనవని, రెండు విభాగాలు సమన్వయం చేసుకుని దర్శనానికి వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, సౌకర్యాలపై శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో చివరిసమావేశం నిర్వహించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీదర్, డిప్యూటీ ఇఒలు హరీంద్రనాథ్, రాజేంద్ర, లోకనాధం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆర్టీసి ,అటవీ, విజిలెన్స్ విభాగాలతో ఇఒ శ్యామలరావు సమీక్షించారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు సమయం దగ్గరలో ఉండటంతో అందరూ ,అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎక్కడా రాజీలేని ధోరణితో సేవలందించాలన్నారు. భక్తులకు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో అన్నప్రసాదాలు అందించిన తరువాత పారిశుధ్యం వెంటనే శుభ్రం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా అక్టోబర్ 4న సిఎం చంద్రబాబునాయుడు, మంత్రులు వస్తుండటంతో అందరూ సమన్వయంతోపనిచేసి విజయవంతం చేయాలన్నారు.

# వందేళ్ల క్రితమే క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిన వైఎస్ జగన్ కుటుంబం

### - వైఎస్ విమలమ్మ బయోగ్రఫీలో వెల్లడి - సోనియా, ఫరూక్ అబ్దుల్లా, కలాంలు సంతకాలు చేశారు - జగన్ హిందువైతే స్వామివారికి తలనీలాలు సమర్పించాలి:ఆనం వెంకటరమణారెడ్డి

**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం :** వైఎస్ కుటుంబం 1929 లోనే క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిందని స్వయానా రాజశేఖర్‌రెడ్డి తాత అయిన వైఎస్ వెంకటరెడ్డి ఆయన మనువరాలు, వైఎస్ విమలమ్మ తన బయోగ్రఫీలో రాసి ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని తెలుగు దేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ వెంకటరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి జేజి తాత అవుతాడని అన్నాడు. ఈ వెంకట్‌రెడ్డి అప్పట్లో ఒక ఫ్యాక్షనిస్టు 1925లో క్రిస్టియానిటీ పుచ్చుకున్నాడని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తల్లి జయమ్మ కూడా క్రిస్టియన్ అని విమలమ్మ పుస్తకంలో రాసుందన్నారు. అప్పటి నుంచి నేటి వరకు క్రిస్టియన్ నమ్ముకుని ఉందన్నారు. వైఎస్ భారతి, జగన్‌తో సహా వారి ఇంటిల్లిపాది క్రిస్టియన్లేనని ఆయన వ్యాఖ్యానించారు. జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులలో వాళ్ల అమ్మమ్మ జ్ఞాపకార్థం ఒక చర్చిని నిర్మించాడని తెలిపాడు. జగన్‌మోహన్‌రెడ్డి పెళ్లి కూడా క్రిస్టియన్ పద్ధతుల్లో చేసుకున్నాడని వెంకటరమణరెడ్డి జగన్ పెళ్లి పత్రిక అని మీడియా ముందు ఉంచాడు. అయితే భారతి తండ్రి చనిపోయినప్పుడు ఆయన దహన సంస్కారాలను క్రిస్టియన్ పద్ధతిలోనే చేశారని, చేశారు కదా అని సూటిగా ప్రశ్నించారు. నీపై సీబీఐ ఎంక్వైరీ వేసినప్పుడు ఆఫిడవిట్‌లో నువ్వు క్రిస్టియన్ అని రాశావా లేదా అంటూజగన్‌మోహన్‌రెడ్డిని ఆనం ప్రశ్నించాడు. ఆ ఆధారాలను మీడియాకు చూపించాడు, జగన్ అటు ఇటు కాని వ్యక్తని అందుకు నిదర్శనం ఆయన ప్రవర్తనేనన్నాడు. జగన్ కుటుంబంలో ఎవరు చనిపోయిన క్రిస్టియన్ పద్ధతి ప్రకారం అంతిమయాత్ర చేస్తున్నాడని, ఇకనైనా జగన్ ఒక మతాన్ని నమ్ముకోవాలని కావాలనే జగన్ హిందువులు తన వాళ్ళంటూ క్రిస్టియన్ వాళ్లంటూ ఇద్దరిని మోసం చేస్తున్నాడని విమర్శించాడు.



## ప్రొహిబిషన్ ఎక్సైజ్ చట్టాల సవరణ ఆర్డినెన్స్ జారీ

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ చట్టాల ప్రకారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో లో పని చేసేవారికి అదికారాలు కల్పిస్తూ వైకాపా హయాంలో చేసిన చట్ట సవరణలను రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. సెబ్‌ను ఇప్పటికే రద్దు చేసిన నేపథ్యంలో ఈ మార్పులు చేపట్టింది. ఈ చట్టాల్లో సెబ్ అధికారులు అని రాసి ఉన్న చోటల్లా ఎక్సైజ్ అధికారులు అనే పదాన్ని చేర్చింది. దీనివల్ల ఆ అధికారాలన్నీ ఎక్సైజ్ అధికారులకు దఖలు పడినట్లయింది ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ ఆర్డినెన్స్‌లకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం తెలపటంతో వాటని ప్రస్తావిస్తూ న్యాయశాఖ ఉత్తర్వులు జారీచేసింది.

## ప్రభుత్వ న్యాయవాదిగా కృష్ణారావు నియామకం

**విజయవాడ.,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాది(జీపీ)గా మన్నం వెంకట కృష్ణారావు నియమితులయ్యారు, ఆయన బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి మూడేళ్ళు ఈ పదవిలో కొనసాగుతారు. న్యాయశాఖ కార్యదర్శి వి.సునీత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు.

అడ్వోకేట్ జనరల (ఏజీ)ని సంప్రదించిన మీదట కృష్ణారావును జీపీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.

## సిఎం పర్యటనలకు ముందస్తు టీమ్‌లు ఏర్పాటు

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి పర్యటనల ముందస్తు ఏర్పాట్లు కోసం రెండు అడ్వాన్సు టీమ్‌లను ప్రభుత్వం నియమించింది. ఒక్కో టీమ్‌లో ఆరుగురు అధికారులు సభ్యులుగా ఉంటారు. రెవెన్యూ, పోలీసు, సమాచార, ప్రణాళికాశాఖలకు చెందిన అధికారులు అడ్వాన్స్ టీమ్‌లను నియమించారు., ఈ విషయాన్ని సీఎంవో కార్యాలయం వెల్లడించింది అడ్వాన్స్ టీమ్-1లో వేణుగోపాల్, రాజశేఖర్, రాంబాబు, రమణ, శాంతరావు, సూర్య చంద్రరావు, అడ్వాన్స్ టీం-2లో కృష్ణమూర్తి, శివరాం ప్రసాద్, రాజు, శ్రీనివాసరావు, మల్లిఖార్జునరావు, నాగరాజాలను నియమించారు. అడ్వాన్స్ టీమ్‌లు ఏంచేయాలనే దానిపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఆయా జిల్లాల్లో సీఎం పర్యటనలకు 24గంటలకు ముందు అడ్వాన్స్ టీమ్ క్షేత్రస్థాయికి వెళ్ళి పరిస్థితులను గమనిస్తాయి, ఏర్పాట్లును పర్యవేక్షిస్తాయి.

## పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడాలి

### - జగన్ డిక్లరేషన్ ఇవ్వాలి: బిజెపి నేత భానుప్రకాష్



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ సాంప్రదాయాలను, నిబంధనలను హిందూయేతరులు పాటించాలని బిజెపి నేత భానుప్రకాష్‌రెడ్డి సూచించారు. హిందూయేతరుడైన వైఎస్ జగన్ తిరుమలకు వస్తే స్వామివారిని దర్శనం చేసుకోవాలంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన భానుప్రకాష్‌రెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. జగన్ పర్యటన, తిరుమలలో లడ్డూ దుమారంపై జగన్ తన తప్పులేదని, గత టిటిడి ధర్మకర్తలమండలిని వెనుకేసుకువచ్చారనిఅన్నారు.

## ధర్మారెడ్డి ఆచూకీ తెలిపితే రూ,1,116 బహుమతి

### - బిజెపినేత నవీన్‌కుమార్‌రెడ్డి సంచలనం

**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డుప్రసాదం తయారీలో జంతువుల కొవ్వునూనె కల్తీనెయ్యితో వాడారని దుమారం రేగుతున్నా మాజీ టిటిడి ఇఒ, సకలఅధికారి ఏవి ధర్మారెడ్డి కనీసం స్పందించలేదని, ఆయన ఆచూకీ తెలిపితే 1,116 రూపాయలు బహుమతి ఇస్తానని బిజెపినేత నవీన్‌కుమార్‌రెడ్డిసంచలనం ప్రకటన చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిటిడిలో గత ఐదేళ్ళలో హోదా లేకపోయినా సకలశాఖల అధికారిగా పెత్తనం చలాయించిన ధర్మారెడ్డి ఎన్‌డిఏ కూటమి ఏర్పాటుతరువాత ఆచూకీ లేకుండా పోయారన్నారు. ఆయన ఆ చూకీ తెలిపితే బహుమానం ఇస్తామని ప్రకటించారు. ధర్మారెడ్డి తీరుపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేయడం విశేషం.

## తిరుమల పవిత్రతను కాపాడాలి

### - తెలంగాణ బిజెపి నేత మాధవిలత

**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** హిందూయేతరులు ఎవరైనా తిరుమల పవిత్రతను కాపాడాలని, స్వామివారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని తెలంగాణా బిజెపి నేత మాధవిలత తెలిపారు. ఆమె శుక్రవారం ఉదయం తిరుమలేశుని దర్శనం చేసుకుని హిందువుల ఆరాధ్యదైవం వెంకన్న పవిత్రత గురించి మాట్లాడారు.

## తిరుమలలో భక్తులు నడిచే దారిలో నాగుపాము

**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో



జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద నాగుపాము శుక్రవారం మధ్యాహ్నం కనిపించింది. భక్తులు సంచారం ఉండే ఆ ప్రాంతంలో ఒక్కసారిగా నాగుపాము రావడంతో భక్తులు భయంతోపరుగులుతీశారు. సమాచారం అందుకున్న భాస్కర్‌నాయుడు అక్కడకుచేరుకుని నాగుపామును పట్టుకుని దూరంగా అటవీప్రాంతంలో వదలిపెట్టారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండర్ నోటీస్ నం.G/E.252/TRSO/10-11/2024-2025 తేది: 26.09.2024**

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TRSO/ గుంతకల్ వారు ఈ క్రింది పనులకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.

క్ర.సం. 01, టెండర్ నం. & పని పేరు: టెండర్ నం: G/E.252/TRSO/10/2024-2025 రేణిగుంట స్టేషన్ వద్ద రెండు సంవత్సరాల (24 నెలలు) కాలానికి 850/425 'C' గ్రేడ్ (లేదా తాజా) IS 1987-2002 ప్రకారం హెవీ డ్యూటీ పోలిథిన్ సంచులలో సిలికా ఇసుక (జల్లించబడిన & తడిలేని) యొక్క 15 kg నింపబడిన బస్తాల సరఫరా. పని యొక్క అంచనా విలువ (రూ): 19,24,560/-, కాలం: (రెండు సంవత్సరాలు), రిమార్క్స్: రీ-టెండర్

క్ర.సం. 02, టెండర్ నం. & పని పేరు: టెండర్ నం: G/E.252/TRSO/11/2024-2025 గూటీ స్టేషన్ వద్దకు రెండు సంవత్సరాల (24 నెలలు) కాలానికి 850/425 'C' గ్రేడ్ (లేదా తాజా) IS 1987-2002 ప్రకారం హెవీ డ్యూటీ పోలిథిన్ సంచులలో సిలికా ఇసుక (జల్లించబడిన & తడిలేని) యొక్క 15 kg నింపబడిన బస్తాల సరఫరా. పని యొక్క అంచనా విలువ (రూ): 22,45,320/-, కాలం: (రెండు సంవత్సరాలు), రిమార్క్స్: రీ-టెండర్

ముగింపు తేదీ మరియు సమయం: 25.10.2024 మ.12.00 గం. వద్ద.

టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. ఈ టెండర్‌కు ఏదైనా సవరణ ఇవ్వవలసి వస్తే, దానిని ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (TRSO), గుంతకల్

PUB/0957

**ఇ-టెండర్ నోటీస్ నం.36-Dy/CE/GS/GNT తేది: 26.09.2024**

క్రింది సంతకందారులు దిగువ పేర్కొన్న పనులకు 21.10.2024 మ.15.30 గం. వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.: 01, టెండర్ ID: 72 సెక్షన్: Dy.CE/GS/GNT పని వివరణ: గుంటూరు డివిజన్: నడికూడి (NDKD) గూడ్స్ షెడ్ వద్ద సౌకర్యాల అభివృద్ధి, సుమారు విలువ (రూ): 2,48,38,981/-, బయానా (రూ): 2,74,200/-

క్ర.సం.: 02, టెండర్ ID: 73 సెక్షన్: Dy.CE/GS/GNT పని వివరణ: గుంటూరు డివిజన్: చిట్యాల (CTYL) గూడ్స్ షెడ్ వద్ద సౌకర్యాల అభివృద్ధి, సుమారు విలువ (రూ): 2,57,58,182/-, బయానా (రూ): 2,78,800/-

1) ఇ-బిడ్స్ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేదీ: 21.10.2024న 15.30 గం. వరకు. సవివర సమాచారానికి వెబ్‌సైట్ www.ireps.gov.in లాగాన్ అవ్వండి.

2) ఏ తదుపరి కమ్యూనికేషన్/సవరణ ఏదైనా ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడుతుంది.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతిశక్తి గుంటూరు

A1230

PUB/0959

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.


## మంత్రి లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాలు



**మంగళగిరి,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** ఉండవల్లిలోని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ 36వ రోజు "ప్రజాదర్భార్"కు విన్నపాలు వెల్లువెత్తాయి. మంగళగిరి నియోజకవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి...సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పుట్టుకతో పూర్తి అంగవైకల్యం బారిన పడి, కనీసం మాట్లాడలేని స్థితిలో ఉన్న దివ్యాంగుడి అభ్యర్థన మంత్రి లోకేష్ ను కదిలించింది. ప్రజాదర్బార్‌కు వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం ఉండవల్లి నివాసంలో పలు వీల్‌చైర్లను అందుబాటులో ఉంచడం జరిగింది. అదే వీల్‌చైర్‌లో కుంచనపల్లికి చెందిన గాధం ఆనంద్ తేజ తల్లిదండ్రుల సాయంతో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. తనను బయటకు తీసుకెళ్ళేందుకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తనకు వీల్ చైర్ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు. దివ్యాంగుడు అడిగిందే తడవుగా అదే వీల్‌చైర్‌ను అందించి మంత్రి నారా లోకేష్ తన గొప్ప మనస్సు చాటుకున్నారు. మంత్రి లోకేష్ మానవతా హృదయం పట్ల ఆనంద్ తేజ తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేశారు. అదే వీల్‌చైర్‌తో ఇంటికి తిరిగివెళ్ళారు. కుమార్తె వైద్యవిద్య కోసం బ్యాంకు రుణం పొందేందుకు తన ఇంటికి ఎంటిఎంసీ, సిఆర్డీయే నుంచి పూర్తి అనుమతులు మంజూరయ్యేలా ఆదేశాల ఇవ్వాలని పెదవడ్లపూడికి చెందిన మున్నంగి పానకాలు మంత్రి లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. వైసీపీ పాలనలో నకిలీ పాస్‌పుస్తకాలతో గుంటూరుజిల్లా సిరిపురంలోని తన భూమిని అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని మంగళగిరి బాపనయ్యనగర్‌కు చెందిన షేక్ షబ్బీర్ విజ్ఞప్తి చేశారు. గిఫ్ట్ డీడ్ క్రింద సంక్రమించిన తమ భూమిని షేక్ అబ్దుల్ కరీం రీసర్వే చేయించి నకిలీ పాస్‌పుస్తకాలు సృష్టించారని ఫిర్యాదుచేశారు. తనఖా రిజిస్ట్రేషన్ అంటూ మోసం చేశారు. తనఖా రిజిస్ట్రేషన్ అని చెప్పి మోసంతో జిపిఎ, సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసుకొని తమ భూమిని స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని కాకినాడ జిల్లా భీమవరపు కోటకు చెందిన ఆళ్ళ దేవి మంత్రి లోకేష్‌ను కలసి కన్నీటిపర్యంతమయ్యారు.

# దసరామహోత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా మహోత్సవాలకు ముస్తాబౌతుంది. అక్టోబర్ 3 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు ఓ వైపు దేవస్థానం మరో వైపు ప్రైవేటు వ్యక్తులు వివిధ దేవి దేవాలయాల్లో నిర్వహణకు సిద్ధం చేస్తున్నారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించటం ఆనవాయితి. దేవస్థానం సారథ్యంలో ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయంలోనూ, ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయం ఆనవాయితి. అలాగే బాల జ్ఞానాంబ ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇక మహిళా భక్తుల భాగస్వామ్యంతో కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో భారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ అమ్మవారికి పూజలు అభిషేకాలతో పాటు పొంగళ్ళు పెట్టే సంప్రదాయం అమలులో ఉంది. అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో భారీ ఎత్తున అలంకారాలు, పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దే కార్యక్రమాలను చేపట్టారు. కాగా పట్టణ నడిబొడ్డులోని కొత్తపేట శీతలాంబ ఆలయం వద్ద పది రోజుల పాటు రాష్ట్ర స్థాయి కళాకారులను ఆహ్వానించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ మేరకు ఇక్కడ భారీ ఎత్తున సెట్టింగ్‌లు ఏర్పాటు చేసారు. ఇక పట్టణానికి దక్షిణాన వెలసిన దక్షిణ కాళి మాత ఆలయంలో పూజలతో పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందుకు దక్షిణ కాళి మాత ఆలయం ముస్తాబౌతుంది. పుణ్యక్షేత్రంలో వినాయక చవితి ఉత్సవాలను 12రోజులు నిర్వహిస్తే దసరా మహోత్సవాలను 9 రోజుల పాటు నిర్వహిస్తారు. ఎటు చూసినా చక్కటి చలువ పందిళ్ళతో ముస్తాబు చేసారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలను స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది ఉత్సవాలను కొత్త శాసనసభ్యుడు కొత్త ఇఓ సిబ్బంది అందరూ కొత్తవారే. ఇప్పటికే దసరా సంబరాల నిర్వహణకు సంబంధించి శాసనసభ్యుడు చర్చించారు. ప్రణాళిక రూపొందించారు. భారీ ఎత్తున ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. దేవస్థానం ఉత్సవాలకు కనకాచలాన్ని ముస్తాబు చేసారు. మహిళా భక్తులకు అనుకూలంగా వేదికను రూపొందించారు. కొండపైకి వెళ్లు రెండు దారుల్లో విద్యుత్ దీపాలంకరణలో ముస్తాబు చేసారు. ముత్యాలమ్మగుడివీధి, పిట్టల వారి సందు నుంచి పెద్ద పెద్ద అమ్మవార్లను తీర్చి దిద్దారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న దేవాలయాల్లో నవరాత్రి మహోత్సవాల్ని భక్తుల భాగస్వామ్యంతో మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా



ముస్తాబవుతున్న కనకాచలంకొండ

నిర్వ హించబడు తుందని స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నవరాత్రి మహోత్సవాలను కనకాచలంపై, ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మలు నిల్పు స్థలంతో పాటు ఆలయంలో నిర్వహించబడుతుందన్నారు. అలాగే ఆలయంలోని అమ్మవారికి నిర్వహించబడు తుందన్నారు. ఈ సారి ఉత్సవాలను అక్టోబర్ 3 నుంచి 13 వరకు నిర్వహించ బడుతుందన్నారు. శ్రీకాళ హస్తీశ్వరాలయం లోని అమ్మవారి ఆల యంలో నిర్వహించే ఉత్సవాల్లో అక్టోబర్ 3 ఆశ్వయుజ వుద్ద పాఢ్యమి నవరాత్రి ప్రారంభమౌతుందన్నారు. 3న రాజరాజేశ్వరి దేవి అలంకారం, 4న మీనాక్షి, 5న వైష్ణవీదేవి అలంకారం 6న మహాలక్ష్మీ అలంకారం, 7న అన్నపూర్ణాదేవి ఆలంకారం, అక్టోబర్ 8 కాత్యాయిని దేవి, లలిత త్రిపురాసుందరి దేవి ఆలంకారం, అక్టోబర్ 10వ తేది అష్టమి పూజలు శ్రీ సరస్వతి దేవి, అక్టోబర్ 11న నవమి పూజలు దుర్గాదేవి, అలంకారం, అక్టోబర్ 12వ దశమి, మహిషాసుర మర్ధిని అలంకారం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.


**బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్**

వినియోగదారుల వ్యవహారాల విభాగం, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార & ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం

మనక్ భవన్, 9 బహదూర్ షా జఫర్ మార్గ్, న్యూఢిల్లీ-110002

**ప్రకటన నం.2/2024/ESTT (డిప్యుటేషన్)కు సవరణ**

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ డిప్యుటేషన్‌పై డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్ & ఫైనాన్స్) డిప్యూటీ డైరెక్టర్ (మార్కెటింగ్ & వినియోగదారుల వ్యవహారాలు) మరియు డిప్యూటీ డైరెక్టర్ (పబ్లికేషన్) ఉద్యోగ నియామకం కొరకు 17 ఆగస్టు 2024 తేదీ జారీ చేసిన ప్రకటన నం.2/2024/ESTT (డిప్యుటేషన్)కు పాక్షిక సవరింపుగా డిప్యూటీ డైరెక్టర్ (మార్కెటింగ్ & వినియోగదారుల వ్యవహారాలు) డిప్యుటేషన్‌పై ఉద్యోగానికి ప్రకటించబడిన ఖాళీల సంఖ్యను ఈ క్రింద పేర్కొన్న విధంగా చదువుకొనవలెను.

| క్ర.సం. | ఉద్యోగం పేరు & పే మెట్రిక్స్‌లో పే లెవెల్ | ఉద్యోగాల సంఖ్య | పోస్టింగ్ ప్రదేశం మరియు ఖాళీలు |
|---|---|---|---|
| 01 | డిప్యూటీ డైరెక్టర్ (మార్కెటింగ్ & వినియోగదారుల వ్యవహారాలు) లెవెల్-11 (రూ.67700-208700) | 06 | న్యూఢిల్లీ (03) చండీఘర్ (01) ముంబై (01) కోల్‌కతా (01) |

గమనిక: a) దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఎంప్లాయిమెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్‌లో ప్రకటన విడుదల తేదీ నుండి 45 రోజులు. ఈ సవరణ విడుదలకు అనుగుణంగా దరఖాస్తుల స్వీకరణ యొక్క చివరి తేదీని 10 రోజులుచే పొడిగించడమైనది. (అనగా 12 అక్టోబర్ 2024 వరకు)

b) ప్రకటన యొక్క ఇతర నియమాలు మరియు నిబంధనలు అదే విధంగానే ఉంటాయి.

ప్రదేశం: న్యూఢిల్లీ
తేది: 17 సెప్టెంబర్ 2024

CBC 08103/12/0017/2425

సం/- (షోయబ్ అక్తర్), డైరెక్టర్ (ఎస్టాబ్లిష్‌మెంట్), బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్

వార్త

మూర్ఖుని హృదయం నాలుక మీద ఉంటుంది. వివేకవంతుని నాలుక హృదయంలో ఉంటుంది.

-ఫ్రాంక్లిన్

# పాలకులు వ్యాపారులైతే ప్రజలు బికారులే

నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. ఈ అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎంతోప్రతిష్టాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తుసంస్థ పాలకపెద్దలకు పనిముట్టుగా ఉపయోగపడుతున్న ఆరోపణలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రజల ఇక్కట్లు అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాల్లేవు.

**దామెర్ల సాయిబాబ**

నిజం గెలిచే మాట వాస్తవమే కావచ్చు. కానీ గెలిచేదంతా నిజమే అనుకోవడం పొరపాటు. అలాగే కళ్ల ముందు కనిపించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజం అని నమ్మినా, నమ్మించినా కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటపడక తప్పదు. అందుకే గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శనీయంగా అనుసరణీ యంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. బంధుప్రీతికి, ఆశ్రిత పక్షపాతానికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారు కాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు అనుచరులకు, బంధువులకు సహాయపడాలనే కోరిక కొందరునేతలకున్నా బయటకు కనిపించకుండా చట్టనిబంధనలు అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. తమనెప్పుడూ వేయికళ్లు నిశితంగాపరిశీలిస్తున్నాయని భయం జంకు ఆనాటి నేతలకు ఉండేవి. ఇపుడా పరిస్థితిలేదు. రాజకీయాలకు ఒక అర్హత డబ్బు అనేది తేలిపోయిన తర్వాత ఈ వ్యాపారం ఆ వ్యాపారం అని కాదు ఎక్కడ లాభాలుంటే అక్కడ వాలిపోతున్నారు. ఇది రాను రాను పెరిగిపోతుండటం ఆందోళన కలిగించడమే కాదు. ప్రజాస్వామ్యాన్ని కూడా ప్రశ్నార్థకం చేస్తున్నది. అందుకే ప్రభువులు వ్యాపారులైతే ప్రజలు బికారులవుతారంటారు. ఖచ్చితంగా పాలకులు వ్యాపారంలోకి అడుగిడరాదని ఆనాడే చంద్రగుప్తునికి చాణక్యుడు ఉపదేశించాడు. వ్యాపారస్తులు గీతదాటి ధరలు పెంచో కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ ప్రయత్నాలుచేస్తున్న పుడు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారాలున్న ప్రభువులే భాగస్వాములయితే ప్రజల సంగతేమిటనేది ఆనాడే ఉదయించింది. ఈ ఆలోచనలతోనే ఆనాటి ప్రభువులు ఎవరూ వ్యాపారాలు చేసేవారు కాదు. తమ ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్ర్యం రాకముందు రాజులు రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారంలోకి దిగినట్లు కనిపించరు. వారే కాదు వారి ఆస్థానంలో ఉన్న మంత్రులుకాని సైన్యాధ్యక్షులు కానీ మరే ఇతర ఉద్యోగులు కూడా వ్యాపారాలు చేసేందుకు సాహసించే వారుకాదు. రాజులు పోయారు. రాజ్యాలుపోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులైపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో రాజకీయ విలువలు పాటించేవారు. పదవి వస్తే అదొక బాధ్యతగా భావించేవారు. అందుకే ఎంతోమంది ప్రజాప్రతి నిధులు రెండుమూడుసార్లు కీలకమైన మంత్రిపదవి ముఖ్య మంత్రిత్వం నిర్వహించినా కేంద్రస్థాయిలో పదవులు నిర్వ హించినా చివరకు తమకంటూ ఏదీ మిగుల్చుకోకుండా కీర్తిని మాత్రమే మూటగట్టుకునిపోయారు. ఇలాంటి నేతలు ఎందరో ఉన్నారు. జాతీయ స్థాయిలో సర్దార్‌వల్లభాయ్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారిలాల్‌నందా వంటి మహానుభావులెందరో ఉన్నారు. మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ముందుగా చెప్పాల్సింది. టంగుటూరు ప్రకాశం పంతులు దామోదరం సంజీవయ్య లాంటివారు ముందువరుసలో ఉంటారు. ముఖ్యమంత్రిగా పనిచేసినా ఎలాంటి ఆరోపణలకు అవకతవకలకు అవకాశం లేకుండా అవినీతి జిడ్డు అంటకుండా నిరాడంబరంగానే జీవనం సాగించిన రాజకీయ నేత ప్రకాశం పంతులు. అలాగే దామోదరం సంజీవయ్య కూడా నిరాడంబరతకు నిజాయితీ కి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా హస్తినలోని ఆనాటి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తర్వాత కొందరు సీనియర్ నేతలు కర్నూలు జిల్లాలోని కుగ్రామంలో ఉన్న సంజీవయ్య ఇంటికి వెళ్లి పూరింట్లో పొయ్యిదగ్గర ఉన్న ఆయన తల్లికి ఆమెకుమారుడు సంజీవయ్య ముఖ్య మంత్రి అయ్యారని సమాచారం అందించి శుభాకాంక్షలు తెలిపితే "మావాడికి జీతమేమయినా పెరుగుతుందా? ఈ కట్టెల పొయ్యిబాధ తప్పి బొగ్గుపొయ్యి కొనుక్కునే అవకాశం టుందా" అని మాట్లాడటంతో కాంగ్రెస్‌పెద్దలు విస్తుపో యారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి అంతటి

## ఒక్క మాట

స్థాయి కాకపోయినా వావిలాల గోపాలకృష్ణయ్య, గౌతు లచ్చన్న, తెన్నేటి విశ్వనాదం,గొట్టె భూపతి,గుమ్మడి నర్సయ్య లాంటి వారిని ఎందరినో ఉదహరించవచ్చు. కానీ రాను రాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారులను నియంత్రించి అక్రమాలను నిరోధించి ప్రజలు దోపిడీకి గురి కాకుండా కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే వ్యాపారంలోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందోనని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజా ప్రతి నిధులకు కొన్ని నియమనిబంధనలు చట్టంలోరూపొందించారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులో కానీ, ఏ కాంట్రాక్టులోకానీ ప్రజాప్రతినిధులు భాగస్వాములు కారాదని, ఎన్నికల్లో పోటీచేయకముందే వాటన్నింటినీ వదులుకోవాలనే నిబంధనలు విధించారు. ఆ నిబంధనలు నేటికీ కొనసాగుతున్నాయి. కానీ ఇపుడు జరుగుతున్నదేమిటి? నిబంధనల్లోని లొసుగు లను ఆసరాచేసుకుని వ్యాపారాలుచేస్తున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉందంటే ముందుగా అక్కడ వాలిపో యేది రాజకీయ నాయకులే. ఇటీవల కొందరు కీలకపదవుల్లో ఉన్న అధికారులు కూడా ఈ వ్యాపారాల్లో భ్యాములవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా మిత్రులపేరుతోనో, సన్నిహితుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. ఇదీ అదీ అని కాదు. లాభాలను అధికంగా ఉన్న వాటిని దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులను పరిశీలించండి, గ్యాస్ డీలర్‌షిప్ తీసుకోండి పేరుమోసిన మోటారు వాహనాల డీలర్‌షిప్‌లు రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని చివరకు విద్యా, మద్యం వ్యాపారాల్లో కూడా భాగస్వాములవుతున్నారు. ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎవరిదో ప్రజలకు కూడా తెలుసు. ఆనాయకులు కూడా పరోక్షంగా చెప్పుకుంటూనే ఉంటారు. లాభసాటిగా ఉండే ఈ బడా వ్యాపారులైనా పరోక్షంగా ఈ పెద్దలపాత్ర కనిపించక పోదు. వాటితో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకుంటున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేరు. దేశవ్యాప్తంగా ఎవరెవరు ఏ కాంట్రాక్టులు చేస్తున్నారో. ఎవరికి మద్యం వ్యాపారం గ్యాస్ ఏజెన్సీలు ఎవరివి? కార్ల డీలర్‌షిప్‌లు ఎవరికి ఉన్నాయి? విద్యా సంస్థలు ఎవరివి? ఎవరిపేరుమీద ఉన్నాయి? ఎవరు నడుపుతున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యమే. అంతెందుకు తెలంగాణాలో చెరువులను,కుంటలను చెరబట్టి అక్రమ నిర్మాణాలు చేసిన రాజకీయపెద్దలెందరో ఉన్నారు. అలాంటి వారి ఆక్రమణలు తొలగించడం అంత సులభం కాదు.అందుకే హైడ్రా రెండు అడుగులు ముందుకు వేస్తే ఒక అడుగు వెనకకు వేస్తున్నది. అంతేకాదు నిరుపేదలకిచ్చే పథకాలకు పొక్క పెట్టి కోట్లు కొట్టేశే రాజకీయ నాయకులు కూడా ఇటీవల పెరిగిపోతున్నారు. ఈ ధోరణి ఇలాగే పెరిగిపోతూ అసలు వ్యాపారస్తులు ఉంటారా? ఉంటే పోటీలో నిలవగలుగుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? కొమ్ములు తిరిగిన బడా వ్యాపారులు సైతం వీరితో పోటీ పడలేకపోతున్నారు. వారి అండదండలు లేకుండా వ్యాపారాలు నడవని దురదృష్టకరపరిస్థితులు దాపురించాయి. అధికారంలో ఉన్నవారికి దక్షిణ తాంబూలాలు సమర్పించుకుని వారి "దయ"ను సంపాదించుకుంటే ఆ తర్వాత జరిగే ఎన్నికల్లో ఆపార్టీ పరాజయం పాలయితే మరోపార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారులు చుక్కలు చూడాల్సి వస్తుంది. ఈ సంస్కృతి దేశం అంతా విస్తరిస్తున్నది. కొందరు సంపన్నులు భారత పౌరసత్వాన్ని వదులుకుని అమెరికా ఐరోపా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. ఆయా దేశాల నిబంధనలమేరకు డబ్బులు చెల్లించి ఆదేశ పౌరసత్వం వల్ల కొనసాగిస్తున్నారు. అక్కడ ఏదో ఒక వ్యాపారంచేసుకుంటూ స్థిరపడిపోవాలన్న వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19లో ఏకంగా దాదాపు 6.76 లక్షలమంది భారతీయులు మన దేశ పౌరసత్వాన్ని వదులుకుని విదేశాలకు వెళ్లినట్లు ఆమధ్య పార్లమెంటులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రకటించారు. 2017 ప్రాంతంలో అప్పటి అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత ఇది కొంతవరకూ తగ్గినా ఇటీవల మళ్లీపెరిగిపోయింది. రెండుదేశాల్లో ఏకకాలంగా పౌరసత్వ హక్కులే ఉండేది మన రాజ్యాంగం అనుమతించదు. అందుకే మన సంపన్నులు విదేశీ పౌరసత్వం కోసం మన పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు. నిజాయితీపరులైన అధికారులపరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. ఈ అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎంతోప్రతిష్టాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తుసంస్థ పాలకపెద్దలకు పనిముట్టుగా ఉపయోగపడుతున్న ఆరోపణలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రజల ఇక్కట్లు అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాల్లేవు. ●

# పశుప్రవృత్తికి పగ్గాలెప్పుడు?

దేశమంటే సంస్కృతీ, సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే గొప్పగా చెప్పుకుంటాం. దానికి సమాజంలో పూజ్యనీయులైన మహిళల మాన, ప్రాణరక్షణ విషయంలో చెప్పుకోదగినగౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మహిళా సంక్షేమం అభ్యున్నతి, భద్రత గురించి ఎన్నెన్నో ఉపన్యాసాలు ఇస్తున్నా ఆచరణకు వచ్చేసరికి మాటల్లోనే మిగిలిపోతున్నాయి. చట్టసభల్లో మహిళాబిల్లుకు ఇప్పటికీ మోక్షం రాలేదు. రానురాను మహిళల రక్షణ విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తన పని తానుచేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో మహిళలపై నేరాలు అంతగాపెరుగుతున్నాయి. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచార సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. బయటకుచెప్పుకోలేక,అటు పోలీసుస్టేషన్ గడప ఎక్కలేక,తమలోతాము కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. మెడికల్ విద్యార్థినిపై అత్యంత పాశవికంగా అత్యాచారంచేసి, చంపి దాన్ని ఆత్మహత్యగా బయట ప్రపంచానికి చెప్పేందుకు బెంగాల్ పోలీసులు చేసిన ప్రయత్నాలు దేశ అత్యున్నత న్యాయస్థానంతోసహా దేశం మొత్తం తప్పుపట్టింది. సిబిఐ దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతుండగానే మహారాష్ట్ర లో నర్సరీలో అడుగుపెట్టిన అభంశుభం ఎరుగని పసి వాళ్లను కామంతో కళ్లుమూసుకుపోయిన ఆ పాఠశాలే స్వీపరే లైంగిక దాడికి పాల్పడ్డాడు. మూడు,నాలుగేళ్ల వయస్సు ఉన్న ఇద్దరు బాలికలు మూత్రవిసర్జనకు వెళ్లిన సమయంలో టాయిలెట్ శుభ్రం చేసే వంకతో వారివద్దకు వెళ్లి ఆ కిరాతకుడు ఈ దారుణానికి ఒడిగట్టాడు. ఆ చిన్నారులు తల్లిదండ్రులకు చెప్పడంతో విషయం వెలుగు లోకి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించలేరు. విషయం తెలిసి వందల సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రు లు, స్థానికులు ఆందోళనకు దిగి పాఠశాలను ధ్వంసం చేయడంతో పాటు రైలుపట్టాలపై బైఠాయించడంతో కేసు నమోదుచేసి నిందితుడిని అదుపులోకితీసుకున్నారు.మొన్న జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో నిందితుడు మృతిచెందాడు. ఇక మొన్న బెంగళూర్‌లో ఒక యువతిని కిరాతకుడు యాభైతొమ్మిది ముక్కలుగా నరికిచంపి ఆమె శరీర భాగాలను ఫ్రిజ్‌లోపెట్టి పరారైన దారుణ సంఘటన యావత్ దేశాన్ని కుదిపివేసింది. పోలీసులు నిందితుడి కొరకు గాలింపులు చేస్తున్న సమయంలో ఆత్మహత్య చేసుకొన్నాడు. దీంతో ఆ కథ ముగిసింది.తాను చేయని తప్పుకు ఆ యువతి భలైంది. ఇలా ఎందరో మహిళల జీవితాలు అర్ధాంతరంగా ముగిసిపోతున్నాయి. వాస్తవంగా నిర్భయ కేసు తర్వాత ఈనేరాలు తగ్గుతాయని భావించినా ఏ మాత్రం తగ్గడం లేదుకదా మరింతగా పెరిగిపోతున్నాయి. మహిళలపైఇలాంటి నేరాలు జరిగినప్పుడల్లా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు హడావుడి చేయడం, చట్టాలు తీసుకు రావడం, నేరస్తులు ఎక్కడున్నా చట్టాల నుంచి తప్పించుకోలేరని,కఠినంగా శిక్షిస్తామని ఈ సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైనచర్యలు చేపడుతున్నట్లు చెప్పడం రివాజుగా మారిపోయింది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈనేరాలు అంతకంతకు పెరుగుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అయితే ఈ నేరాల్లో శిక్షల శాతం మూడోవంతు కూడా లేకపోవ డం నేరస్తుల్లో భయభక్తులు లేకుండాపోతున్నాయి. దాదాపు మూడోవంతు కేసుల్లో నిందితులు నిర్దోషులుగా బయటకు వస్తున్నారు. చాలా కేసుల్లో దర్యాప్తు అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం, కోర్టుల్లో జరుగుతున్న జాప్యంవల్ల న్యాయస్థానాల ముందు రుజువుకు నోచుకోలేకపోతున్నాయి. ఇక ఇవన్నీ ఒకఎత్తైతే తల్లిదం డ్రుల కంటే ఉన్నతమైన పవిత్రమైన స్థానంలో ఉన్న కొందరు గురువులే ఈ అఘాయిత్యాలకు పాల్పడడం అత్యంత దురదృష్టకరం, ఉపాధ్యాయ వృత్తికే వారు కళంకం తెస్తున్నారు. పిల్లల వ్యక్తిత్వాలకు, సామర్థ్యాలను సానబెట్టి వారి భవిష్యత్‌కు బంగారు బాటలువేసేందుకు శాయాశక్తుల కృషిచేస్తూ, మరవలేని సేవలు చేస్తూ ఎందరో ఉపాధ్యాయలు గుర్తుంపు తెచ్చుకుంటుంటే తులసీ వనంలో గంజాయి మొక్కల్లా కొందరు ఈ ఆకృత్యాలకు పాల్పడడం అత్యంత బాధాకరం. మొన్న ఆమధ్య అనకాపల్లిలో ఒక ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నం చేయడానికి ఆ కళాశాలలో పని చేస్తున్న ఒక అసోసియేట్ ప్రొఫెసర్ అసభ్యకర ప్రవర్తనే కారణ మైంది. ఆయన వేధింపులు భరించలేక, బయటకు చెప్పు కోలేక ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఇక కృష్ణాజిల్లా కంకిపాడు మండలంలో ఒక పాఠశాలలో ఉపాధ్యాయుడు ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతోఅసభ్యంగా ప్రవర్తించాడని పోలీసులు కేసు నమోదు చేశారు. మధ్యప్రదేశ్‌లో ఓ విద్యార్థినిపై అత్యాచారం చేసినందుకు ఒక ఉపాధ్యాయుడిని అరెస్టు చేశారు. కర్ణాటకలో కలగుర్గి జిల్లాలో ఒక ఉపాధ్యాయుడిని ఇలాంటి నేరంపై జైలుకు పంపారు. పిల్లలకు తల్లిదండ్రులు మొదటి గురువులైతే తర్వాతవారికి మించిన స్థానాన్ని ఉపాధ్యాయులకు దక్కుతుంది. చదువుసంధ్యలు నేర్పడ మేకాదు ఏదిమంచో ఏది చెడోచెప్పాల్సిన గురువులే ఇలాంటి దాష్టికాలకు పాల్పడు తుంటే ఎవరికి చెప్పుకోవాలి? ఏమనిచెప్పుకోవాలి? ఇప్పటి కైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు చట్టాలుచేసి చేతులుదులుపకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. అప్పుడే ఈ పశుప్రవృత్తికి కొంతమేరకైనా పగ్గాలు వేయగలుగుతాం. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసి నా భారతా వనిలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇది దేశానికి ఏమాత్రం క్షేమం కాదు.

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమోతెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలుస్తుంది.



జాకబ్ బ్రోడీ

నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికీ, ఆజ్ఞలకూ అతీతమైనదే అసలైన సంతోషం.



ఎమర్సన్

# యువతకు స్థానికతే ఊతకర్ర

**ఒబ్బిని సన్యాసిరావు**

ఆయా సందర్భాలని బట్టి రాజకీయులు పరస్పరం మితిమీరి దూషించుకోవడం జరిగినప్పుడు, ఆయా పక్షాలు ఎదుటి పక్షం మీద ఒంటికాలు మీద లేస్తుంటారు భాషని అదుపులో ఉంచుకోమని. ఇక్కడ చెప్పబడిన భాష, వారి వారి ప్రాంత యాసలు, మాండలికాలతో కూడిన వాళ్ల మాతృభాషే. తమ తమ మనసుల్లోని భావాలకి, కోప తాపాలకీ, ఆగ్రహాలకి, అనురాగాలకి, పుట్టు దెప్పులకి అనుగుణంగా ఉపయోగించబడే భాష. అయితే అన్ని విధాలా జీవన సందర్భాలకి అనువుగా, సులువుగా ఉపయోగించబడే మాతృభాషకి అధికారంగా ఇవ్వాల్సిన ప్రాధాన్యతని ఇవ్వడం మాత్రం జరగడం లేదు. ఉద్యోగాలు, విదేశీ చదువులు అన్న సాకు, నెపాలతో ఇంగ్లీష్ కొంగు పట్టుకొని వేలాడుతున్నారు. జాతి అస్తిత్వం, మనుగడ సంస్కృతి మొదలగు జీవన రక్షణలని తాకట్టుపెడుతూ. ఈ మధ్య ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్న ఓ ఎంబిఏ విద్యార్థికి ప్రాంగణ నియామకం జరిగి, స్థిరాస్తిరంగం ఉద్యోగంలో చేరినప్పుడు క్షేత్రస్థాయిలో తెలుగు భాష రాకపోవడంతో నానా ఇబ్బంది పడి ఆ ఉద్యోగాన్ని వదులుకోవడం జరిగింది. ఈ కోవకి చెందిన ఆవేదనతో చాలా మంది విద్యార్థులు సతమతమవుతున్నారు. మచ్చుకి ఇదొక ఉదాహరణ మాత్రమే. ఈ మధ్య సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జిల్లా లేకప్రాంతీయ న్యాయవ్యవస్థ అన్నఅంశంపై న్యూఢిల్లీలో జరిగిన ఓ జాతీయ సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు 73వేల తీర్పులు ప్రాంతీయ భాషల్లోకి తర్జుమా చేయబడ్డాయని చెప్పారు. ప్రాంతీయ భాషల్లో న్యాయ విద్య గురించి నొక్కి వక్కాణించారు. అలాగే న్యాయస్థానాల్లోని నియామకాలు ఆయా రాష్ట్రాల పరిధిలో, ఆయా స్థానికతల ఆధారంగా జరగాలన్నారు. అలా జరిగినప్పుడు సరైన,సక్రమమైన న్యాయం అందుతుంది అన్నారు. ఇదంతా ఓ వైపు స్థానికత, స్థానిక భాషలకి ఇవ్వబడుతున్న ప్రాధాన్యతలుగా గుర్తించవచ్చు. అలాగే ఒడిశా రాష్ట్రంలో ఇటీవలే ఓ ఉదంతం జరిగింది. కటక్‌లో ఉన్న ఒక కాలేజీ పేరు మార్చాలని కేంద్ర మంత్రి పూనుకున్నప్పుడు ఆ కాలేజీ పూర్వ విద్యార్థులందరూ ఏక కంఠంతో నిరసించారు పేరు మార్చడానికి వీలు లేదని. ఎందుకంటే సదరు కాలేజీ ఎవరి పేరు మీద ఉందో, ఆ వ్యక్తి తన సేవలతో, ఒడిశా భాషకి ఎనలేని గుర్తింపు, గౌరవం కల్పించి పరిరక్షణకి పాటుపడ్డారని. భాషా రాజకీయాలు కూడా వేడెక్కుతున్నాయి. ఒక భాష మీద ఇంకొక భాష పెత్తనం చెలాయించాలని చూస్తున్నాం. భాష అన్నది కేవలం సమాచార వాహిక మాత్రమే కాదు ఓ జాతి అస్తిత్వం అన్నది మర్చిపోతూ. వివిధ ప్రాంతీయ భాషల పురోగతికి చేస్తున్న ఖర్చుల్లో కూడా వివక్షలు చోటు చేసుకుంటున్నాయి. మాతృభాషల విషయంలో ఐక్యరాజ్యసమితి హెచ్చరికలు (మానసిక పరిణితి, నైతికత, విజ్ఞానవ్యాప్తి మొదలగు అంశాల్లో) పెడచెవిన పెడుతున్నారు.అలాగే సుస్థిర అభివృద్ధిలక్ష్యాన్ని కూడా లెక్క చేయడంలేదు. ప్రపంచీకరణ పురుడు పోసుకున్నది మొదలు అంతా అస్తవ్యస్తమే, అన్నీ అసమానతలే. సరళ జీవితం దారులు కానరావు. భూతాపంతో భూగోళం గందరగోళంగా తయారై మనిషి వినాశనంవైపు మనిషి అడుగులు పడుతున్నాయి. పెద్దన్న రాజ్యంలో త్వరలో జరిగే ఎన్నికలలో అంశాని గమనిస్తే అవస్థ అవగతమవుతుంది. వలసలు, గర్భవిచ్ఛిత్తి, యుద్ధాలు లాంటి అంశాలు తెరపైకి వచ్చాయి. మనిషి మనుగడకే ముప్పు లాంటి అంశాలు ఇవి. వాతావరణ మార్పులు కారణంగా కురిసిన తెలుగు రాష్ట్రాల్లోని అస్తవ్యస్త వర్షాలకి ముంచుకొచ్చిన విపత్తు మన కళ్లముందే ఉంది. తెలంగాణలోని ఏటూరు నాగారం అటవీ ప్రాంతంలోని ఇంచుమించు 300 హెక్టార్లలోని చెట్లు మూకమ్మడిగా కూలిపోయాయి. ఆ సందర్భంలో సర్వే చేపట్టిన సర్వే ఆఫ్ ఇండియా పూర్వ అధికారి వెలిబుచ్చిన సలహా గ్రహించదగ్గది. ఆయన ఏమన్నారంటే వన నష్టం వలన పర్యావరణ అసమతుల్యత ఏర్పడుతుందని, అందుకు దేశవాళి చెట్లని పెంచమని. ఈ అంశం చాలా ముఖ్యమైనది, గమనించదగ్గది. స్థానికత, ప్రాంతీయత, ప్రకృతిలో కూడా భాగమవుతూ మనిషి పురోభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతాయని. బహుభాషల్లో ప్రావీణ్యం కాద నలేం. కానీ ఏక ధృవ సామ్రాజ్యంగా ఆంగ్ల భాషనే ఆరాధిం చడం అన్నది సరికాదు. ఆంగ్లం అక్షయపాత్ర అసలే కాదు. దీనికి సంబంధించి సరిపడా రుజువులున్నాయి. ప్రతీ భాషా దానికి తగ్గ ప్రతిభా ప్రపత్తులతో వర్ధిల్లుతుందని. సమకాలీన ప్రపంచంలో నైతికత లుప్తమై సర్వ అనర్థాలతో కునారిల్లుతున్నది. దీనికి విరుగుడు స్థానికత. వేల సంవత్సరాల నుంచి పోగుబడిన సాంస్కృతిక సంపద, నైతిక సంపద విజ్ఞాన సంపదలకి నెలవైన ఆయా తల్లి భాషలని పరిరక్షించుకోవ డమే. తల్లి పేగు మమకారం పంచాల్సిందే. స్థానిక భాషలకి, స్థానిక జనుల జీవితాలకి అత్యంత ప్రాధాన్యం ఇచ్చినప్పుడు జగమంతా వర్ధిల్లగలదు. శాంతి నెలకొనగలదు. శాంతి లేక సౌఖ్యం లేదన్నారు కదా! ●

## ప్రజావాక్కు



### ప్రాణాలకు భద్రత కల్పించండి

నేడు తినే ఆహారంలో కల్తీ, హోటల్స్‌లో కల్తీ ఆహారం, నాణ్యత లేని వస్తువులతో చేసిన వంటలు, అవి తినే ప్రజలు అనారోగ్యంపాలవుతున్నారు. నగరంలో అనేక హోటల్స్‌లో పాచిన కుళ్లిన ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్నారు. వీటిపై సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలి. అలాగే ఆస్పత్రులలో కూడా ప్రజల ప్రాణాలకు రక్షణ కరవైంది. ఇటీవలి కాలంలో పిల్లల ఆస్పత్రిలో అగ్నిప్రమాదం జరిగింది. అమాయక పసిపిల్లలు ప్రాణాలుకోల్పోయారు. అమెరికా లాంటిదేశాలలో ఇలాంటి సంఘటనలు జరిగితే అక్కడ చాలా తీవ్రమైన కఠినమైన చర్యలు చేపడతారు. మనదేశంలోని నగరాలలో అనేక ఆస్పత్రులు కనీస సదుపాయాలు, ఫైర్ సేఫ్టీ లేకుండా ఇష్టానుసారంగా నడిపిస్తున్నారు. వాటిని ముందే అధికారులు గుర్తించాలి. వెంటనే చర్యలు చేపట్టాలి.

-సి. నారాయణస్వామి సికింద్రాబాద్

### సంక్షేమ హాస్టళ్లను సంస్కరించాలి

నిరుపేద విద్యార్థులకు ఉత్తమవిద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంక్షేమహాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకుల నిర్లక్ష్యం,అధికారుల పర్యవేక్షణలోపంతో సంక్షేమ హాస్టళ్ల సమస్యలకు నిలయాలుగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతి గృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయంగుప్పిట్లోవిద్యార్థులు కాలంవెళ్లదీస్తున్నారు. హాస్టళ్లో అపరిశుభ్ర వాతావరణం, నాసిరకం సామగ్రితో విద్యార్థులు తరచూ ఫుడ్‌పాయిజన్‌కు గురవుతున్నారు. ఇప్పటికైనా భావి పౌరులను తీర్చిదిద్దే సంక్షేమ హాస్టళ్లను చక్కదిద్దాలి.

-ఎ.గొనపయ్య, విశాఖపట్నం

### మోసపోతున్న యువత

విదేశాల్లో ఉద్యోగం, రూ.లక్షల్లో సంపాదన అని చెప్పి నిరుద్యోగ యువతను నమ్మించి విదేశీముఠాలకు విక్రయిస్తున్న సంఘటనలు తరచూగా జరుగుతున్నాయి. అంతేకాకుండా చాలా మంది గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాల పేరుతో విజిటింగ్ వీసాలపై పంపి మోసం చేస్తున్న ఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. అందుకే విదేశాల్లో ఉద్యోగం అంటే ఒకటికి రెండుసార్లు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పద్ధతిగా మాట్లాడం అలవర్చుకోవాలి

ఇతరుల గురించి తేలిగ్గా మాట్లాడటమే అహంకారానికి పరాకాష్ఠ. ఎదుటి వారిని గౌరవించకపోయిన పర్వాలేదు.కాని అపహాస్యం మాత్రం చేయకూడదు. ఎక్కడ అహంకారం ఉంటుందో అక్కడ స్వార్థం తప్పకుండా ఉంటుంది. సమాజంలో మనుషుల మధ్య ఆత్మీయత, అనురాగం, ఆప్యాయత, అనుబంధాలు నిండుగా ఉండాలంటే పరస్పర పలకరింపులు చాలా ముఖ్యం.ఎంత గొప్పవాడైనా ఎంత పెద్దపదవిలో ఉన్నా అహంకారం లేకుండా ఉంటేనే సమాజంలో గుర్తింపు వస్తుంది. అహంకారం వల్ల నష్టాలేకాని, లాభాలు ఉండవని గ్రహించాలి. ఏదిఏమైనా ఒకపద్ధతిగా మాట్లాడటం అలవర్చు కుంటే సమాజంలో మంచి పేరు సంపాదించుకోవచ్చు.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

### భూముల రీసర్వే జరగాలి!

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో గత అయిదు సంవత్సరాలుగా చెరువులు, కుంటలుప్రభుత్వ పెద్దలసహకారంతో ఆక్రమణలకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. కొన్ని చోట్ల వారి సహకారంతో కూడా ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. మరికొన్ని చోట్ల ఇళ్ల స్థలాలకు కూడా కేటాయింపులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. చెరువులు ఆక్రమణలకు గురైతే పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా నీటి వనరులు లేకుండా పోయే ప్రమాదం ఉంది. భూగర్భ జలాలు అడుగంటి తీవ్ర నీటి కొరత ఎదుర్కోవలసిన దుస్థితి దాపురిస్తుంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో చెరువు భూముల సమగ్ర సర్వే చేయించి ఆక్రమణలను తొలగించాలి. అంతేకాకుండా చెరువులకు వర్షపునీరు పారే వాగులు, వంకలను కూడా ఆక్రమణల నుంచి కాపాడాలి.

-జి. రామకృష్ణ, ఏలూరుజిల్లా

### బోగీలను పెంచాలి

నిత్యం దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రయాణికులు రైళ్ల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఉంది. సీట్లు తక్కువగా ఉండటం, స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో ఊపిరాడక చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలున్నాయి. దూరప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేక రైళ్లలో స్లీపర్ క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. స్లీపర్ బోగీలను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నారు.

-బి. రాములు, విజయవాడ

# కొత్త పుంతలు తొక్కుతోన్న సమాచార రంగం

**ముద్దం నరసింహా స్వామి**

ప్రపంచంలో ఎక్కడ ఏ మూల ఏం జరిగినా క్షణాల్లో ఈ భూమ్మీద ఉన్న 800 కోట్ల జనాభాలో 90శాతం మందికి తెలిసిపోతుంది. ఈ డిజిటల్ యుగంలో జనజీవితాలతో పెనవేసుకుపోయిన పాత్రికేయ రంగం పెనుమార్పులకు లోనవుతోంది. మారుతున్న కలానికి తగ్గట్టే సమాచార రంగం కొత్త పుంతలు తొక్కతోంది. ఎదుగుతున్న తరాల ఆసక్తులకు అనుగుణంగా తనను తాను తీర్చిదిద్దుకుంటోంది. ఈ నేపథ్యంలోనే డిజిటల్ మీడియా ఆవిర్భవించి జన జీవితాల్లో ఒకటిగా నిలిచింది. ఈ కొత్తమీడియా తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రజలకు చురుకుగా, వేగంగా సమాచారాన్ని చేరవేస్తోంది. ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ మీడియా ప్రభావం అనూహ్యంగా పెరిగింది. సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా అభివృద్ధి చెందడంతో సమాచార ప్రసారం వేగవంతం, విస్తృతం అవుతోంది. ఆన్‌లైన్ మీడియా ద్వారా సమాచారాన్ని ఎక్కడి నుండైనా సులభంగా పొందవచ్చు. వార్తలు, విశ్లేషణల, ప్రత్యేక కథనాలు స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, లేదా టాబ్లెట్‌లో కొన్ని నిమిషాల్లోనే అందుబాటులోకి వస్తాయి. ఈ సౌలభ్యం సమాజానికి సమయాన్ని ఆదా చేస్తుంది. అనేక అంశాలపై అవగాహన పెంచుతుంది. ఆన్‌లైన్ మీడియా వేగవంతంగా సమాచారాన్ని వ్యాప్తి చేస్తుంది. ప్రత్యక్ష ప్రసారాలు,తాజావార్తల అప్‌డేట్‌లు, బ్రేకింగ్ న్యూస్ కేవలం కొన్ని క్షణాల్లోనే ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు చేరవచ్చు. ఈవేగం సమాజానికి ముఖ్యమైన వార్తలను త్వరగా తెలుసుకోవడంలో సహాయపడుతుంది. ఆన్‌లైన్ మీడియా వేదికలు అనేక రకాలైన సమాచారం అందిస్తాయి. రాజకీయాలు,ఆర్థికవ్యవస్థ, సాంకేతిక విజ్ఞానం, క్రీడలు, సినిమా, ఆరోగ్యం వంటి విభాగాలపై విస్తృత సమాచారం పొందవచ్చు. వినియోగదారులు తమకు కావాల్సిన సమాచారం కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌లు లేదా యాప్‌లను అనుసరించవచ్చు. సమాజంలోని సమస్యలు, ఆందోళనలు, ఇతర ముఖ్యమైన అంశాలపై ఆన్‌లైన్ మీడియా ముఖ్యపాత్ర పోషిస్తుంది. సామాజిక అన్యాయం, ఆరోగ్య సమస్యలు, విద్య, పర్యావరణ అంశాలపై చర్చలకు ఇది వేదికగా ఉంటుంది. ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరచేందుకు ఇది ఒక అద్భుతమైన వేదికను అందిస్తుంది. ఆన్‌లైన్ మీడియా పత్రికలు, ముద్రిత పత్రికల అవసరాన్ని తగ్గిస్తుంది. తద్వారా కాగితాలను ఆదా చేస్తుంది. దీనివల్ల పర్యావర



ణానికి రక్షణ కలుగుతుంది. వృక్ష సంపదను కాపాడవచ్చు. ముద్రణ, పంపిణీ వంటి ప్రక్రియల తగ్గింపుతో ఖర్చులు తగ్గడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుంది. ఆన్‌లైన్ మీడియా వినియోగదారుల రుచులు, అభిరుచులకు అనుగుణంగా కంటెంట్ అందిస్తుంది. ప్రతి వ్యక్తి తనకు కావాల్సిన సమాచారం, కంటెంట్‌ను సులభంగా అనుసరించవచ్చు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు వినియోగదారుల అభిరుచులను గుర్తించి, వారికి ప్రత్యేకమైన వార్తలు, కథనాలు అందించడం వల్ల అనుభవం మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఆన్‌లైన్ మీడియా ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ఉన్న ప్రజలకు సమాచారాన్ని చేరవేయవచ్చు. భౌగోళిక పరిమితులు లేకుండా ప్రతి ఒక్కరు వార్తలను, విశ్లేషణలను సులభంగా చూడవచ్చు. ఈ కారణంగా అంతర్జాతీయ సంఘటనలు కూడా క్షణాల్లో ప్రపంచవ్యాప్తంగా ప్రసారం అవుతాయి. ఆన్‌లైన్ మీడియా వేదికలు, వ్యాపారాలు, మార్కెటింగ్ అవకాశాలను విస్తృతం చేస్తాయి. న్యూస్ వెబ్‌సైట్‌లు, యూప్‌లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సమాజంలో ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. వ్యాపారాలు తమ ఉత్పత్తులను ప్రజలకు చేరవేయడానికి ఆన్‌లైన్ మీడియా వేదికలను సద్వినియోగం చేసుకుంటున్నాయి. ప్రజాస్వామ్యంలో ఆన్‌లైన్ మీడియా వేదికగా సార్వజనిక చర్చలు సజీవంగా జరుగుతున్నాయి. సామాజిక, రాజకీయ అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి ఈ వేదికలు ముఖ్యమైనవి. ఈ చర్చలు సమాజంలో మార్పులకు కారణమవుతాయి. ఇక్కడ కావాల్సింది ఆన్‌లైన్ మీడియా సంస్థలు స్వీయ నియంత్రణ పాటించడం ముఖ్యం. ఆన్‌లైన్ మాధ్యమాలు నేటి సమాజానికి ఓ అద్భుతమైన వేదికలు. సమాచారాన్ని వేగవంతంగా, సమర్థవంతంగా అందించడంలోదీని పాత్ర చాలా కీలకం. ప్రజలకు స్వేచ్ఛావేదికగా, ఆలోచనలను ప్రోత్సహిస్తూ, సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ, ఆన్‌లైన్ మీడియా మన జీవితాల్లో అసాధారణమైన ప్రాముఖ్యత సంతరించుకుంటుంది. తెలుగు రాష్ట్రాల్లో డిజిటల్ మీడియా జర్నలిస్టులు ఎప్పటికప్పుడు వెబ్‌పోర్టల్, మొబైల్ యాప్, న్యూస్ లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఎప్పటికప్పుడు న్యూస్ వీడియోలు, టెక్స్ట్ న్యూస్, ఫోటోన్యూస్, లైవ్ కవరేజీ చేస్తున్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా తరువాత కొత్త మాధ్యమంగా ఆవిర్భవించి ఆన్‌లైన్ ద్వారా ప్రతిక్షణం ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తున్న డిజిటల్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వాలి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

MN 5 PAGE-VIJ:MN 5 PAGE-VIJ 01/01/01 9:52 AM Page 1



# విజయవాడ వార్త

# అందమైన విజయవాడ కోసం వాల్ పెయింటింగ్స్ : ఎమ్మెల్యే గద్దె

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** విజయవాడ అందాలను మరింత పెంచేందుకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా నగరంలో ఉన్న ముఖ్యమైన ప్రదేశాలలో వాల్ పెయింటింగ్స్‌ను నిర్వహిస్తున్నట్లు తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తెలిపారు. మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం కామినేని నగర్,డొంకరోడ్డు లోని గోడలపై అందమైన పెయింటింగ్స్ వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్ పాల్గొని గోడలపై అందమైన పెయింటింగ్స్‌ను వేసి స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో



ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ అందాలను మరింత పెంచడానికి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో విజయవాడ కార్పొరేషన్ ఎంతో కృషి చేస్తుందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో విజయవాడను అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్క కార్యక్రమంలో తాము ముందడుగు వేస్తున్నామని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజుల వ్యవధిలోనే చేపట్టిన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు,అబివృద్ధి కార్యక్రమాలు ప్రజాదరణ పొందాయన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,విజయవాడ నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా స్లం ట్రాన్స్‌ఫర్మేషన్ చేస్తున్నామన్నారు. నగర పరిధిలో ఉన్న మురికివాడల్లో అందమైన వాల్ పెయింటింగ్స్ ద్వారా ఒక అందమైన మార్పును తీసుకువస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మినేని ప్రసాద్,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాస్,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**పెనమలూరు సెప్టెంబరు27 ప్రభాతవార్త :** అన్నిశాఖలలో మెరిట్‌విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకొని ఉన్నతశిఖరాలధిరోహించాలని సిద్దార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు అన్నారు.వెలగపూడిరామకృష్ణ సిద్దార్థ ఇంజనీరింగు కళాశాల డీమ్డ్ టు బీ యూనివర్సిటీ లో శుక్రవారం మెరిట్‌విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేసారు.ఈయన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులు అన్నిరంగాలలోనూ కష్టపడాలని,సానుకూలమైన ధృక్పథంతో వ్యవహరించాలని కోరారు. సిద్దార్థ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ కోర్సులలో



విద్యార్ధుల ప్రతిభ ఆధారంగా 485మంది అర్హులైన విద్యార్ధులకు రూ.1,50,90,000 కోటియాభై లక్షల తొంభైవేల రూపాయల విలువైన స్కాలర్‌షిప్‌లు నేరుగా విద్యార్థుల ఖాతాలో జమచేసారు.స్కాలర్‌షిప్‌లతో ఉన్నత విజయాలను సాధించి భవిష్యత్‌తరాలకు ప్రేరణగా విద్యార్ధులకు మాదిరిగా ఉండాలన్నారు.ఈ పంపిణీలో వైస్‌ఛాన్స్‌లర్ పి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ ఏ.వి.రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్ అధ్యాపకబృందం,విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ఎంఎస్ ధోని సిగ్నేచర్ కలెక్షన్‌ను ప్రవేశపెట్టిన మెన్ ఆఫ్ ప్లాటీనం

విజయవాడ, సెప్టెంబర్ 27, ప్రభాత'వార్త' : ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా మెన్ ఆఫ్ ప్లాటీనం ఎంఎస్ ధోని సిగ్నేచర్ కలెక్షన్‌ను ఆవిష్కరించినట్లు సంస్థ ఎండి వైశాలీ బెనర్జీ ప్రకటించారు. ఇది క్రికెట్ లెజండ్ ఎంఎస్‌ధోని తోకలిసి స్పూర్తిదాయకమైన విలువలను చిరస్థాయిగా నిలిచే సందర్భమని, శాశ్వత విజయానికి చిహ్నంగా మరింతగా స్థాయిని పెంచుతామన్నారు.

# రక్తహీనతను ముందుగా గుర్తించాలి

**విజయవాడ, సెప్టెంబర్ 27, ప్రభాత'వార్త' :** రక్తహీనతను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యమని ప్రోక్టర్, గాంబల్ హెల్త్ లిమిటెడ్ ఎండి మిలింద్‌థాట్టే తెలిపారు. రక్తహీనతపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. ఐరన్‌డెఫిషియన్సీ అనీమియా ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి పిఅండ్‌జి హెల్త్ ఇండియా భారతదేశంలోని ప్రముఖ హెల్త్‌కేర్ అసోసియేషన్లలో ఒకటైన ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్ ఫెడరేషన్‌తో కలిసి 12 కా నారా అనే కొత్త ప్రచారం ప్రారంభించామన్నారు. తాజా సర్వే ప్రకారం దేశంలో 57శాతం మహిళలు రక్తహీనతతో బారినపడ్డారని, కేసు తీవ్రమయ్యే వరకు గుర్తించబడవన్నారు. రక్తహీనతను ముందుగా గుర్తించడం విద్యను లక్ష్యంగా చేసుకుందన్నారు.

# పంట రక్షణ కోసం హలో గోద్రేజ్ హెల్ప్‌లైన్

విజయవాడ, సెప్టెంబర్ 27, ప్రభాత'వార్త' : హలో గోద్రేజ్ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించినట్లు ఆహార, వ్యవసాయ వ్యాపార సంస్థ గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ప్రతినిధులు ప్రకటించారు. పంటరక్షణకు ఫోన్‌కాల్ ద్వారా నిపుణుల సలహాలనందించడానికి బహుబాషా వ్యవసాయ హెల్ప్‌లైన్ ఉపయోగపడుతుందన్నారు. హిందీ, మరాఠా,కన్నడ, తెలుగు, తమిళం, బెంగాలి, పంజాబీ, ఇంగ్లీష్ సహా 8 ప్రాంతీయ బాషల్లో అందిస్తున్నామని, రైతు ఉత్పాదకను పెంచడం తమ లక్ష్యమన్నారు.

# ఐడిబిఐ సుగమ్ రిన్ భూల్తాన్ యోజన ప్రారంభం

**విజయవాడ, సెప్టెంబర్ 27, ప్రభాత'వార్త' :** సుగమ్ రిన్ భూల్తాన్ యోజన ప్రత్యేక కార్యక్రమాన్ని తాము ప్రారంభిస్తున్నట్లు ఐడిబిఐ బ్యాంక్ ప్రతినిధులు ప్రకటించారు. మార్చి 31, 2021 వరకు రిటైల్ నికర నిరర్ధక ఆస్తులను ఒన్‌టైం సెటిల్మెంట్ ద్వారా రికవరి ప్రయత్నాలను పెంచేందుకు, రుణగ్రహీత ప్రిన్సిపల్ రు.0.10 కోట్లకన్నా ఎక్కువ రు.10కోట్ల వరకు అర్హత ప్రమాణాలకు లోబడి వుంటుందన్నారు. కష్టాల్లో వున్న రుణగ్రహీతలకు పునరుద్దరించబడిన అవకాశాన్ని అందించేందుకు చట్టపరమైన చిక్కులను నివారించేందుకు, వారి బకాయిలను తీర్చేందుకు సిద్ధంగా వున్న నిబంధనలకు అనుగుణంగా ఈ పథకం సహకారాన్ని అందిస్తుందన్నారు. పథకానికి సంబంధించిన సమాచారం వెబ్‌సైట్లో వుందన్నారు.

# కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖతో అమేజాన్ ఇండియా అవగాహన ఒప్పందం

**విజయవాడ, సెప్టెంబర్ 27, ప్రభాత'వార్త' :** కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖతో ఒప్పందం చేసుకున్నట్లు అమేజాన్ ఇండియా ప్రతినిధులు ప్రకటించారు. తన స్టాఫింగ్ ఏజెన్సీలు అందుబాటులో వున్న ఉద్యోగావకాశాలను పోస్ట్ చేసేందుకు మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్సీఎస్) పోర్టల్‌ను వినియోగించేందుకునేందుకు ఒప్పంద పత్రంపై సంతకం చేశామన్నారు. నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ నుండి అందుబాటులో వున్న ఉద్యోగాలు, సోర్స్ వివరాలను అభ్యర్ధులకు తెలిపేందుకు అమేజాన్ ఇండియా, స్టాఫింగ్ ఏజెన్సీలకు ఈ ఒప్పందం సహాయపడుతుందన్నారు.

# ఒప్పో నుండి రెనో 12 ప్రో మనీష్ మల్హోత్రా లిమిటెడ్ ఎడిషన్

**విజయవాడ, సెప్టెంబర్ 27, ప్రభాత'వార్త' :** పండుగ సీజన్లో రెనో 12 ప్రో మనీష్ మల్హోత్రా ఎడిషన్‌ను విడుదల చేసినట్లు ఒప్పో ఇండియా ప్రతినిధులు ప్రకటించారు. మనీష్ మల్హోత్రా ఐకానిక్ వరల్డ్ కలెక్షన్ నుండి ప్రేరణ పొందిన ఈ ప్రత్యేక ఎడిషన్, భారతదేశపు శక్తివంతమైన సంస్కృతిని,సంప్రదాయాలను ఆచరించేందుకు సరైన స్మార్ట్‌ఫోన్, సొగసైన బ్లాక్ బ్యాక్‌డ్రాప్‌లో క్లిష్టమైన గోల్డ్ ఫిలిగ్రీ, పూల ఎంబ్రాయిడరీతో భారతీయ డిజైన్ వారసత్వ సంపదను ప్రతిబింభిస్తుందన్నారు.

# భారతదేశంలో కల్లినన్ సిరీస్

**విజయవాడ, సెప్టెంబర్ 27, ప్రభాత'వార్త' :** రోల్స్‌రాయిస్ మోటార్ కార్స్ కల్గినన్ సిరీస్ భారతదేశంలో అందుబాటులోకి తెచ్చినట్లు రోల్స్ రాయిస్ మోటార్ కార్స్ ఆసియా ఫసిఫిక్ రీజినల్ డైరెక్టర్ ఐరీన్ నిక్కిన్ ప్రకటించారు. ఆసియా ఫసిఫిక్ ప్రాంతంలో రోల్స్ రాయిల్ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. 2018లో మొదటిసారిగా రోడ్డుమీదకు వచ్చినప్పటినుండి ఈ అద్భుతమైన మోటారుకారు యువ, విబిన్న క్లైంట్లను ఆకర్షించిందన్నారు. నేడు మార్క్యూ యొక్క ఫోర్ట్‌ఫోలియోలో ఎక్కువగా అభ్యర్తించిన రోల్స్‌రాయిస్ గా కల్గినన్ నిలిచిందన్నారు. కొత్త సాంకేతికత, కొత్త మెటీరియల్స్, ఆధునిక డిజైన్‌నవీకరణ, బెస్పోక్ ద్వారా స్వీయ వ్యక్తీకరణ కోసం వినూత్న అవకాశాలను అనుసంధానిస్తుందన్నారు.

# బల్లకట్టుకు వేలం

నందిగామ సెప్టెంబరు 27 ప్రభాతవార్త: కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ ఆదీనములోని రేపు చందర్లపాడు మండలం రామన్నపేట ఫెర్రీ నుండి గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం పుట్లగూడెం ఫెర్రీ వరకు కృష్ణానది పై బల్లకట్టు తిప్పుకొనుటకు 2024-25 సంవత్సరమునకు గాను గతములో వాయిదా పడిన బహిరంగ వేలమును తిరిగి ది.03-10-2024 మధ్యాహ్నం గం.3:00 లకు జిల్లా ప్రజా పరిషత్ కృష్ణా మచిలీపట్నం కార్యాలయము నందు నిర్వహించబడునని తెలియపరచడమైనది. ఇతర వివరములకు/ షరతులకు కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందలి ఎమ్ సెక్షన్‌మరియు చందర్లపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయపు పనివేళలందు సంప్రదించి తెలుసుకొనగలరు.

# సిసి కెమేరాలను ఏర్పాటు చేయండి : సిపి రాజశేఖరబాబు

## -కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించిన సిపి

విజయవాడ క్రైం,సెప్టెంబరు 27,ప్రభాతవార్త: శరన్నవరాత్రులలో భాగంగా అన్ని ముఖ్య ప్రదేశాలను కవర్ చేసే విధంగా సిసి కెమేరాలను ఏర్పాటు చేసి వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని,ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆయన తూర్పు జోన్ డిసిపి గౌతమి పాలి,ఏబిటిఎస్ ఉదయరాణి,సిఎఆర్ అధికారులతో కలిసి ఏ ఆర్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి,అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అంతరాయం కలుగకుండా ఉండేందుకు వారికి తగు



సమాచారం అందించేందుకు అనువుగా ముఖ్య ప్రదేశాల్లో మైక్ అనౌన్స్‌మెంట్‌లు చేసే విధంగా,రద్దీ ఎక్కువగతా ఉన్న సమయంలో ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు తగు సూచనలు అందించేందుకు బెల్ హెల్లర్‌లు,అవసరమైన ప్రదేశాలలో ఉపయోగించడానికి డ్రాగన్ లైట్స్‌లు,రద్దీని క్రమబద్ధీకరించడానికి ఉపయోగించే రోప్‌లను పరిశీలించి వాటిని ఉపయోగించే విషయంలో అధికారులకు పలు సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో సిఎస్‌డబ్ల్యు డిసిపి ఏబిటిఎస్ ఉదయరాణి, ఎసిపిలు,సిఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నాయకుల్లా కాదు సేవకుల్లా పనిచేస్తున్నాం: శ్రీరామ్ తాతయ్య

**వత్సవాయి సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు నాయుడు పాలన కొనసాగుతుంది అని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. నాయకుల్లా కాదు సేవకుల్లా పని చేస్తున్నామని అందుకే ఇది మంచి ప్రభుత్వం అని వత్సవాయి మండలం కంభంపాడు గ్రామంలో ఇది మంచి



ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీరామ్ తాతయ్య తెలిపారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఎమ్మెల్యే తాతయ్య ఇంటింటికి తిరుగుతూ 100 రోజుల పాలన గురించి ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అందించనున్న పథకాలను వివరించారు. ప్లాంట్ ఫర్ వెదర్ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మొక్కను నాటారు. గ్రామంలో సిసి రోడ్డు డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజా సంక్షేమమే పెద్దపీటగా గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తామన్నారు. ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని మీరంతా ఆశీర్వదించాలని కోరారు. 100రోజుల పాలనలో 100కు పైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం మన మంచి ప్రభుత్వం అని అన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతుందని తెలిపారు. వృద్దులకు అవ్వతాతలకు పించన్లు ఒకేసారి రూ.1000 ెంచి రూ.4వేలు ఇవ్వడం ఒకటైతే మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000 లు చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. దివ్యాంగులకు పెన్షన్ రూ.6000కు పెంచడం జరిగిందన్నారు. ప్రజల ఆస్తులను బక్షించే ల్యాండన టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం నిరుద్యోగులకు మెగా డీఎస్సీను ప్రకటించడం పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్‌లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకం చేపడుతున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ అన్ని పథకాలు త్వరలో అమలు చేయడం జరుగుతుందని ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ సబ్ రిజిస్టర్‌గా దుర్గారాణి



**నందిగామ సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** నందిగామ సబ్ రిజస్టర్‌గా దుర్గారాణి స్థానిక రిజిస్టర్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భ:గా సిబ్బంది ఆమెను సన్మానించడం జరిగినది.

# నందిగామ తాలూకా కో ఆప్షన్ అధ్యక్షులుగా షేక్ బాసు, కార్యదర్శిగా ఎం సాయిరాం ఏకగ్రీవ ఎన్నిక

**నందిగామ సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** ఎన్జీవో కో ఆప్షన్ తాలుకా అసోసియేషన్ ఎన్నికలను శనివారం నిర్వహించినట్లు ఏపీ ఎన్జీవో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ ఒక ప్రకటన ద్వారా



తెలియజేశారు. ఈనాటి సంఘ ఎన్నికల్లో ఆయన మాట్లాడుతూ ఏపీఎన్జీవో నందిగామ తాలూకా సంఘం లో కో ఆప్షన్ జరిగిన ఎన్నికలో సదరు ఎన్నికలో ఏపీఎన్జీవో సంఘం నందిగామ తాలూకా ప్రెసిడెంట్‌గా ఎస్‌కె బషు కార్యదర్శిగా యం సాయిరామ్ కోశాధికారిగా ఎమ్‌డి. అబ్దుల్లా షరీఫ్ ఉపాధ్యక్షుడు-1 గా శ్రీ కె.నవీన్ ఉపాధ్యక్షులు -2 గా సురేష్ జాయింట్ సెక్రటరీ గా మణి బాబు ని ఎన్నుకోవడం జరిగింది. సదరు కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ విద్యాసాగర్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి హాజరు అయ్యి నూతన కార్యవర్గం కు శుభాకాంక్షలు తెలిపి అందరూ కష్టపడి పని చేయాలని ఉద్యోగ సమస్యలు పరిష్కారం చేసే విషయంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి అని తెలిపియున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదా కలిగిన పలు శాఖ లో ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిఎంసీ అదనపు కమీషనర్‌గా చల్లా ఓబులేసు



**గుంటూరు నగరపాలక సంస్థ,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమీషనర్‌గా శుక్రవారం భాద్యతలు తీసుకున్న చల్లా ఓబులేసు.ఇటీవల జరిగిన బదిలీల్లో అదనపు కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న రాజ్యలక్ష్మి బదిలీ కాగా ఓబులేసు ని అదనపు కమీషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మాజీ మంత్రి మోపిదేవి నిర్ణయంపై ఉత్కంఠత

**చెరుకుపల్లి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైకాపా నుంచి కూటమిలోకి చేరికలు ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠను రేపుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని బడా వైకాపా నాయకులు బాలినేని, ఉదయభాను, కిలారి రోశయ్య వంటి నాయకులు జనసేనలో చేరగా వైఎస్సార్‌కు అత్యంత సన్నిహితునిగా ఉన్న మోపిదేవి వెంకటరమణారావు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు గత కొంతకాలంగా వినవస్తుండటంతో రేపల్లె నియోజకవర్గంలో మోపిదేవి నిర్ణయంపై అటు వైకాపా శ్రేణుల్లో ఇటు కూటమి శ్రేణుల్లో సైతం ఆసక్తి నెలకొంది. ఇందులో భాగంగా నేడు శనివారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో వైకాపా శ్రేణులు, మోపిదేవి అభిమానులతో సమావేశం ఏర్పాటు ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఇప్పటికే మోపిదేవి తెదెపాలోకి జేరటం ఖాయమైనట్లుగా ప్రచారం నడుస్తుండగా ఎప్పుడు చేరతారా అనే తేదీ పట్ల ఆయా పార్టీల శ్రేణుల్లో ఉత్కంఠకు దారితీస్తున్నది. మోపిదేవి పార్టీ మారటం పట్ల వైకాపా శ్రేణులు చాలామటుకు ఆసక్తిని కనబరుస్తున్నట్లు ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. అయితే మోపిదేవి చేరిక అనంతరం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ శ్రేణుల్లో సైతం రకరకాల భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వైకాపా, కూటమి శ్రేణులు మొన్నటిదాకా విభేదాలు బాహాటంగా వ్యక్తమవుతూనే ఉన్న తరుణంలో భవిష్యత్‌లో ఇరు పార్టీల కార్యకర్తలు సమన్వయంగా ఏ విధంగా ముందుకు వెళతారా అని ఆసక్తిని రేకెత్తిస్తున్నది. శనివారం మోపిదేవి నిర్వహించే పార్టీ అభిమానుల సమీక్షా సమావేశం ఒక స్పష్టతనిస్తున్నదనటంలో ఏ మాత్రం సందేహం లేదు .

# జగ్గయ్యపేట వైకాపా ఇన్‌ఛార్జిగా తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జిగా తన్నీరు నాగేశ్వరరావును నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం తెలిసింది. శుక్రవారం రాత్రి ఈమేరకు మౌఖికంగా నాగేశ్వరరావు పేరును పార్టీ అధ్యక్షులు ప్రకటించినట్లు పార్టీ నాయకుల ద్వారా తెలిసింది. మున్సిపల్ కౌన్సిలర్‌గా రెండుసార్లు, మున్సిపల్ చైర్మన్‌గా, కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా ఆయన పనిచేశారు. సుధీర్ఘకాలం మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అనుచరునిగా ఆయన ఉన్నారు. ఉదయభాను జనసేన పార్టీలో చేరగా నాగేశ్వరరావు మాత్రం వైఎస్ఆర్‌సిపిలోనే కొనసాగుతున్నారు. ఖాళీ అయిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఇన్‌ఛార్జి స్థానానికి నాగేశ్వరరావుతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి చిన్నా, మాజీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మల పేర్లను వైఎస్ఆర్‌సిపి పరిశీలనలోకి తీసుకున్నట్లు వినికిడి. అయితే తన్నీరు నాగేశ్వరరావును ప్రభాతవార్త సంప్రదించగా



తన పేరును నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా మౌఖికంగా ప్రకటించారని పత్రం జారీ చేయాల్సివుందని (ఈ వార్త ప్రచురించే సమయం వరకు) ఆయన తెలిపారు. కమ్మసామాజిక వర్గానికి చెందిన వారే ఈస్థానానికి ఆసక్తిచూపిన వారిలో ఉండగా నాగేశ్వరరావుకే అధిష్టానం మొగ్గుచూపినట్లు ప్రచారం జరుగుతోంది.

# పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును వినియోగించుకుని పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదిగి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని మున్సిపల్ చైర్మన్



రంగాపురం రాఘవేంద్ర అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సెంటర్ వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన మెప్మా మహిళా అర్బన్ మార్కెట్ ప్రదర్శనను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం సున్నా వడ్డీకే రుణాలు అందిస్తుందన్నారు. వ్యాపార రంగాన్ని విస్తృతం చేసుకోవాలని, ఆర్థిక స్వాలంబన సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, పి సైదేశ్వరరావు, వెంకట్, టిడిపి నేత మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు కంచికచర్ల వీరులపాడు మండలాల రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ చేయూత

**నందిగామ సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల వీరులపాడు మండలాల రిటైర్డ్ ఎంప్లాయిస్ సేకరించిన మొత్తాన్ని శుక్రవారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అందజేశరు .ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ వరదబాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేశారన్నారు. వారు సేకరించిన మొత్తంర ఊ.11,116 రూపాయలు ముఖ్యమంత్రి



సహాయనిధికి చెక్ రూపములో అందజేశారు. అపార అనుభవం, సామాజిక దృక్పథం కలిగిన రిటైర్డ్ ఎంప్లాయిస్‌ను ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య అభినందించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ విపత్తు సమయంలో ఏడుపదుల వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించిన చొరవ , సమయస్ఫూర్తి అద్భుతమని ప్రశంసించారు. కలెక్టరేట్‌లో 9 రోజులపాటు బస్సులోనే ఉంటూ అధికారులను చంద్రబాబు పరుగులు పెట్టించారని అన్నారు. వరదలో చిక్కుకుపోయిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపన్నహస్తం అందించారని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పాలన దక్షత వరద బాధితులను విపత్తు నుంచి గట్టెక్కించిందని చెప్పారు. దేశంలో ఏ నాయకుడు చంద్రబాబు మాదిరిగా విపత్తుల సమయంలో ఇలా స్పందించి దాఖలాలు లేవని తంగిరాల సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

SITUATION VACANT

★ రాయ్‌పూర్ (ఛత్తీస్‌ఘడ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు వెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాలు పట్టి. "సంప్రదించండి : 9425203443"

(Ro.No.25203)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# గుండ్లకమ్మ బ్రిడ్జి నిర్మాణంకు శంకుస్థాపన

**వినుకొండ,సెప్టెంబర్27,ప్రభాతవార్త:** మండలంలోని అందుగుల కొత్తపాలెం వద్ద గుండ్లకమ్మ నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నర్సరావుపేట ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపి కృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 700 కిలోమీటర్లు రోడ్లు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. వినుకొండ నియోజకవర్గ పరిధిలో 100 కిలోమీటర్లకు పైగా రోడ్ల నిర్మాణానికి అంచనాలు వేయడం జరిగిందన్నారు. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులతో పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. వినుకొండ-గుంటూరు నేషనల్ హైవే విస్తరిస్తుందని త్వరలో పనులు ప్రారంభించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేరొన్నారు. ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ పీఎంఈజీఎస్ పథకం ద్వారా రూ. 15.83 కోట్లుతో అందుగుల కొత్తపాలెం, నాగిరెడ్డిపల్లి మధ్య గుండ్లకమ్మపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే పువ్వాడ, గోకనకొండ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని పేర్కొన్నారు. వీటితోపాటు చెక్‌డ్యాం



నిర్మాణాలు చేపట్టి రైతులకు, ప్రజలకు సాగు, తాగునీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిరా ్మణాలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మంచి పాలన అందించడమే ల క్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపి కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. బ్రిడ్జి నిర్మాణాలు, చెక్‌డ్యాంల నిర్మాణాలు పూర్తి చేయడం ద్వారా ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాసరావు, జడ్పిటిసి జడ్డారామయ్య సుబ్బులు, టిడిపి నాయకులు వి. పేరయ్య, ఎం. సుబ్బారావు, జి. ఆంజనేయులు, మాదినేని ఆంజనేయులు, గంగినేని బాబు, బీజేపీ నాయకులు, పంచాయితీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల ఉత్పత్తి నియంత్రణలో ప్రజలు భాగస్వామ్యం అవసరం

### - సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి

**తెనాలి, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త) :** లార్వా దశలోనే దోమల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం ఇంటింటి అవగాహన ర్యాలీ నిర్వహించారు. నాజరుపేట జంపని కాల్వ ప్రాంతం నందు దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధులపై ఇంటిలోపల ఉండే గృహోపకరణాలైన ఫ్రిజ్ వెనుక భాగమును, కూలర్ల నందు వాడని రబ్బురోలు, పనికిరాని ప్లాస్టిక్ సామాన్లు, ట్రైర్లు, కొబ్బరి బొండాలు మూతలు లేని ఓవర్ హెడ్ ట్యాంకులు, నీళ్ళు ఇంకని పూల కుండీలు తదితర నీటి నిల్వలను ప్రతి వారమునకు కనీసము ఒకసారి తప్పక తొలగించాలని ప్రజలు దోమతెరలు వాడాలని, పూర్తి వస్త్రధారణ, దోమ తెరలయొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది. ఇంటింటికి తిరిగి దోమ లార్వాలు పెరుగుటకు అవకాశం ఉన్న మూలాలను పరిశీలించి తొలగించ డం జరిగింది. ఇంటింటికి దోమ యొక్క లార్వాలను చూపిస్తూ వాటిపై అవగాహన కల్పించారు. దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధులపై అవగాహన కలుగజేయు కరపత్రములను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య




అవగాహన కార్యక్రమాన్ని సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. దోమల ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్త వహించాలని, చిన్న దోమ పెను ప్రమాదమని దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు అవలంభించ వలసిన చర్యల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. దోమలు నీటి నిల్వలలో గుడ్లను పెట్టి వాటి సంతతిని అభివృద్ది చేసుకుంటుందని, విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఫైలేరియా సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సూపర్‌వైజర్ దీపాల శ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు, తిరువీధుల రామప్రసాద్, మునిసిపల్ శానిటరీ సెక్రటరీ లక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్స్ షేక్ రషీద్, మున్నంగి రత్నాకరరావు, షేక్ బాషీద్, సచివాలయ ఆరోగ్య కార్యదర్శి జయంతి, ఆషా కార్యకర్త షేక్ సంధ్య, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవ దహన సంస్కార సేవలో శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి

**తెనాలి, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో ఉన్నటువంటి కే.విజయ్‌కుమార్ మృతదేహానికి శ్రీశివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి నిర్వహణలో శుక్రవారం అంతిమ సంస్కార సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్థ అధ్యక్షులు కుర్రా శ్రీను మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం కొత్త వంతెనపై స్పృహ కోల్పోయిన కే.విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులకు దూరంగా ఒంటరిగా జీవిస్తున్న నేపథ్యంలో డిఎస్పీ బి.జనార్ధనరావు సూచనల మేరకు స్పృహ కోల్పోయిన విజయ్‌కుమార్‌ను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో తుదిశ్వాస విడిచారు. అప్పటి నుండి మార్చురీలో



ఉన్న విజయ్‌కుమార్ మృతదేహం కొరకు ఎవరు రాకపోవడంతో త్రీటౌన్ పోలీసులు 26వ వార్డు కౌన్సిలర్ షేక్ నూర్ ఇస్మాయిల్ శ్రీ శివలింగేశ్వర భక్త బృంద సేవా సమితి సభ్యులను అంత్యక్రియలు నిమిత్తం సంప్రదించడంతో కుర్రా శ్రీను ఆధ్వర్యంలో స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని మహాప్రస్థానంలో అనాధ విజయ్‌కుమార్ సభ, దహన సంస్కార కార్యక్రమాలను నిర్వహించారు. గత ఏడు సంవత్సరాలుగా తెనాలిలో శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి ప్రతిరోజు అన్నదాన సేవలతో పాటుగా అనాధలైన వారి శవ దహన సంస్కార కార్యక్రమాలను గుంటూరుకు చెందిన జ్ఞాన ప్రసన్న స్వామి వారి ఆశీస్సులతో నిర్వహిస్తున్నట్లు కుర్రా శ్రీను తెలిపారు. దహన సంస్కార కార్యక్రమంలో పోతురాజు తదితర సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఎంపీడీఓ విజయలక్ష్మీ

**కొల్లిపర,సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఎంపీడీఓ విజయలక్ష్మీ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని వల్లభాపురంలో అధికారులు..సచివాలయ సిబ్బంది




స్వచ్ఛతహే సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ స్వచ్ఛత భారత్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.ఆయా కార్యక్రమాలలో వివిధ శాఖాధికారులు,పంచాయతీ కార్యదర్శి,సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### - రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్ టీమ్ మెంబర్ లక్ష్మణ్‌నందన్

**కొల్లిపర,సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని గుంటూరు రైల్వే చైల్డ్



హెల్ప్ లైన్ టీమ్ మెంబర్ లక్ష్మణ్‌నందన్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని తూములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్,ఐసీడీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో బాలహక్కులు,చైల్డ్ టోల్ ఫ్రీ నెంబరుపై అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు.ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతూ బాలికలు మొబైల్ గేమ్స్‌కు బానిస కావద్దని,చదువుపై శ్రద్ద చూపిస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చున్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయరత్న,గ్రామ మహిళా పోలీసు లక్ష్మి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో ఇది మంచి ప్రభుత్వం

### -పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే.....ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పేదలకు ఆసరాగా, బాసటగా నిలుస్తుందని, అందుకే ఇది మంచి ప్రభుత్వమని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని 24వ వార్డు, 14వ సచివాలయం పరిధిలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే...కార్యక్రమం తీసేయిస్తున్నట్లు చెప్పారు. కొంతమంది తమ స్థలాల్లో పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలు పెరుగుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని, అలాంటి వారికి మునిసిపల్ అధికారులు త్వరలో నోటీసులు ఇచ్చి తొలగించే విధంగా చేస్తారన్నారు. అప్పటికీ స్పందించకపోతే మునిసిపాలిటీ తరపున తొలగించి అందుకు సంబంధించిన ఖర్చును సంబంధిత



జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. రానున్న రోజుల్లో పట్టణాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దాలన్నదే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కూడా పట్టణాన్ని చక్కగా తీర్చిదిద్దాలని, అవసరమైన నిధులు తెద్దామని చెప్పారన్నారు. అందులో భాగంగానే పట్టణంలో మంచినీటి పైపు లైన్ల నిర్మాణానికి, నాణ్యమైన తాగునీటిని అందించేందుకు ఇటీవల నిధులను మంజూరు చేయించారన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కారాలను చూపుతున్నామన్నారు. ఇప్పటికే పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధపెట్టి కాలువల్లో సిల్ట్ తొలగింపు, కాలువలు, రోడ్ల వెంట ఉన్న పిచ్చిమొక్కలను యజమానుల వద్ద నుంచి వసూలు చేసేవిధంగా ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. మాజీ కౌన్సిలర్ అలపర్తి చంద్రమోహన్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పించన్లను పెంచి అందజేస్తుందన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను త్వరలో అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం అన్ని నెరవేరుస్తారని చెప్పారు. ఈ ప్రభుత్వం వంద రోజుల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఇది మంచి ప్రభుత్వం అనే స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురుబాలు, బండారుపల్లి శ్రీనివాసరావు, అంజిబాబు తదితరులున్నారు.

## తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత సచ్చిదానందమూర్తిదే

### -విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

పొన్నూరు, సెప్టెంబరు 27,ప్రభాతవార్త: భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత పద్మవిభూషణ్ సచ్చిదానంద ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. సచ్చిదానందమూర్తి ఎన్నో గ్రంథాలను ఆంగ్లంలోనూ, తెలుగు హిందీలో కూడా రచించి



మూర్తిదేనని విజా ్ఞన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత ్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఎన్‌టీఆర్ విజ్ఞాన్ లైబ్రరీ, స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యుమానిటీస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శతజయంతి ఉత్సవాలను వారం రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సచ్చిదానందమూర్తి గుర్తుగా తమ యూనివర్సిటీ లైబ్రరీలో ఆయన పేరు మీద ఇప్పటికే ఒక బ్లాక్‌ను ఏర్పాటు చేశామన్నారు. సామాన్యులెకు తత్వశాస్త్రాన్ని విపులంగా అర్థమయ్యేటట్లు వివరించడంలో విశ్వవిఖ్యాతి గాంచిన మహా మేధావిగా పేరుగాంచారన్నారు నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు అందరూ సచ్చిదానందమూర్తి బోధనలను వారి జీవితంలో అనువదించుకోవాలన్నారు కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ సచ్చిదానంద మూర్తి తన 14వ ఏటనే రచనలను చేసిన మేధావి అని కొనియాడారు. నేడు ఆయన శతజయంతి ఉత్సవాలను జరుపుకోవడం సమాజానికి ఎంతో అవసరమన్నారు. నేటి తరానికి ఆయన జీవితం ఒక స్ఫూర్తిదాయ మన్నారు. నేటి యువత ఆయన సూచించిన రాడికల్ ఫిలాసిఫీను అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

### -సిడిపిఓ ఎస్.వెంకటరమణ

**పొన్నూరు, సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** పౌష్టికాహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్.వెంకటరమణ సూచించారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో జరిగిన పోషకాహార మాసోత్సవాల కార్యక్రమంలో ఆమె మాట్లాడార. పౌష్టికాహార లోపంతో ఎంతో మంది పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని, ప్రతి ఒక్కరికి సంపూర్ణమైన ఆరోగ్యం అందించేందుకే ప్రభుత్వం పోషకాహార మాసోత్స వాలను నిర్వహిస్తుం దన్నారు. దీని ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి చిరుధాన్యాలతో పోషకాహారాన్ని ఏ విధంగా తయారు చేసుకోవచ్చునో తెలుస్తుందన్నారు. కొంత మంది తల్లులు



స్వయంగా వండుకొని వచ్చిన ఆకుకూరలు, బాలామృతం కేక్, అరికల పాయసం, రాగిజావ, బాలామృతం కుడుము, తదితర పిండి వంటలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు మారుతీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.కృష్ణకుమారి, సుజాత, నిర్మల, శారద, ఆషావర్కర్లు, పిల్లల తల్లులు, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్‌ప్లాంట్ ప్రారంభించిన ఎంపి శ్రీ కృష్ణదేవరాయలు

**శావల్యాపురం,సెప్టెంబర్27,ప్రభాతవార్త:** మండలంలోని కనమర్లపూడి, మంత్రివారిపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. నర్సరావుపేట ఎంపి శ్రీ



కృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఎన్. శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దినోత్సవ వేడుకలు

**నూజెండ్ల,సెప్టెంబర్27,ప్రభాతవార్త:** అక్టోబర్ 2 స్వచ్ఛభారత్ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఈవోపిఆర్డి రవికుమార్ తెలిపారు. శుక్రవారం ఈ మేరకు అధికారులు, సిబ్బందితో సమీక్ష, సమావేశం నిర్వహించారు. హౌసింగ్ డీఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో తహశీల్ధార్ రమేష్‌కుమార్, హౌసింగ్ ఏఈ యలమంద, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.




## రూరల్ పోలీస్ ఎస్ఐ-2గా షేక్ బురాన్ షరీఫ్

**తెనాలి, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త) :** రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై-2గా షేక్ బురాన్ షరీఫ్ శుక్రవారం ఉద్యోగ విధుల్లో చేరారు. 1984లో కానిస్టేబుల్‌గా చేరిన బురాన్ షరీఫ్ తుళ్ళూరు, బాపట్ల, రేపల్లె, గురజాల ప్రాంతాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి 2011లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ఒక్కోమెట్టు ఎక్కువతూ 2015లో ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. అమరావతి, చెరుకుపల్లి, అమృతలూరు పోలీసు స్టేషన్లల్లో విధులు నిర్వహించి శుక్రవారం తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై-2గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బురాన్ షరీఫ్‌కు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



## అమృతలూరు ఎంపిడిఓగా మారుతీ శేషమాంబ

**అమృతలూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** అమృతలూరు ఎంపిడిఓగా బి.మారుతీ శేషమాంబ శుక్రవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంపిడిఓగా పనిచేసిన షేక్ మహబూబ్ సుభానీ చెరుకుపల్లి మండలం బదిలీ కావడంతో ఆ స్థానంలో మారుతీ శేషమాంబ పిట్లవానిపాలెం నుండి బదిలీపై అమృతలూరు వచ్చారు. ఎంపిడిఓగా బాధ్యతలు తీసుకున్న మారుతీ శేషమాంబకు ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, ఎఓ కె.వాణి, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, కార్యదర్శులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## రైతుల ఖాతాల్లో పంట నష్టపరిహారం నగదు జమ

**అమృతలూరు, సెప్టెంబర్ 27, ప్రభాత వార్త:** మండలంలో పంట నష్టపరిహారం జాబితా రైతులందరి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని ఎఓ వి.లోకేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు వారి ఆధార్‌ను బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయించుకోవాలని, ఈకెవైసీ కాని రైతులు వెంటనే ఈకెవైసీ చేయించుకోవాలని కోరారు.

## ఈపూర్లంక అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మహోత్సవాలు

**కొల్లూరు, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని ఈపూరులంక అంగన్‌వాడీ సెంటర్లో శుక్రవారం పౌష్టికాహార మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ దోనేపూడి సెక్టారు సూపర్‌వైజర్ నాగరాజుకుమారి మాట్లాడుతూ గర్భిణీలకు తక్కువ ఖర్చుతో



పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని ఆమె తెలియజేశారు. గర్భిణీలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూర మండల ఎంపీడీవోగా ఎన్.నరసింహారావు

**కొల్లూరు, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త) :** కొల్లూరు మండల ఎంపీడీవోగా ఎన్.నరసింహారావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. ఈయన పెదకూరపాడు నుండి కొల్లూరుకు బదలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఐ.సత్యనారాయణరావు పిట్లవానిపాలెం బదిలీపై వెళ్ళారు.



## కొల్లూరు అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మహోత్సవాలు

**కొల్లూరు, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని అంగన్‌వాడీ సెంటర్లో శుక్రవారం పౌష్టికాహార మహోత్సవాల కార క్రమంలో భాగంగా పౌష్టికాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ కొల్లూరు సెక్టారు సూపర్‌వైజర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ గర్భిణీలకు తక్కువ ఖర్చుతో పోషకాలు



ఉన్న ఆహారం తీసుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యనందించాలి: ఎంఈఓ సాల్మన్‌రాజు

**కొల్లిపర,సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యనందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎంఈఓ సాల్మన్‌రాజు అన్నారు.శుక్రవారం మండల పరిధి లోని పిడపర్తిపాలెం, పిడపర్రు, కొల్లిపర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ నిర్వహించి రికార్డులు..మధ్యాహ్న



భోజన పథకాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలన్నారు.మధ్యాహ్న భోజనం పథకం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు.


## పాముకాటుకు వృద్ధుని మృతి

**పొన్నూరు, సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని, పచ్చలతాడిపర్రు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పాము కాటుకు గురై మృతి చెందిన సంఘటన. పొన్నూరు రూరల్ ఎస్సై జి.కిరణ్‌బాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పచ్చలతాడిపర్రు గ్రామానికి చెందిన కావటి వెంకటేశ్వర్లు(63) పొయ్యిలో పెట్టుకొనేందుకు ఇంటి దగ్గరే ఉన్న కండెల గుట్ట దగ్గరకు వెళ్ళి కండెలు తీసుకొచ్చే సమయంలో పాము చాటుగా ఉండి కాటేసింది. దీంతో ఈ విషయాన్ని చుట్టు ప్రక్కలవారికి, స్నేహితులకు తెలియజేయడంతో హుటాహుటిన వెంకటేశ్వర్లును వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడి భార్య సీతారావమ్మ ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై జి.కిరణ్‌బాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వెంకటేశ్వర్లు హఠాన్మరణంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి.



వెంకటేశ్వర్లు మృతదేహం

# నియోజకవర్గంలోని పలు సమస్యలను సిఎం దృష్టికి :ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల, సెప్టెంబర్27,ప్రభాతవార్త:** బాపట్ల సూర్యలంక సముద్రతీరం పర్యాటక రంగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కోరారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వేగేశన నరేంద్ర వర్మ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం తరుపున వరద బాధితుల సహాయార్థం నియోజకవర్గ ప్రజలు అందజేసిన (రూ. 30,00,681)ముప్పై లక్షల ఆరు వందల ఎనబై ఒక్క రూపాయలు ముఖ్యమంత్రికి అందజేశారు. పర్యాటక రంగం కేంద్రంగా సూర్యలంక తీరం అభివృద్ధి చెందుతున్న తరుణంలో తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. బాపట్ల పట్టణ మంచి నీటి చెరువు ఏర్పాటుకు 100ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని దానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారన్నారు.

# బగళాముఖి అమ్మవారిని దర్శించుకున్న సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



**పిట్టలవానిపాలెం, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో వేంచేసి ఉనన శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయములో సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ ఆలయానికి విచ్చేసి భక్తి ప్రపత్తులతో ఆలయ ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానములో నూతన కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కొణిదెన నాగేశ్వరరావు ఆయనకు వేద ఆశీర్వచనం జరిపించి శాలువా చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం రెపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార స్వామి తన మిత్ర బృందంతో బగళాముఖి అమ్మవారి దేవాల యంలో ప్రత్యేక పూజలు చేశారు.

# మండల అభివృద్ధిఅధికారిగా ఐ సత్యనారాయణ నియామకం



**పిట్టలవానిపాలెం, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండల అభివృద్ధి అధికారిగా ఐ సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొల్లూరు మండలంలో విదులు నిర్వహిస్తూ బదిలలో భాగంగా పిట్టలవాని పాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శిలు అభినందనలు తెలియజేశారు. అదుపరి నూతనముగా విధులలో చేరిన ఐ సత్యనారాయణ బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# గ్రామ సచివాలయమును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడివో



**కర్లపాలెం, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** కర్లపాలెం మండల పరిధిలోని కర్లపాలెం పంచాయితీ సచివాలయాన్ని నూతన ఎంపిడివో శ్రీనివాసరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో మాట్లాడు తూ సచివాలయ సిబ్బంది అందరూ సమయానికి విధులకు హాజరుకావాల న్నారు. ప్రతి రోజు అటెండెన్స్ నమోదు చేయాలని కార్యాలయ విధులు సక్రమంగా నిర్వహించాలని ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం పంచాయితీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు సిబ్బందిని ఎంపిడివోకు పరిచయం చేశారు.

# చిలకలూరిపేట గ్రూప్ దేవస్థానాల ఈఓగా అశోక్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ



**చిలకలూరిపేట, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణం, కొమరవల్లిపాడు, బొప్పూడి గ్రూప్ దేవస్థానంల ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా అశోక్‌కుమార్ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తానని తెలిపారు. దాతలు, భక్తుల సహకారంతోరాబోయే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా గతంలో చేసిన విధంగానే వైభవంగా నిర్వహిస్తామని వివరించారు. బాధ్యతలు స్వీకరించిన అశోక్‌కుమార్‌ను ఆలయ అర్చకులు వేదాశ్వీరచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి భావన్నారాయణ, సిబ్బంది సాంబశివరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎబి బర్ధన్ జయంతి



**చిలకలూరిపేట, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి ఎబి బర్ధన్ శతజయంతి ఉత్సవాన్ని పట్టణం లోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, పట్టణ కార్యదర్శి పేలూరి రామరావు, రైతుసంఘం పల్నాడుజిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబూరావు, సిపిఐ నాయకులు తన్నీరు వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, గోపి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు, తోట నరసింహ, షేక్ జాన్‌బి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# నేడు మండల కేంద్రం నాదెండ్లలో విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

**నాదెండ్ల, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నాదెండ్ల సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని తహసిల్దార్ కార్యాలయం రోడ్డు, సినిమాహాల్ సెంటర్, ఎస్‌పి కాలనీ, నాదెండ్ల ఇండస్ట్రీస్ ఏరియాలలో శనివారం ఉదయం 8గంటలనుంచి మద్యాహ్నం 2గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# మహిళా చట్టాలపై అవగాహన

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని దళిత బహుజన రీసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. మహిళల హక్కులు, రక్షణ చట్టాలపై మాట్లాడారు. డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ ఎం. వెంకటరమణ అధ్యక్షత వహించారు. వక్తలు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మొదటి నుంచి విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ నేర్పాలన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు కోటమ్మ, శ్వేత, ఝాన్సీ మాట్లాడారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనంతలక్ష్మి, ఏపిఎం బాలస్వామి, జయలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీదత్త హాస్పిటల్‌లో ఉచితంగా గుండె పరీక్షలు



**పిడుగురాళ్ల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ఈనెల 28, 29, 30 తేదీల్లో పట్టణంలోని శ్రీదత్త సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచితంగా గుండె పరీక్ష శిబిరం నిర్వహించనున్నట్లు శ్రీదత్త గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, డైరెక్టర్ డాక్టర్ గార్లపటి జ్ఞానేశ్వరి తెలిపారు. హాస్పిటల్‌లో ప్రతి రోజు రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ క్యాంపు జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో 2 వేల విలువచేసే బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు, కన్సల్టేషన్ ఉచితంగా లభిస్తాయన్నారు. గుండెజబ్బులు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పల్నాడులోని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ : 6303682376, 7893149751 లను సంప్రదించాలన్నారు.

# పర్యాటక రంగంగా బాపట్ల మరింత అభివృద్ధి : జిల్లా సంయుక్త కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

**బాపట్ల, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా మరింత అభివృద్ధి కానుందని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. 2024 సంవత్సరంలో పర్యాటకం శాంతి అనే నినాదంతో వేడుకలు జరుగుతాయన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర, విజన్ బాపట్ల నినాదంతో గ్రోత్ ఇంజన్ లా ముదుకు వెళతుందన్నారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగానికి రూ. 100కోట్లు నిధులు రానున్నాయన్నారు. బీచ్‌ల వద్ద పర్యాటకులు నాలుగైదు రోజులపాటు ఉండేలా అనినన వనరులు సమకూరతాయని తెలిపారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణం, వసతి సౌకర్యాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఈ నేపధ్యంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన బీచ్‌లు అభివృద్ధి కానున్నాయని వివరించారు. 76 కిలోమీటర్ల తీర ప్రాంతం పరిశుభ్రంగా ఉండడం, పద్య శాసనం, మోటుపల్లి ఓడరేవు, బౌద్ధ స్తూపం, భావన్నారాయణ స్వామి దేవాలయాలు ప్రాచీన చరిత్రకు నిలువెత్తు నిదర్శనాలన్నారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగగం అబివృద్ధి చేయడానికి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించనుందన్నారు. పర్యాటక దినోత్సవంలో భాగంగా బాపట్ల జిల్లాలోని బీచ్‌లన్ని తెరిచినట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలోని బీచ్‌లకు పర్యాటకులకు నిరభ్యంతరంగా రావచ్చని తెలిపారు. బీచ్‌ల వద్ద గజ ఈతగాళ్లను నియమించామన్నారు. సముద్రంలో మునగడానికి వచ్చిన పర్యాటకులకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా 100మీటర్లకు ఒక గజ ఈతగాడు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. బీచ్‌ల వద్ద మెరైన్ పోలీసుల పర్యవేక్షణ మరింత పెంచామన్నారు. పర్యాటకులు, సందర్శకుల సంరక్షణ కొరకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన బీచ్‌లను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేసుందని అన్నారు. బాపట్ల జిల్లాలో బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ స్థాయి రానుందని అన్నారు. ప్రపంచ పర్యాటక సంస్థ ఇప్పటికే పరిశీలన ప్రక్రియ ప్రారంభించిందన్నారు. ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతంగా ప్రత్యేక గుర్తింపు లభించడానికి రెండో దశ పరిశీలన జరుగుతుందన్నారు. ఈ నెపధ్యంలో ఆ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అన్ని సహాయ సహకారాలు అందుతాయన్నారు. పర్యాటకుల కొరకు బీచ్‌ల వద్ద కుర్చీలు, టేబుల్స్‌ను రిసార్ట్స్, హోటళ్ల యజమానులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పి సురేష్, రిసార్ట్స్, హోటళ్ల యజమానులు, చిరు వ్యాపారాలు తదితరులు పాల్గొన్నారు.

# కాలువలను శుభ్రంగా ఉంచాలి

**-మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు**



**పొన్నూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** కాలువల్లోని సిల్ట్‌ను తొలగించి కాలువలు శుభ్రంగా ఉండేవిధంగా చూడాల్సిన బాధ్యత పారిశుధ్య కార్మికులు, శానిటరీ సెక్రటరీలదేనని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు హెచ్చరించారు. పట్టణం లోని పలు వార్డుల్లో పర్యటించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలు కూడా చెత్తాచెదారాలను కాలువల్లో పడవేయవద్దని సూచించారు. పట్టణాన్ని సుందరంగా ఉంచేందుకు మునిసిపల్ అధికారులతోపాటు ప్రజలు కూడా సహకరించాలన్నారు. ప్రజలు బాధ్యతలను గుర్తెరిగి నడుచుకోవాలన్నారు. శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం ఎదురు వున్న కాలువను పరిశీలించి సిల్ట్ తొలగించాలని, చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. నీరు పారుదలకు అనుగుణంగా కాలువలను తయారు చేయాలన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ డిఇ ఎం. ఏడుకొండలు, శానిటరీ సెక్రటరీ కల్లేపల్లి పవన్‌కుమార్ తదితరులున్నారు

# రెండవ రోజు విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**సత్తెనపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రెండవ రోజు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదులు తమ హక్కులను కాపాడుకునేందుకు పోరాటం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి. రవి, మన్నెం వెంకటేశ్వరరావు, నాగూర్‌బాబు, పూజల వెంకటకోటయ్య, కళ్ళం వీరభాస్కర్‌రెడ్డి, కె. ఎన్. వెంకటహరిబాబు, దాసరి జ్వాన్‌రాజ్‌పాల్, బి. రామిరెడ్డి, ఉడుముల విద్యాసాగర్‌రెడ్డి, ఆంజనేయులు, సంగీతరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో నూతన కోర్టు భవనాలు నిర్మించాలి : వేణుగోపాల్



**సత్తెనపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** సత్తెనపల్లిలో ఉన్న వివిధ కోర్టుల భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని, నూతన భవనాలను నిర్మించాలని ఐఏఎల్ ఏపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరిశేటి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కక్షిదారులు, న్యాయవాదులు, గుమస్తాలు, కోర్టు సిబ్బంది ఒకే చోట ఉండేలా భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం తాలూకా సెంటర్‌లోని పాత కోర్టు స్థానంలో భవనాలు నిర్మించేందుకు తగిన స్థలం అందుబాటులో ఉందన్నారు. ఇప్పటికే నూతన తహశీల్దార్ కార్యాలయ నిర్మాణం జరిగిందన్నారు. కోర్టు భవనాల నిర్మాణానికి పారిపాలన అనుమతులు, నిధులు మంజూరు చేసేందుకు న్యాయశాఖ, రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే కృషి చేయాలని న్యాయవాది వేణుగోపాల్ కోరారు.

# నియోజకవర్గ ఇన్‌చార్జిగా అవకాశం కల్పించాలి : చిట్టా



**సత్తెనపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా తనకు అవకాశం కల్పించాలని నాయకులు చిట్టా విజయభాస్కరరెడ్డి మాజీ సిఎం వై. ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. శుక్రవారం పార్టీ అధినేత వై. ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో స్థానికునిగా ఉన్నట్లు తెలిపారు. పార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సర్పంచ్, జెడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల విజయానికి కృషి చేశానన్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక గ్రామాలలో పార్టీ కార్యకర్తలపై దాడులు జరిగాయని, ఆ కుటుంబాలకు అండగా ఉన్నట్లు చిట్టా విజయభాస్కరరెడ్డి తెలియజేశారు.

# హెచ్‌పిఎల్ ద్వారా పాలసేకరణ పాడిరైతులకు ఎంతో లాభదాయకం



**నిజాంపట్నం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** హెచ్‌పిఎల్‌ద్వారా పాల సేకరణ పాడిరైతులకు ఎంతో లాభదాయకమని హెరిటేజ్ ప్రాంతీయ అధికారి పి నాగ అప్పారావు అన్నారు. శుక్రవారం మండలంలోని చింకపాలెంలో పాడి రైతులకు మినిదాణా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల కొనుగోలుకు ఫిన్‌లీజ్ లిమిటెడ్‌ద్వారా రుణము కల్పిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌వలి, జొన్నా నాగేశ్వరరావు, ప్రసాద్, పాల్గొన్నారు.

# నూతన కార్మికశాఖ అధికారిగా ప్రభాకర్



**రేపల్లె(నిజాంపట్నం), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** కార్మికశాఖ రేపల్లె ప్రాంత అధికారిగా జి ప్రభాకర్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను కార్మికులకు చేరేలా చూస్తానన్నారు. కార్మికులు ఎవరైనా ఎప్పుడైనా తనను కలవవచ్చన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.


# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆహ్లాదం, ఆరోగ్యం



**రేపల్లె(నిజాంపట్నం), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మన చుట్టు ప్రక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంతోపాటు ఆహ్లాదకర వాతావరణం ఉంటుందని ఎన్‌సిసి కేర్‌టేకర్ కె బాల గురవయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం దాసులు అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుటూ ఉన్న వాతావరణం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో పరిశుభ్రత ఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు డాక్టర్ పి మురళి, రసాయన శాస్త్ర అధ్యాపకులు బి కోటేశ్వరరావు, డాక్టర్ వివి రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాచుమల్లు కన్నారావు చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** చిలకలూరిపేట వాసవీ కన్యకాపరమేశ్వరి ధర్మసంఘం మాజీ అధ్యక్షులు, చిలకలూరిపేట విద్యాసంఘం మాజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, ఆర్యవైశ్య



విద్యాసంఘం మాజీ కార్యదర్శి రాచమల్లు కన్నారావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

ప్రముఖు లు రాచుమల్లు కన్నారావు ఇటీవల మృతిచెందిన సంగతి విదితమే. కాగా వారి నివాసానికి శుక్రవారం మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి ఉపా ధ్యక్షులు, స్థానిక శాసనసభ్యు లు ప్రత్తిపాటి పుల్లారావు వెళ్లి కన్నారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు విద్యాసంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, జనసే నియోజకవర్గ కన్వీనర్ తోట రాజారమేష్, టిడిపి నాయకులు గుర్రం సాంబశివరావు, మద్ది వెంకటఅప్పారావు వార్డు నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# అన్నాక్యాంటిన్‌ను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్



**చిలకలూరిపేట, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా పేదలకోసం ఏర్పాటు చేసిన అన్నక్యాంటిన్లను చిలకలూరిపేటలో శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మూడు చోట్ల అన్నక్యాంటిన్లను ఏర్పాటు చేశారు. కాగా శుక్రవారం గడియారస్తంభం సెంటర్ వద్దనున్న అన్నక్యాంటిన్‌ను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ నజీరున్నీసా బేగంలు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ భోజనం చేస్తున్న పేదలు అన్నక్యాంటిన్లు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం వలన ప్రతిరోజు మూడు పూటలా కడుపునిండా రూ5కే అన్నం తింటున్నామని కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ క్యాంటిన్లు ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలిపారు.

# పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం : జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ



**చిలకలూరిపేట, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి పేర్ని నానీ వెంటనే క్షమాపణలు చెప్పాలని బాలాజీ డిమాండ్ చేశారు. వైసిపి నాయకులు పవన్ అభిమానులను, జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టేవిధంగా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. ఎన్నికల ముందువరకు ఏన్నో సవాళ్లు, రాజకీయ సన్యాసం వంటి ప్రేలాపనలు పేలి, ఎన్నికల తరువాత తోకముడిచింది చాలక, మళ్లీ పవన్‌కళ్యాణ్‌ను ఏక వచనంతో సంబోదిస్తూ ఇష్టానుసారంగా విమర్శలు చేస్తే జనసైనికులు ఏ మాత్రం సహించేస్థితిలో లేరని బాలాజీ అన్నారు. పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించిన నెయ్యి కల్తీ వివాదంపై ఆధారాలతోసహ బయటకు వస్తే దానికి జగన్ సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారని, వైసిపి నాయకులు పవన్‌కళ్యాణ్‌ను టార్గెట్ చేసి విమర్శలకు దిగుతున్నారని బాలాజీ ఆరోపించారు. తిరుమలలో జరిగిన అపచారానికి సంబందించి పవన్‌కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష చేపట్టి, సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని పిలుపునిస్తే, పేర్ని నానీ పవన్‌పై అవాకులు, చెవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారికి భక్తులు నిలువుదోపిడి ఇస్తుంటే గత ప్రభుత్వంలో మాత్రం స్వామివారినే నిలువుదోపిడి చేశారని ఆరోపించారు. లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడం ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన జగన్‌తోపాటు వైసిపి నాయకులను ప్రజలు తరిమికొట్లే రోజులు దగ్గరపడ్డాయని పేర్కొన్నారు. తిరుమల ప్రసాదం కల్తీ విషయంలో బాధ్యులైన ఏఒక్కరూ తప్పించుకోలేరని, చట్ట ప్రకారం కఠిన శిక్ష అనుభవించక తప్పదని బాలాజీ స్పష్టం చేశారు.

# అమీన్‌సాహెబ్‌పాలెంలో ఇదిమంచి ప్రభుత్వ



**నాదెండ్ల, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇదిమంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇదిమంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు తెలియచేయమని పార్టీ నాయకులకు, కార్యకర్తలను ఆదేశించారు. దీనిలో బాగంగామాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు అమీన్‌సాహెబ్‌పాలెంలో గ్రామంలోని పార్టీ నాయకులతో కలసి శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ 100 రోజులలో చేపట్టిన సంక్షేమ పధకాల గురించి వివరించారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుమామిళ్ల గ్రామంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు

**నాదెండ్ల, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** నాదెండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని చిరుమామిళ్ల గ్రామంలో



శుక్రవారం పోషక మాసోత్సవాలలో బాగంగా పోషక సుత్రాలతో ముఖ్యమైనవి చేతులు శుభ్రం చేసుకునే పద్ధతులు, డయేరియాను నివారించటానికి ఏవిధంగా ఉపయోగపడుతుందో చిన్నపిల్లల యొక్క తల్లిదండ్రులకు, కిశోర బాలికలకు అవగాహనను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రతినిధులు కల్పించారు. చేతులు శుభ్రం చేసుకోకుండా ఆహారం వండుట, వడ్డించుట, భుజించుట వలన సూక్ష్మక్రిములు కడుపులోనికి వెళ్లి అనేక వ్యాధులకు మూల కారణమవుతాయని వివరించారు. దీనివలన రక్తహీనత ఏర్పడుతుందన్నారు. కనుక అందరూ ఆహారం వండేముందు, వడ్డించేముందు, తినేముందు, తినినతరువాత, మరుగుదొడ్డిని ఉపయోగించన తరువాత, చిన్నపిల్లల మలమూత్రములు శుభ్రపరిచిన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె పద్మ, అంగన్‌వాడీ టీచర్లు, కె అనూష, బి గోవర్దన లక్ష్మీ, కె కోటేశ్వరమ్మలు పాల్గొన్నారు.

# సంప్రదాయ రుచులు అందించాలనీ..

**అమ్మ చేతివంట రుచి మరెక్కడా దొరకదు. కేరళకు చెందిన రేష్మా సురేష్‌కూ ఇదే అనుభవమైంది. తనలాగే సొంతూరి సంప్రదాయ రుచులను వెతికేవారు ఉంటారు కదా అనుకునేదీమె.**




అటువంటివారి కోసం అమ్మలాంటి వాళ్లందరినీ ఒక వేదికపై తీసుకురావాలనుకుందీమె. అలానాటి వంటలను అందరికీ అందించడానికి ఓ వేదికను ప్రారంభించింది. అయిదు పదులు నిండిన గృహిణులు, ఇల్లు, పిల్లలు బాధ్యతలు తీరిన మహిళలకు ఇందులో అవకాశాలిచ్చి ఆర్థికస్వావలంబన పొందేలా చేస్తోంది. అమ్మ వంటకాల రుచినీ దగ్గర చేస్తోంది. ఇంజినీరింగ్ చేసిన రేష్మా ఉద్యోగరీత్యా ముంబయి కెళ్లింది. పదేళ్లకుపైగా హెల్త్‌కేర్, హెల్త్‌టెక్ స్టార్టప్స్‌లో అనుభవాన్ని సంపాదించుకుంది. అక్కడ ఉన్నప్పుడు తల్లి చేసే వంటకాల రుచుల కోసం వెతికేది. అలా ముంబయిలో తనకిష్టమైన అమ్మ వంటలను మిస్ అయ్యేదీమె. దాంతో రెస్టరంట్స్‌లో కేరళ స్టైల్ వంటలను వెతుక్కొని మరీ తినేది. ఈ ప్రభావం క్రమేపీ ఆమె ఆరోగ్యంపై పడింది. ఆ అనుభవం ఆమెకు ఓ ఆలోచననిచ్చింది.

వేదికగా.. వంటలో అనుభవం, నైపుణ్యాలున్న అమ్మలాంటివారినందరినీ ఒకచోట చేర్చితే ఎలా ఉంటుందనిపించింది. రూ.5వేల పెట్టుబడితో 'టోక్కో' స్టార్టప్ ప్రారంభించా. కుటుంబ బాధ్యతలు తీరిన సీనియర్ మహిళలకు ఈ వేదికపై అవకాశమివ్వాలనేది నా ఆశయం. అలా కేరళ, బెంగళూరు, తమినాడుకు చెందిన వారు తొలుత 16 మంది తమకున్న వంట నైపుణ్యాలను ఈ వేదిక ద్వారా అందించడం ప్రారంభించారు. అరటిపండ్ల చిప్స్, కేకులు, బండ, పచ్చళ్లు, ఊరగాయలు, చాట్‌మసాలా, రసం, సాంబారు పొడులు సహా ఆయాప్రాంతాలకు చెందిన తదితర సంప్రదాయ వంటకాలనిననంటినీ 'టోక్కో' ద్వారా ఆర్డరిచ్చి పొందొచ్చు. అలాగే ఈస్టార్టప్‌లో చేరాలనే ఆసిక్తి ఉన్నవారు దీనికి అప్లై చేస్తే, ముందుగా వారి వంటకాలను మా సభ్యులు పరిశీలిస్తారు. రుచితోపాటు పరిశుభ్రతకూ పెద్దపీట వేసి ఎంపిక చేస్తారు. తయారీతోపాటు ప్యాకింగ్‌లో శిక్షణనిస్తారు. ఏ ఉత్పత్తి అయినా మూడునెలలపాటు షెల్ఫ్‌టైం ఉండేలా జాగ్రత్తపడుతున్నాం. అలా ఇందులో స్థానాన్ని దర్కించుకున్నవారంతా నెలకు రూ.20-30వేలు ఆదాయంతోపాటు తమ నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా ఆత్మవిశ్వాసాన్నీ పొందుతున్నారు. త్వరలో దేశవ్యాప్తంగానూ ఈ సేవలు అందిస్తామంటున్న రేష్మా నిర్వహిస్తున్న 'టోక్కో'కు నెలకు వెయ్యికిపైగా ఆర్డర్లు వస్తుండగా, గతేడాది ఈ స్టార్టప్ టర్నోవరు కోటి రూపాయలు. ఆలోచన భలేగుంది కదూ.. □

# శోకం వదిలి దేశ సేవలో ..

**భర్తను పోగొట్టుకున్న ఏ మహిళ అయినా ఏం చేస్తుంది? పిల్లల యోగక్షేమాలే పరమావధి అనుకుంటుంది. అంతకుమించి ఆలోచించారు వీరనారి ఉషారాణి. కాబట్టే దేశం కోసం ఆర్మీలోకి అడుగు పెట్టారు. అలాంటి శోకాన్నే దిగమింగుకుని.. 'నేను సైతం' అంటూ ఆర్మీలో చేరారు మరో వీరుడి భార్య యశ్వినీ ధాకా.**




**ఒళ్లో బిడ్డల్ని పెట్టుకుని...** ఉషారాణి భర్త కెప్టెన్ జగ్గార్‌సింగ్. 2020లో జరిగిన రైలు ప్రమాదంలో మరణించారు. అప్పటికి పెళ్లయి కేవలం మూడేళ్లే. కవల పిల్లలు ఇంకా ఒళ్లోనే ఉన్నారు. ఈ ఘటన నుంచి కోలుకోవడానికి చాలా సమయమే పట్టింది. ఉషారాణికి. భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉండేది. వాస్తవ పరిస్థితుల్లోకి వచ్చాక తన భర్త ఆకాంక్షల్ని నెరవేర్చాలను కున్నారు. మావారి ఆశయాలే నా ఆశయాలనుకున్నా. పిల్లల్ని చూసుకుంటూనే బిఇడి చేశాను. చదువుతూనే ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో పిల్లలకు మెంటార్‌గా చేరాను. నా లక్ష్యం మాత్రం సర్వీస్ సెలక్షన్ బోర్డ్ (ఎస్ఎస్‌బి)కి ఎంపికవడం. దాని కోసం కష్టపడి చదివాను. శ్రమ వృథా కాలేదు. ఎస్ఎస్‌బిలో ఉత్తీర్ణత సాధించి చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ(ఓటిఎ)లో శిక్షణకు వచ్చాను. నా పెళ్లిరోజే అకాడమీలో అడుగుపెట్టా. విధి సైతం నా లక్ష్యాన్ని నిర్ణయించిందనుకున్నా అంటారామె గద్గద స్వరంతో శిక్షణ సమయంలో ఈమె తల్లి పిల్లలకు ఏలోటూ లేకుండా చేసుకుంది.న ఓటిఎ శిక్షణ కఠినమైనందంటారు. లక్ష్యం బలంగా ఉండటంతో ఈ శిక్షణలోని కష్టాలు పెద్దగా పట్టించుకోలేదు అని చెబుతారు 12 నెలల శిక్షణ పూర్తిచేసుకున్న ఉషారాణి. భర్త త్యాగాన్ని కొనసాగించాలని.. జైపూర్‌లో ఎంటెక్ చేసిన యశ్విని.. మేరఠ్‌లో కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్‌గా చేసేవారు. తండ్రి నాయిబ్ సుబేదార్‌గా 26 ఏళ్లు ఆర్మీలో సేవలందించారు. యశ్వినికి 2017లో ఆర్మీ పైలట్ కుల్‌దీప్‌సింగ్‌తో వివాహమైంది. 2021 డిసెంబర్‌లో త్రివిధ దళాధిపతి బిపిన్ రావత్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ తమిళనాడులో కూలిపోయింది. అందులోనే కుల్‌దీప్ కూడా మృతిచెందారు. ఈ ఘటనతో



యశ్విని కలలన్నీ కూలినట్లయింది. ఈ సమయంలో ఆమెకు కుటుంబీకులు అండగా నిలిచారు. భర్త లేరనే దుఖంలో ఎన్నాళ్లు అని ఆలోచించి.. ఆయన ఆశయాల కోసం పనిచేయాలనుకుని.. చెన్నై ఓటిఎలో షార్ట్ సర్వీస్ కమిషన్ కోర్సులో చేరారు. అక్కడ మహిళల్లో ఈమే పెద్ద వయస్కురాలు. తోటి మహిళలతో శారీరకంగా, మానసికంగా ధీటుగా ఉండేందుకు ఎక్కువ గంటలు శ్రమించారు. కఠోర శిక్షణ అనంతరం లెఫ్టినెంట్ హోదాలో ఆర్మీలోకి వెళ్తున్నారు. మహిళల జీవితాలకు ఇలాంటి సంఘటన ముగింపు కానేకాదు. కుటుంబం శిక్షణలో సన్నిహితులు, ఆర్మీ అధికారులు. ఇలా అందరి సహ కారంతో దీన్ని సాధజంచగలిగాను. మీరూ ఇలాంటి పెద్ద లక్ష్యాల్ని పెట్టుకోండి అంటారు యశ్విని. □

# పచ్చని కాంతలమవుదాం !





వరుస వర్షాలతో మేనికి కాస్త హాయిగా తోస్తోంది. ఎటు చూసినా పచ్చదనం. చల్లగాలికి అలా అలా ఊగుతూ మొక్కలు, చెట్లు నవ్వుతూ పలకరిస్తున్నట్లే అనిపిస్తోంది కదూ. వాటిని చూసి మన మనసుకీ తెలియని హాయి. లోలోపలి నుంచి భావుకత తన్నుకొస్తోందే అనిపించిన.. సైకాలజీపరంగా చూస్తే ఆ ముందురు ఆకుపచ్చరంగు చేసే మాయే ఇదంతా. ఇది మనసుపై సానుకూల ప్రభావం చూపుతుంది. ఒత్తిడిని దూరం చేసి, మనసుకి ఆనందాన్ని కలిగిస్తుంది. అంతేనా.. కొత్త ఆలోచనలు కలగడానికి, ఆత్మవిశ్వాసం పెరగడనాకి కూడా సాయపడుతుంది. సంప్రదాయపరంగా చూసినా దీనికి ప్రాధాన్యం ఎక్కువే. ఈ రంగును మనం శుభసూచికంగా భావిస్తాం. అందుకే వేడుకల్లో దీనిది ప్రత్యేకస్థానం. ఇంతట ప్రాధాన్యమున్న వర్ణాన్ని డిజైనర్లు మాత్రం పక్కన పెడతారా ఏంటి? సంప్రదాయ, ఆధునిక వస్త్రాల్లో చోటిచ్చేశారు. పట్టుచీర, పరికిణీ అయినా అద్దుకున్న ఫ్యాన్సీ శారీ అయినా అదే ఆదరణ, ఇక షరారా, లాంగ్‌ఫ్రాక్, లెహెంగాలకైతే కొదవే లేదు. అంటే ఆప్షన్లు బోలెడు. సందర్భం, మనికి నప్పేదేంటి అనేది చూసుకోవడమే మన పని. అమ్మవారికీ నచ్చిన రంగుల్లో ఆకుపచ్చ ఒకటి. కాబట్టి, ప్రకృతితో మమేకమవుతూ మనమూ ఈ వర్ణానికి ఓటేద్దాం, ప్రకృతి కాంతలమవుదాం. అందానికి అందం.. మనసుకీ ఆనందం. మీరేమంటారు మరి? □





# ప్లాస్టిక్ బాటిల్‌కు దూరంగా..

నీళ్లు, పాలూ, శీతలపానీయాలూ..ఏవైనా సరే ప్లాస్టిక్ బాటిళ్లలోనేవస్తున్నాయి. ఆ బాటిళ్లకి సూర్యరశ్మిలోని అతినీలలోహిత (యూవి) కిరణాలు ఎక్కువగా సోకినప్పుడు వాటిల్లోని 'సూక్ష్మప్లాస్టిక్' కరిగి ఆయా పానీయాల్లో కలిసిపోతోంది. అది తాగినవాళ్ల శరీరంలోకీ వెళుతోంది. ఇదివరకే చేసిన పలు అధ్యయనాల్లో ఈ సూక్ష్మ ప్లాస్టిక్ అవశేషాలు రక్తంలోనూ ఉండటం గమనించారు. అందువల్లే రక్తపోటుకీ సూక్ష్మ ప్లాస్టిక్‌కీ సంబంధం ఉందా? అన్న కోణంలో పరిశోధన చేశారు ఆస్ట్రియాలోని దాన్యూబ్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు. రక్తంలో సూక్ష్మ ప్లాస్టిక్ ఎక్కువగా ఉండి,



రక్తపోటుతోనూ బాధపడుతున్న రోగుల్ని నెలరోజులపాటు ప్లాస్టిక్ బాటిళ్లని ఏ రకంగానూ వాడకుండా ఉండమన్నారట. నీళ్ల తాగడానికి స్టీలూ పేపర్‌లాంటివాటినే ఉపయోగించమన్నారట. నెల తర్వాత వాళ్లందరిలోనూ సూక్ష్మప్లాస్టిక్ అవశేషాల సంఖ్య తగ్గడమే కాదు రక్తపోటు కూడా అదుపులోకి వచ్చిందట. దీన్నిబట్టి సూక్ష్మప్లాస్టిక్‌కీ రక్తపోటుకీ ప్రత్యక్ష సంబంధం ఉందని చెబుతున్నారు. వీలున్నంత వరకూ వాటికి దూరంగా ఉండమని సూచిస్తున్నారు. □

## చెలి చిట్కా

□ ఉల్లి పాయలు తరిగేందుకు అరగంట ముందు వాటని పాలధిన్ కవర్లోవేసి ఫ్రిజ్‌లో పెడితే తరిగేటప్పుడు కళ్ళుముండవు.

□.ఎండుకొబ్బరిని సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్ల చల్లి ఫ్రిజ్‌లో ఉంచాలి. □

# ట్యూబేర్‌క్యులస్ ఆర్థ్రైటిస్ -2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**రెండవ విధానం :** నగ్రాన్యులార్ టైప్ : ఈ టైప్‌లో బోన్ ఎక్కువగా డామేజ్ కాదు. ఇది పెద్దవారిలో ఎక్కువ. మెల్లగా ఏర్పడుతుంది. ఎక్స్‌డేషన్ (ద్రవం) ఉండదు. క్లాసిక్ సిక్కా భుజంలో ఎక్కువగా కన్పిస్తుంది. కాబట్టి ఇది డ్రై (పొడిగా) ఉంటుంది. ఇవే గాకుండా తుంటి ఎముక ఎఫెక్ట్ అవుతుంది. ఇది 6-15 సంవత్సరాల వారిలో ఎక్కువ. జాయింట్ క్యాప్స్యూల్ దెబ్బతిని బిరుసు ఎక్కి ముడుచుకొనిపోతుంది. కదిలించిన నొప్పి ఉండి అన్ని వైపులా కదలలేరు. తుంటి ఎముక జారినట్లుండి కుంటుతూ నడుస్తారు. ఎక్కువగా కుడివైపునొప్పి సాయంత్రం పూట ఉంటుంది. మోకాలుకు టి.బి. రక్తం ద్వారా వ్యాపిస్తుంది. జాయింట్స్ మధ్య, సైనోవియమ్, ఆర్టిక్యులార్ మార్జిన్స్ దెబ్బ తింటుంది. దీని వల్ల సైనోవియల్ మెంబ్రెన్ ఎర్రగా ఉబ్బి చిన్న చిన్న ట్యూబర్‌క్యులస్‌గా ఉండి ఫైబ్రినస్ ఫ్లెక్స్‌తో ఉంటుంది. ఇది నెలల తరబడి ఉంటుంది. ఆస్టియో ఆర్టిక్యులర్‌గా ఉండి బోన్‌ని తినేస్తుంది. రాను రాను మొత్తం జాయింట్ గ్రాన్యులేషన్ టిస్యూతో నిండి మోకాలు ప్రక్కకు తొలిగినట్లుంటుంది.

**వ్యాధి లక్షణాలు :** వ్యాధి లక్షణాలు నిదానంగా ప్రారంభమవుతాయి. ఒక్కోసారి ఉన్నట్టుండి తీవ్రంగా వస్తుంది. ఇది రోగి వ్యాధినిరోధక శక్తి తక్కువగా వున్నవారిలో ఎక్కువ. ఒక బోన్ లేదా జాయింట్ మాత్రమే ఎఫెక్ట్ అవుతుంది. మధ్యాహ్నం పూట జ్వరం రావడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, రాత్రిళ్ల చెమటలు పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం, అనేమియా, నిస్సత్తువ, వళ్ళునొప్పులుంటాయి. లోకల్‌గా నొప్పి, వాపు, స్టిఫ్‌నెస్, పట్టేసినట్లుంటుంది. కదిలిన నొప్పి, కండరాల క్షీణత, లింఫ్ గ్రంథుల వాపు ఉంటుంది. ఎముక క్షీణించడం వల్ల మనిషి వంగిపోతాడు. ఛాతీ, మెడ, తొడ భాగంలో ఎక్కువగా కోల్డ్ అబ్సెస్ తయారవుతాయి. ముసలివారిలో బోన్ (ఎముక) చివరి భాగం ఎఫెక్ట్ అవుతుంది. వీపు కండరాల్లో స్పాజమ్ వల్ల రోగి గూని వచ్చినట్లు వంగిపోవడం వుంటుంది. రోగం నయమైపోయినప్పటికి వ్యాధి లక్షణాలన్ని తగ్గిపోయిన కైఫోసిస్ (గూని) మాత్రం అలాగే ఉంటుంది. కాని ఇన్ఫెక్షన్ వుండడం వల్ల ఇఎస్ఆర్ ఎక్కువగా ఉంటుంది.

**నిర్ధారణ పరీక్షలు :** ఎక్స్‌రేలో ఎముక డామేజ్ అయి ఉంటుంది. టిష్యూ వాపు, బోన్‌లో రీ కాల్సిఫికేషన్, ఎముక పై భాగం మందంగా, క్రొత్త ఎముక తయారీ ఉంటుంది. కార్టిలేజినస్ టిష్యూ మాత్రం డామేజ్ కాదు. జాయింట్ స్పేస్ తగ్గుతుంది. మార్జిన్స్ ఇరెగ్యులర్‌గా, హెజినెస్‌గా ఉంటుంది. పెరి ఆర్టిక్యులార్ ఆస్టియో ఫోరోసిస్ ఉంటుంది. రక్తం, టిబి, పరీక్ష, కల్చర్, స్కానింగ్ సిటి. ఎంఆర్ఐ, బయాప్సీ, బోన్‌స్కాన్ ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**చికిత్స :** బెడ్ రెస్ట్, మంచి పోషకాహారం, తీసుకోవాలి. ట్రాక్షన్, మొబలైజేషన్, కీమ్‌థెరపీ, టిబి చికిత్స, కాలీపర్స్ క్రచ్చర్స్ సపోర్ట్ కోసం వాడాలి. వైద్యపర్యవేక్షణలో చికిత్స అవసరం.

**కాంప్లికేషన్స్:** ఆస్టియో మయలైటిస్, న్యూరాలాజికల్ ప్రాబ్లమ్స్ పారోప్లీజియా, కండరాలు కృశించిపోవడం, గూని, వెన్నెముక ప్రక్కకు వంగిపోవడం, నడకలో మార్పు, ఎగుడు దిగుడుగా ఎముక నిర్మాణం, నొప్పులు, అవిటి తనం, జాయింట్ స్పేస్ తగ్గడం, ఆస్టియోఫోరోసిస్, ఆసియస్ ఎరోజిన్, బోన్ డీజెనరేషన్, అట్రోఫీ, డీ మినరలైజేషన్, ఫైబ్రస్ అంకోలోసిస్, ఎముకలు సన్నబడడం, జాయింట్స్ వాపు వంటి కాంప్లికేషన్స్, మందుల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. వ్యాధి నిర్ధారణలో సరైన జాగ్రత్తలు, చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే అంగవైకల్యం ప్రాప్తిస్తుంది. క్షయ వ్యాధి ఎముకలకు సోకకుండా స్కూల్ పిల్లలకి తరచు వైద్య పరీక్షలు చేయడం అన్ని విధాలా మంచిది. మెరుగైన వైద్య వసతులు ఈ సాంక్రమిక వ్యాధికి ఎంతైన అవసరం. □

# శ్రీ కృష్ణుడి విజయ 'శంఖం'

దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధ్యేయంగా తన భక్తులని కాపాడే భగవానుడు శ్రీకృష్ణభగవానుడు ఉపయోగించే శంఖం పేరు పాంచజన్యం. మహాభారత యుద్ధంలో ఈ శంఖం పాండువులకు విజయాన్ని తెచ్చి పెట్టంది. కౌరవులకు ఘోర పరాజయం చవి చూసాయి. పాంచజన్యం అనే శంఖం పూరిస్తేచాలు ముల్లోకాలు దద్దరిల్లుతాయి. ఈ పాంచజన్యం శంఖం శ్రీ కృష్ణుడికి ఎలా లభించిందో మనం తెలుసుకుందాం. తమ విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత బలరామకృష్ణులు తమ గురువు శాందీపని మహాముని వద్దకు వెళ్లారు. తమకి విద్యాబోధన గావించిన శాందీపని మునికి గురుదక్షిణ ఇవ్వాలనుకున్నారు. అది గ్రహించిన శాందీపని మునికి శ్రీకృష్ణుడు సాక్షాత్తు దేవ దేవుడు అని కూడా తెలుసు. అందుకే ఈ కోరిక కోరాడు. చాలకాలం క్రితం సముద్రంలో తన పుత్రుడుని తిరిగి తీసుకు రమ్మని కోరాడు గురదక్షిణగా, అప్పుడు శ్రీ కృష్ణ, బలరాములు నేరుగా సముద్రుడి వద్దకు వెళ్లి ఈ విషయం వివరాంచారు.కొంత కాలం క్రితం మా గురుపుత్రుడు ఈ సముద్రంలో పడి మరణించాడు అతన్ని వెంటనే వెనక్కి తీసుకురా! అని అడిగారు. దానికి బదులుగా సముద్రుడు మీ గురుపుత్రున్ని నేను తీసుకుపోలేదు. పంచజనుడు అనే రాక్షసుడు ఆ పిల్లవాడిని పట్టుకెళ్లాడు. వాడు శంఖం రూపంలో సముద్రం నీటి అడుగున ఉండవచ్చును. అని సమాధానం ఇచ్చాడు. శ్రీకృష్ణుడు వెంటనే సముద్రంలోకి వెళ్లి అక్కడ దాగున్న పంచజనుడు అనే రాక్షసున్ని పట్టుకున్నాడు. వాడి కడుపులో గురుపుత్రుడు కనిపించలేదు. అప్పుడు రాక్షసుడి శరీరం నుండి పుట్టిన 'పాంచజన్యం' అనే శంఖాన్ని తీసుకుని యమపురికి చేరుకున్నారు. అక్కడ ఈ శంఖం శ్రీ కృష్ణుడు పూరించగా ఆ శబ్దానికి యమలోకం తలకిందులైంది. అది విని యమధర్మరాజు వెంటనే బయటకు వచ్చి శ్రీ కృష్ణుడికి అభివాదము చేసి, 'స్వామీ ఆజ్ఞపించండి' అని అడిగాడు. అప్పుడు శ్రీ కృష్ణుడు యువరాజుతో నా గురుపుత్రున్ని వెంటనే తిరిగి ఇచ్చేయమని అడిగాడు వెంటనే ఆ గురుపుత్రున్ని వారికి తిరిగి సజీవునిగా అప్పజెప్పాడు యముడు. ఆ పిల్లవాన్ని సాందీపని మునికి అప్పగించి తన గురుదక్షిణ తీర్చుకున్నారు. బలరామకృష్ణులు. సకల లోక రక్షణ కోసం యుద్ధంలో విజయం కోసం శ్రీకృష్ణ భగవానుడు ఈ పాంచ జన్యం ఉపయోగించేవాడు. □

ఆధ్యాత్మికం

# మోకాలిచిప్ప సమస్యకు 'జిగురు' !

**మన శరీరంలోని కీళ్లన్నింటిలో ఓ మెత్తటి ఎముక ఉంటుంది.** కీలు దగ్గర కలిసే రెండు ఎముకలు ఒకదానికొకటి తగిలి రాపిడి ఏర్పడకుండా ఇది కాపాడుతుంది. దీన్నే మృదులాస్థి (కార్టిలేజ్) అంటారు. మిగతావాటికన్నా మోకాలి చిప్పదగ్గర ఉన్న ఈ మృదులాస్థి తొందరగా అరిగిపోతుంటుంది. అందువల్లే ఎక్కువమంది మోకీలు సమస్యతో బాధపడుతుంటారు. ఈ మృదులాస్థి శరీరంలోని మిగతా ఎముకల్లా తనని తాను మరమ్మతు చేసుకోలేదు. పునఃసృష్టించుకోలేదు. రక్తం దీనికి నేరుగా అందకపోవడం ఇందులో కారణం. వైద్యులు మెకాలి చిప్ప శస్త్రచికిత్స చేసినప్పుడు అరిగిపోయిన ఆ మృదులాస్థిలోని కొంతభాఘాన్ని తొలగిస్తారు. దానికిందున్న పెద్ద ఎముకకి రంధ్రాలు చేసి.. వాటి నుంచి రక్తం వచ్చేలా చూస్తారు. నేరుగా వచ్చే ఆ రక్తంతో మృదులాస్థి చాలా పెళుసుగా ఉంటుంది. చిన్న శ్రమకే విరిగిపోతుంది. ఈ సమస్య పరిష్కారానికే ఓ



జిగురులాంటి పదార్థాన్ని కనిపెట్టారు అమెరికాలోని నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు. ఆ జిగురుని మెకాలిచిప్పలోకి నేరుగా ఇంజెక్ట్ చేస్తారు. జిగురు లోపలికెళ్లాక అందులోని ప్రొటీన్ ఆ ప్రాంతంలో టిజిఎఫ్ బీ 1 అనే రసాయనాన్ని ప్రేరేపిస్తుంది. ఆ రసాయనం అక్కడిక్కడే మృదులాస్థిని మరమ్మతు చేసి గట్టిగా ఎదిగేలా చేస్తోందట. ఇంకే సర్జరీ దీనికి అక్కర్లేదట. ఈ కొత్త విధానంతో త్వరలోనే క్లినికల్ ట్రయల్స్‌కి వెళ్తామంటున్నారు శాస్త్రవేత్తలు. □

# బీరకాయపొట్టు పొడి

కావాల్సినవి : లేత బీరకాయ పొట్టు- అరకేజీ, వాము-చెంచా, ఎండుమిర్చి-12, మినపప్పు-రెండు చెంచాలు, పసుపు-పావుచెంచా, వెల్లుల్లి రెబ్బలు-ఏడు, చింతపండు-10గ్రా.

**తయారీ :** బీరకాయపొట్టులో చెమ్మలేకుండా చేసుకుని అరచెంచా ఉప్పు వేసి మక్సిలో బరకగా ఆడించుకోవాలి. పొయ్యిమీద పాన్ పెట్టుకుని చెంచా నూనె వేసుకుని ఎండు మిరపకాయల్ని రంగు మారేంతవరకూ వేడి చేసి పక్కనపెట్టేయాలి. ఆ తర్వాత అదేపాన్‌లో మినపప్పుని ఎర్రగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో చెంచా నూనె వేసుకుని వేడెక్కాక బీరకాయ పొట్టుని వేసి పొడిపొడిగా అయ్యేంతవరకూ వేయించుకోవాలి. ఇందులోనే పసుపు, వాము కూడా వేసుకుని



మరికాసేపు వేయించుకోవాలి. మక్సీలో వేయించిన ఎండుమిర్చి, మనిపప్పు, వెల్లుల్లిపాయ రెబ్బలు, చింతపండు వేసి పొడి చేసుకోవాలి. ఆ తర్వాత బీరకాయపొట్టు, ఉప్పు కూడా వేసి పొడి చేసుకోవాలి. యాంటీ ఆక్సిడెంట్లు నిండుగా ఉండే ఈ పొడి.. వాముమల్ల జీర్ణప్రక్రియ సజావుగా సాగేట్టు చేస్తుంది. □

## ముడా కుంభకోణం

# కర్ణాటక సిఎం సిద్దరామయ్యపై లోకాయుక్త కేసు నమోదు



**మైసూరు, సెప్టెంబరు 27:** కర్ణాటక లోకాయుకనత పోలీసులు శుక్రవారం ముఖ్యమంత్రి సిద్దరామయ్య మరికొందరిపై కేసులునమోదు చేసారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని భూముల కేటాయింపు కేసుకు సంబంధించి అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కోర్టు ఉత్తర్వులమేరకు కేసులునమోదుచేసారు. బెంగళూరులోని ప్రత్యేకకోర్టు లోకాయుక్త పోలీఉలు వెంటనే సిద్ధరామయ్యను విచారించాలని ఆదేశించింది. అంతేకాకుండా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని ఆదేశించింది. ప్రత్యేక కోర్టు న్యాయమూరినత సంతోష్ గజానన్ భట్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. రాష్ట్ర గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ సీఎం సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతులు ఇవ్వడాన్ని హైకోర్టు కూడా సమర్ధించిన వెనువెంటనే ఈపరిణామాలుచోటుచేసుకోవడంతో ఇపుడు కర్ణాటక కాంగ్రెస్‌లో సంక్షోభం నెలకొంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన భార్య బిఎం పార్వతి పేరిట 14 ప్లాట్లను కేటాయించడంలో అనేకఅ వకతవకలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రత్యేక కోర్టు లోకాయుక్త పోలీసులను విచారించి నివేదిక ఇవ్వాలని కోరింది. ఆర్టీఐ కార్యకర్త స్నేహమయి కృష్ణ ఈ ఫిర్యాదు చేసారు. సిఆర్‌పిసి 156(3) పరిధిలో దర్యాప్తుచేయాలని శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తూ విచారణచేసి నివేదికను డిసెంబరు 24వ తేదీలోపు ఇవ్వాలని ఆదేశించింది. ఎస్పీ, కర్ణాటక లోకాయుక్త మైసూరు ఎస్పీకి ఈమేరకు కేసునమోదుచేయాలని ఆదేశాలిచ్చింది. సిఆర్‌పిసిలోని 173 సెక్షన్‌కింద కూడా కేసు నమోదుచేసి మూడునెలల్లోపు నివేదిక అంద చేయాలని ఆదేశాలు జారీచేసింది. నేరపూరిత కుట్రకుగాను 120బి, ప్రజాప్రతినిధి చట్టాలను గౌరవించకుండా ఒక వ్యక్తికి నష్టం కలిగించడం కింద సెక్షన్ 166, ప్రభుత్వ ఆస్తుల దుర్వి నియోగం సెక్షన్ 403, నమ్మకాన్ని వమ్ముచేసి నేరపూరిత చర్యలకు పాల్పడటం 406, మోసం చేసి స్థిరాస్థులను కేటాయించడం సెక్షన్ 420, దుర్వినియోగానికిశిక్షించాలని 426, ఫోర్జరీ చేసినందుకు సెక్షన్ 465, మోసంచేసే కుట్రతో ఫోర్జరీ చేసినందుకు సెక్షన్ 468, తప్పుడు విధానాలు సృష్టించడం సెక్షన్ 340, దాడులకు పురిగొల్పడం సెక్షన్ 351, ఇంకా ఐపిసిలోని ఇతర సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. అవినీతినిరోధక చట్టంపరిధిలోనిసెక్షన్ తొమ్మిది, సెక్షన్ 13 కింద కూడా కేసులునమోదు చేయాలని, బినామీ లావాదేవీల చట్టంకింద సెక్షన్ 3, 53, 54 ప్రకారం కర్ణాటక భూ ఆక్రమణల నిషేధచట్టం 2011 ప్రకారం సెక్షన్ 3,4 కింద కూడా కేసులునమోదుచేయాలని కోర్టు ఆదేశించింది. సిద్ధరామయ్య సతీమణి పార్వతి, బావమరిది మల్లిఖార్జునస్వామి, దేవరాజు, ఇతరులు ఎఫ్ఐఆర్‌లోనిందితులుగా నమోదుచేసారు. దేవరాజు నుంచి మల్లిఖార్జునస్వామి ఈ భూమిని కొనుగోలు చేసి పార్వతికి బహుమతిగా ఇచ్చారు.

## భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాల్సిందే

### మద్దతు తెలిపిన బ్రిటన్




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో బ్రిటన్ ప్రధాని సైతం ఇదే విషయాన్ని వెల్లడించారు. భద్రతా మండలిలో మరిన్ని దేశాలు ప్రాతినిథ్యం వహించాలని ఈ సందర్భంగా యుకె ప్రధాని కైర్ స్టార్మర్ పేర్కొన్నారు. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 79వ సెషన్‌లో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'భారత్, బ్రెజిల్, జపాన్, జర్మనీలు శాశ్వత సభ్యదేశాలుగా భద్రతా మండలిలో స్థానం ఉండాలి. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిథ్యం కల్పించాలి. అలాగే ఎన్నికైన సభ్యులకు ఎక్కువ సీట్లు కేటాయించాలి. భద్రతా మండలిలో తగినన్ని సభ్యదేశాలు లేనంతవరకు ప్రతిపక్ష ప్రయోజనాలకు అనుగుణంగా ముందుకు సాగడం కష్టం. కాబట్టి భద్రతామండలిని మరింత పటిష్టం చేయాలి. అందులో భాగంగా శాశ్వత సభ్యత్వ దేశాల సంఖ్యను పెంచాలి అని స్టార్మర్ పేర్కొన్నారు. ఇక, భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్‌లు మద్దతు పలికారు. ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా భద్రతామండలి ఏర్పడి ఏడున్నర దశాబ్దాలు దాటింది. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ శాశ్వత సభ్యదేశాలుగా ఉండగా మిగతావి తాత్కాలిక సభ్యదేశాలుగా రొటేషన్ పద్ధతిపై మారుతున్నాయి. ఇక, భారత్ ఎప్పటి నుంచో శాశ్వత సభ్యత్వానికి పట్టుపడుతోంది. భద్రతా మండలిలోని అయిదింట నాలుగుదేశాలు భారత్‌కు అనుకూలంగా ఉన్నా ఒక్క చైనా మాత్రం మోకాలడ్డుతోంది.



## కార్మిక శక్తిలో మహిళలే ఎక్కువ..


### కేంద్ర కార్మిక మంత్రి మన్సుక్ మాండవీయ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** భారత్‌లో మహిళా కార్మికశక్తి ఏడేళ్లలోనే రెట్టింపు అవుతుందని కేంద్రకార్మికశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ అంచనావేసారు. ఉద్యోగాలు, ఉపాధిరంగంలో మహిళల పాత్ర మరింత క్రియాశీలకం అవుతుందని ఈసందర్భంగా ఆయన చెప్పారు. ఇప్పటికే రెట్టింపు సంఖ్యలో కార్మికలోకంలో మహిళలు భాగస్వాములయ్యారని మరింతగా రెట్టింపు కాగలదని ఆయన అంచనావేసారు. కొన్ని రంగాల్లో కేవలం పురుషులు మాత్రమే పనిచేయాలనే నిబంధన ఉన్న రంగాల్లోకూడా మహిళలు రాణిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ పాలసీలు కార్మికరంగంలో మహిళాశక్తిని గణనీయంగా పెంచేందుకు దోహదంచేస్తున్నాయని ఆయన చెప్పారు. దేశ కార్మికశక్తిలో ఇదొక మౌనవిప్లవం లాంటిదని ఆయన అన్నారు. భారత కార్మికరంగం గతంలో ఎవ్వరూ అంచనావేయలేని విదంగా రూపాంతరం చెందిందని మహిళలు అన్ని రంగాల్లోను రాణిస్తున్నారని చెప్పారు. మహిళలకు అతిపెద్ద కీలక బాధ్యతలు కూడా స్వీకరించే శక్తిసామర్థ్యాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే భారత కార్మిక రంగంలో మహిళలు సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. భారతీయ మహిళలు ఇపుడిపుడే బయటకు వచ్చి కీలక బాధ్యతలు సవాల్‌గా స్వీకరిస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కీలక విధానాలే ఇందుకు కారణమని ఆయన అన్నారు. ప్రధానమంత్రి ముద్ర యోజన, స్టాండప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి కొతనత కార్యాచరణల్లోకూడా మహిళలు కీలకంగా ముందుకు వస్తున్నారన్నారు. బిజెపి నాయకురాలు స్మృతి ఇరాని కూడా మహిళల పనిగంటలు, పనివిధానాలపై మాట్లాడారు. వృత్తినైపుణ్యం, శాస్త్రీయ ధృక్పథం, సాంకేతిక సామర్థ్యాలతో రాణిస్తున్నారన్నారు. కొన్ని రంగాల్లో మహిళలు వారానికి 55 గంటలపాటు కూడా పనిచేస్తున్నారన్నారు. పురుషులకంటే మహిళలే ఎక్కువ పనిగంటలు చేస్తున్న రంగాలు కూడా ఉన్నాయని స్మృతి ఇరాని అన్నారు.

## ఢిల్లీలో స్థాయీ సంఘ ఎన్నికల్లో బిజెపి విజయం

### 18వ స్థాయీ సంఘానికి బిజెపి సభ్యుడు సుందర్‌సింగ్ తన్వర్ ఎన్నిక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్‌లోని 18వ స్థాయీ సంఘానికిగాను బిజెపి నాయకుడు కౌన్సిలర్ సుందర్‌సింగ్ తన్వర్ నామినేట్ అయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఎన్నికల్లో తన పార్టీ కౌన్సిలర్లు మాత్రమే హాజరయానయరు. తన్వర్‌కు 115 ఓట్లు వచ్చాయి. బిజెపి కౌన్సిలర్లు మొత్తం ఆయనకే ఓటు వేసారు. తన్వార్ విజయంపై ప్రత్యర్థి పార్టీ ఆప్ న్యాయస్థానంలో సవాల్‌చేయాలని భావిస్తున్నా స్థాయీ సంఘాలకే మున్సిపల్ సంఘాల్లో పూర్తిస్థాయిలో అధికారాలుంటాయి. బిజెపి ఇప్పటికే మొత్తం 18 మంది సభ్యుల్లో పది స్థానాలు కైవసంచేసుకుని ఛైర్మన్ స్థానాన్ని నిర్ణయించే స్థానానికి ఎదిగింది. ఆమ్ ఆద్మీపార్టీకి మొత్తం 125 మంది కౌన్సిలర్లు ఉన్నారు. పార్టీకి ఉన్న ప్రధాన బలం ఏంటంటే బిజెపి ఓటర్లను కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేసిన ఎక్కడా లొంగకుండా సంఖ్యాబలంగా తమ పటును కొనసాగించుకోవడం వల్ల ఆప్‌కే ఛైర్మన్ అవకాశాలు ఎక్కువని తెలుస్తోంది. స్థాయీసంఘం నియంత్రణ, పర్యవేక్షణ మొత్తం తమ పరిధిలోకే



తెచ్చుకునే లక్ష్యంతో పార్టీ ముందడుగువేస్తోంది. కాగా ఈ ఓటింగ్‌కు తొమ్మిది మంది కాంగ్రెస్ ఓటర్లు హాజరుకాలేదు. ఆమ్ ఆద్మీపార్టీ గత రాత్రి ఓటింగ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రాత్రి పొద్దుపోయాక నిర్వహించిన ఈప్రత్యేక సమావేశానికి ఆప్ హాజరుకాలేదు. శుక్రవారం ఉదయం మాజీ డిప్యూటి సిఎం మనిష్ సిసోడియా కూడా ఓటింగ్‌ను వ్యతిరేకించారు. అక్రమంగా ఒంటిగంటకు నిర్వహించారని చెప్పారు. అయితే కేవలం మేయర్‌కు మాత్రమే కౌన్సిల్ సమావేశం నిర్వహించే హక్కు ఉందని రాజ్యాంగపరంగా సంక్రమించిన వాటిని కూడా ఇక్కడ లెఫ్టినెంట్ గవర్నర్ హరిస్తున్నారని ఆరోపించారు. మనం ప్రజాస్వామ్యంలో ఉంటున్నామని, లిఖితపూర్వక చట్టం ఉందని, 72 గంటలముందే నోటీసుతో సమావేశం నిర్వహించాలని ప్రతి కౌన్సిలర్‌కు సమయం ఇవ్వాలని సూచిస్తోందని కేజ్రీవాల్ అన్నారు. మేయర్ ఓబరాయ్ మాట్లాడుతూ ఢిల్లీ మున్సిపల్‌కమిషనర్‌కు లేఖరాసామని ఈరోజు నిర్వహించిన సమావేశం రాజ్యాంగబద్ధం కాదని, అక్రమమని పేర్కొన్నారు. అయితే సక్సేనా మాత్రం ఉన్న చట్టాలన్నింటినీ అతిక్రమించారని ఎంసిడి కమిషనర్ అశ్వినికుమార్‌ను నివేదిక ఇవ్వాలని ఆదేశించారని శుక్రవారం ఉదయం పది గంటలకు లేఖరాసి మేయర్ హాజరుకాని పక్షంలో డిప్యూటిమేయర్ ఎన్నికలను పర్యవేక్షిస్తారని నిర్ణయించారని ఓబరాయ్ లేఖలో వెల్లడించారు. బిజెపికి చెందిన కమల్‌జీత్ షెర్వాత్ వైదొలిగిన తర్వాత ఆస్థానం ఖాళీ కావడంతో స్థాయీ సంఘ పదవికి ఎన్నిక నిర్వహించారు. పశ్చిమఢిల్లీనుంచి ఆమె గత ఏప్రిల్‌లో లోక్‌సభకు ఎన్నికయ్యారు.

## పేద విద్యార్థి కోసం విరాళాలిచ్చిన గ్రామస్తులు

### సమయం మించిపోవడంతో చేజారిన ఐఐటి సీటు

### సుప్రీంకోర్టు తీర్పు కోసం ఎదురుచూపు




**లక్నో, సెప్టెంబర్ 27:** నిరుపేద దళిత కుటుంబంలో పుట్టినా చదువులో సరస్వతీపుత్రుడైన అతుల్‌కుమార్ (18) ఐఐటి సీటు కోసం ఉత్తరప్రదేశ్‌లోని టిటోడా అనే కుగ్రామం మొత్తం ఏకమైంది. అతుల్ ఫీజు చెల్లింపునకు మొదట విరాళాలు పోగుచేసిన ఈ గ్రామం సాంకేతిక కారణాలతో ఆగిన అతడి ఐఐటి ప్రవేశం కేసులో సెప్టెంబర్ 30న సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పు కోసం ఆతృతగా ఎదురుచూస్తోంది. అత్యధిక పోటీ ఉండే జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఉత్తీర్ణుడైన అతుల్ ధన్‌బాద్ ఐఐటిలో ఇంజనీరింగ్ చేయాలన్న తన కల నెరవేరబోతుందని సంబర పడ్డాడు. సీటు ఖరారు కోసం ముందస్తుగా రూ.17,500 మొత్తాన్ని కట్టాల్సి వచ్చింది. వస్త్రపరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న తండ్రి రాజేంద్ర నిస్సహాయతను చూసి, టిటోడా గ్రామస్థులు విరాళాలు వేసుకుని ఆ మొత్తం సమకూర్చారు. ఈ లోపు ఫీజు గడువు ముంచుకు వచ్చింది. జూన్ 24 లోపు ఫీజు కట్టాల్సి ఉండగా, చివరిరోజుల్లో సాంకేతిక కారణాలతో ధన్‌బాద్ ఐఐటి ఆన్‌లైన్ పోర్టల్ పనిచేయక అతుల్ ఆ మొత్తాన్ని సకాలంలో కట్టలేకపోయాడు. సీటు వచ్చినట్లే వచ్చి చేజారింది. దీనిపై గ్రామస్తుల అండతో గత మూడు నెలలుగా కింది కోర్టుల్లో న్యాయ పోరాటం చేసిన అతుల్‌కుమార్ చివరి ఆశగా సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన దేశ అత్యున్నత న్యాయస్థానం సాధ్యమైనంత వరకు అతుల్‌కు సాయం చేస్తామని హామీ ఇచ్చింది. ఈ నెల 30న తదుపరి విచారణ ఉంది.

## అయోధ్యలో బయటి ఏజెన్సీల ప్రసాదాలపై నిషేధం

### రామాలయ ప్రధాన అర్చకులు సత్యేంద్రదాస్

**లక్నో, సెప్టెంబరు 27:** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ తయారీలో కల్తీ వివాదం రాజుకున్న నేపథ్యంలో అయోధ్య, ప్రయాగరాజ్, మథుర ప్రాంతాలనుంచి కూడా తీవ్రస్థాయి విమర్శలు చెలరేగుతున్నాయి. ప్రసాదం తయారీ, పంపిణీల్లోకూడా సంస్కరణలుర ఆవాలని వారు సూచించారు. అయోధ్య ప్రధాన అర్చకులు సత్యేంద్రదాస్ మాట్లాడుతూ బయటి ఏజెన్సీలు తయారుచేసేన రపసాదాలను పూర్తిగా నిషేధించాలని కోరారు. దేవాలయాల్లో తయారీలో వినియోగించే స్వచ్ఛమైన నెయ్యి నాణ్యతపైనా ఆయన అనుమానాలు వ్యక్తం చేసారు. ప్రసాదాలన్నీ కూడా మొత్తం ఆలయ అర్చకుల పర్యవేక్షణలోనే తయారు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొవ్వు, జంతుమాంసం నుంచి తయారుచేసిన నెయ్యిని వినియోగించారని టిటిడి దేవదేవుని ప్రసాదాన్ని అపవిత్రం చేసారన్న విమర్శలు ఇపుడు అంతర్జాతీయంగా విమర్శలకు తావిచ్చింది. ఇప్పటికే హిందూ




సంఘాలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కల్తీ వెనుక అంతర్జాతీయ కుట్ర ఉందని అయోధ్య ప్రధాన అర్చకులు అను మానించారు. ప్రసాదాల్లో ఇటువంటి అనుచిత పదార్థాలను కల్తీచేసి పవిత్ర హిందూ దేవాల యాలను అపవిత్రం చేయాలన్న కుట్ర కనిపిస్తోందన్నారు. మధులోని ధర్మరక్ష సంఘ ప్రాచీన కాలంనుంచి వసునతన్న ప్రసాదం తయారీ విధానాన్ని మార్చి వాణిజ్య పరంగా తయారుచేసే మిఠాయిలను మార్చివేసింది. పండ్లు, పూలు ఇతర ప్రకృతి వనరులతో తయారుచేసిన ప్రసాదాలను మాత్రమే వినియోగించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. సంఘ్ జాతీయ అధ్యక్షుడు సౌరభ్ గౌర్ మాట్లాడుతూ సాంప్రదాయంగా వస్తున్న ప్రాచీన కాలం తయారీ విధానాలనే అనుసరించాలని హిందూ ధార్మిక సంఘాలన్నీ వెల్లడించాయని, స్వచ్ఛమైనసాత్విక ప్రసాదాన్ని మాత్రమే పంపణీచేయాలని కోరారు. ప్రయాగరాజ్‌లోని సంగం సిటీలో అనేక దేవాలయాలు అలోప్ శాంకరీ దేవి, మడే హనుమాన్, మంకామేశ్వర్ దేవాలయాల్లో ఇప్పటికే భక్తులు తెచ్చే మిఠాయిలు, ప్రాసెస్ చేసిన ఉత్పత్తులను నిషేధించినట్లు వివరించారు. లలితా దేవి మందిరంలోని ముఖ్య అర్చకుడు మూరత్‌మిశ్రా మాట్లాడుతూ భక్తులు కేవలం నారికేళం, పండ్లు, డ్రైఫ్రూట్లు మాత్రమే తీసుకురావాలని విజనప్తిచేసారు. విచారణలో స్వచ్ఛత ఉన్నట్లు నిర్ధా రణ జరిగేంతవరకూ అలాంటి వాటిని అనుమతించకూడదని అన్నారు. లక్నోలోని మంకామేశ్వర్ దేశాలయంలోకూడా భక్తులు తెచ్చే బయటిప్రాంత మిఠాయిలను అనుమతించడం లేదు. గృహతయారీ పండ్లతో కూడిన ప్రసాదం మాత్రమే అనుమతిస్తోంది. బడే హనుమాన్ దేవాలయంలో అయితే లడ్డుప్రసాదం తామే తయారుచేస్తామని వెల్లడించింది.

## మూడు ఎటిఎంలలో చోరీ..

### కంటైనర్, కారు, రూ.60 లక్షల నగదు రికవరీ

**చెన్నై, సెప్టెంబరు 27:** తమిళనాడులోని నమక్కల్ పోలీసులు స్వాధీనం చేసుకున్న కంటైనర్‌ను తనిఖీచేసి విస్తుపోయారు. ఆ కంటైనర్‌లో మూడు ఎటిఎంలు దోపిడీచేసిన సొమ్మును రవాణాచేస్తున్నట్లు తేలింది. సుమారు 12 కిలోమీటర్లమేర ఆ కంటైనర్‌ను వెంటాడి పట్టుకున్నారు. నిందితుల్లో ఒకరు అక్కడికక్కడే కాల్పుల్లో చనిపోగా మరొక నిందితుడికి కాలిలో బుల్లెట్ గాయం అయింది. మొత్తం ఏడుగురుసభ్యుల ముఠా తమిళనాడులోని మూడు ఎటిఎంలలో దొంగిలించిన సొమ్మును రవాణాచేస్తున్నట్లు తేలింది. వీరంతా హర్యానాకు చెందిన గ్యాంగ్‌గా తమిళనాడుపోలీసులు వెల్లడించారు. కంటైనర్ ట్రక్‌లో ఏడుగురు సభ్యులున్నట్లు పోలీసులు గుర్తించారు. వెనుక లతలుపును తెరిచి పోలీసులపై దాడికి దిగినట్లు తేలింది. ఆత్మరక్షణార్థం పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒకరు చనిపోగా మరొకరికి తొడలో బుల్లెట్ గాయం తగిలింది. మిగిలిన అందరినీ కూడ ఆపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో ఇద్దరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడినట్లు ఐజిపి సెంథిల్‌కుమార్ తెలిపారు. హర్యానానుంచి వచ్చిన ఏడుగురు సభ్యుల గ్యాంగ్ మూడు ఎటిఎంలను దోపిడీచేసారని వీరంతా కూడా త్రిసూర్‌లోని ఎస్‌బిఐ ఏటిఎంలనే టార్గెట్‌గా లూటీచేసారని, మొత్తం 60 లక్షలు కాజేసినట్లు తేలిందని చెప్పారు. ప్రస్తుతం సొమ్మును లెక్కిస్తున్నారని మొత్తం స్వాధీనంచేసుకున్న సొమ్ము ఎంత ఉందో వివరాలు వెంటనే తెలియజేస్తామన్నారు. తమిళనాడు పోలీసులు చెక్‌చేసేందుకు




యత్నించగా ఈ కంటైనర్ హైవేపై ఆపకుండా దూకుడుగా వెళ్లిందని, ఈక్రమంలో రెండు టూవీలర్లను కూడా ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ గ్యాంగ్‌మొత్తం హర్యానానుంచి వచ్చిందని వీరిని కట్టడిచేసేందుకు ముందు గాలిలోకి కాల్పులు జరిపామని, ఆ తర్వాత కూడా వినకపోవడం పైగా పోలీసులపైనే ఎదురుదాడికి దిగడంతో ఆత్మరక్షణార్థం కాల్పులుజరిపినట్లు పోలీసులు ఐజిపికి వివరించారు. ట్రక్‌లో ఉన్న నంబరుప్లేటు లేని కారును కూడా స్వాధీనంచేసుకున్నారు. ట్రక్కులో ఆయుధాలు, తుపాకులు వంటివి కూడా ఉన్నాయని అన్నింటినీ రికవరీచేసినట్లు ఐజి తెలిపారు,. ఈకారుసాయంతోనే రెక్కి నిర్వహించారు. ఎటిఎంలను బద్దలుకొట్టి తెరిచి కారును తిరిగి కంటైనర్‌లో ఉంచేవారు. అయితే దీనివల్ల సిసిటివికి ఈ కారు చిత్రాలు ఎప్పటికీ లభించని విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. గ్యాస్ కట్టర్లు, ఇతర కట్టర్ల సాయంతో ఎటిఎంలను బద్దలుకొట్టి నగదును దోపిడీ చేయడం వీరికి అలవాటని అన్నారు.

## జపాన్ కొత్త ప్రధానిగా మాజీ రక్షణమంత్రి

### వచ్చేవారం ప్రమాణం చేయనున్న షిగెరు ఇషిబా

**టోక్యో, సెప్టెంబరు 27:** జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిద వారసుడిగా మాజీ రక్షణమంత్రి షిగెరు ఇషిబా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి) అధ్యక్ష ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. దీంతో వచ్చే వారం ఇషిబా దేశ 102వ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఎల్‌డిపి పార్టీ అధ్యక్షుడిగా 2021లో కిషిద ఎన్నికైన సంగతి తెలిసిందే. ఆయన మూడేళ్ల పదవీకాలం ఈ నెలతో ముగుస్తుంది. దీంతో పార్టీకి అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. అవినీతి ఆరోపణల దృష్ట్యా కిషిద ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధినాయకత్వ పోస్టుకు తొమ్మిది మంది బరిలోకి దిగారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ఎల్‌డిపి పార్లమెంట్ సభ్యులతోపాటు దాదాపు 10 లక్షల మంది సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. తర్వాత ఓట్ల లెక్కింపు నిర్వహించి ఇషిబా విజయం సాధించినట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రధానమంత్రి కిషిద, ఆయన మంత్రివర్గం వచ్చే నెల 1వ తేదీన రాజీనామా చేయ నుంది. తర్వాత షిగెరు ఇషిబా నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తదుపరి ప్రధానమంత్రిగా ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. వచ్చే యేడాది జపాన్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.

ప్రస్తుత ప్రధాని కిషిద.. పార్టీ కార్యక్రమాలకు టికెట్లు విక్రయించి రాజకీయ నిధులను సేకరించి కుంభకోణానికి పాల్పడ్డారని, ఇందులో 80కుపైగా ఎల్‌డిపి సభ్యులు భాగస్వామ్యం ఉందంటూ గతంలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ పరిణామాలతో పార్టీలో, ప్రజల్లో ఆయన గ్రాఫ్ పడిపోతూ వస్తోంది. ఈ నేపథ్యంలో కిషిద తన కేబినెట్‌లో పలువురు మంత్రులను, పార్టీ కార్యనిర్వాహక సభ్యులను పదవుల్లోంచి తొలగించారు. ఆపై రాజకీయ నిధుల నియంత్రణ చట్టాన్ని కఠినతరం చేస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు. అయినా కిషిదకు ప్రజాదరణ క్షీణించడంతో ఈ యేడా ప్రారంభంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో పార్టీ పరాజయం పాలైంది. దీంతో వచ్చే సాధారణ



ఎన్నికల్లో కొత్త వారిని ఎన్నికల బరిలో దింపే అవసరం ఎంతో ఉందని ఎల్‌డిపి సభ్యులు ఆయనను కోరినట్లు సమాచారం.

**ఇషిబా నేపథ్యం..** 67 యేళ్ల ఇషిబా కెరీర్ మొదట్లో బ్యాంకింగ్ రంగంలో పనిచేశారు. తన 29 యేళ్ల వయసులో 1986లో తొలిసారిగా పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ప్రభుత్వ విధానాలను బహాటంగానే వ్యతిరేకిస్తూ వార్తల్లో ఉండేవారు. ఈ క్రమంలో కిషద ప్రభుత్వంలో ఆయనను పక్కనబెట్టారు. గత ఎల్‌డిపి ప్రభుత్వంలో రక్షణ శాఖ మంత్రిగా సేవలందించారు. పార్టీ అధ్యక్ష పదవికి ఆయన పోటీ పడటం ఇది ఐదోసారి.

## మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు వచ్చే నెల భారత్ రాక

### ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోడీతో చర్చలు

**మాలె, సెప్టెంబరు 27:** మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు వచ్చే నెల రెండో వారంలో అధికారికంగా భారత్‌లో పర్యటించనున్నట్లు అక్కడి అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఉభయ దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆయన ప్రధాని నరేంద్రమోడీతో చర్చించనున్నట్లుగా ఆ వర్గాలు తెలిపాయి. ఇటీవల రెండు దేశాల మధ్య తలెత్తిన దౌత్య విభేదాల అనంతరం ముయిజ్జు భారత్‌కు రావడం ఇది రెండోసారి. ప్రధానిగా నరేంద్రమోడీ మూడోసారి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఇతర దేశాధినేతలతోపాటు



ముయిజ్జు హాజరయ్యారు. అక్టోబరు 7-9 తేదీల్లో ఆయన భారత పర్యటనకు రానున్నారని, 8న ప్రధాని మోడీ, ఇతర అధికారులతో చర్చలు జరపనున్నారని సమాచారం.



## ఇజ్రాయెల్‌తో సంబంధాలు తెంచుకోమంటున్న ఇరాన్

**టెహ్రాన్, సెప్టెంబర్ 27:** అనేక దేశాలు తమపై ఒత్తిడి చేస్తున్నా, హమాస్‌ని నిర్మూలించేంతవరకు దాడులు ఆగవని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ఇరాన్ మద్దతుతో నడుస్తున్న ఉగ్రవాద వర్గాలు గాజా, లెబనాన్‌ల్లో విధ్వంసం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఆగని దాడుల ఫలితంగా హెజ్బొల్లా గ్రూప్ ముఖ్యమైన నాయకులను నష్టపోతోంది. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య రాజీకి అమెరికా, ఫ్రాన్స్‌లు చేసిన ప్రయత్నం బూడిదలో పోసిన పన్నీరయింది. ఇజ్రాయెల్‌తో దౌత్యపరంగా ఎటువంటి సంబంధాలు పెట్టుకోవద్దని, వారి దౌత్యవేత్తలను కూడా అనుమతించవద్దని ఇరాన్ ముస్లిం దేశాలకు తెలిపింది. నెతన్యాహు ప్రభుత్వంపై ఆంక్షలు తప్పనిసరి అని ఇరాన్ రక్షణశాఖా మంత్రి బ్రిగేడియర్ జనరల్ అజీజ్ నాసిర్జాదేహ్ స్పష్టం చేశారు. యెమెన్‌కు చెందిన హౌతీ చీఫ్ అబ్దుల్ మాలిక్ ఇజ్రాయెల్‌తో ఎటువంటి లొంగుబాటు ఉండకూడదని హెచ్చరించారు. అమెరికా, ఫ్రాన్స్, ఇతర దేశాల 21-రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను గురువారం నెతన్యాహు కొట్టిపడేశారు. లెబనాన్‌పై తీవ్రంగా దాడిచేయాలని సైన్యాన్ని ఆదేశించారు. "ఇజ్రాయెల్ అనుసరిస్తున్న విధానం సరైనదని, మా లక్ష్యాలను సాధించేంతవరకు దాడులు జరపటం ఆపమని చెల్లాచెదురైన ఇజ్రాయెల్ పౌరుల పునరావాసమే మా లక్ష్యం" అని నెతన్యాహు విశదీకరించారు.

## సంక్షోభం ఏదైనా యుద్ధం సమాధానం కాదు..

### వ్యాపారరీత్యా రష్యాకు ఆయుధాలు సరఫరా

### ఇరాన్ వైస్‌ప్రెసిడెంట్ జావేద్ జరీఫ్

**టెహ్రాన్, సెప్టెంబరు 27:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య చాలాకాలంగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధంలో వేలాదిమంది మరణించారు. ఈ నేపథ్యంలో రష్యాకు ఇరాన్ ఆయుధాలు సరఫరా చేస్తుందనే విషయం విదితమే. ఈ క్రమంలో ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ మళ్లీ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. అయితే ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదంటూనే రష్యాతో వ్యాపార సంబంధం కొనసాగిస్తున్నామని జరీఫ్ పేర్కొనడం గమనార్హం. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదని మేము విశ్వసిస్తాం. యుద్ధంలో అన్నీ కోల్పోవాల్సి వస్తుంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిన అగ్రరాజ్యం అమెరికా మాపై ఆంక్షలు విధించి వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసింది. కష్టకాలంలో సాయం చేసేవారిని టెహ్రాన్ ఎప్పటికీ మరిచిపోదు. మేము వ్యాపార, వాణిజ్య సంబంధాలను పెంచుకుంటున్నాం. అందులో భాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తాం. ఇరాన్‌లో అన్ని వ్యా పారాలను ఎందుకు మూసివేశారో యూరోపియన్లు సమాధానం చెప్పాలి. ఇరాన్ ఏమైనా ఒప్పందాలను ఉల్లంఘించిందా? అని జరీఫ్ ప్రశ్నించారు. ఇకపై ప్రతిఒక్కరూ తమతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి సమగ్ర ప్రణాళికల నుంచి అమెరికా వైదొల గడంతో



ఏర్పడిన సంక్షోభాన్ని ముగించాలనే దానిపై తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని జరీఫ్ ప్రకటించారు. 2015నాటి ఇరాన్, అమెరికాకు మధ్య జరిగిన అణుఒప్పందాన్ని తోసిరాజని అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2018లో ఇరాన్‌పై కఠిన ఆంక్షలు విధించారు. దానివల్ల ఇరాన్ చమురు ఎగుమతులు, బ్యాంకులు, నౌకా రవాణా సంస్థలకు నష్టంవాటిల్లింది.

## వాయుకాలుష్య నియంత్రణ విఫలంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:** ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ ఢిల్లీలో వాయుకాలుష్య నివారణలో విఫలమైందని సుప్రీంకోర్టు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. పంటల ద్వారా వచ్చే వ్యర్థాలను కాల్చే విషయంలో ఏ కమిటీని ఏర్పాటు చేయలేదని, ఇదివరకు కమిషన్ చెప్పినవి కేవలం గాల్లో మాటలేనని సుప్రీంకోర్టు చురకలు వేసింది. కాలుష్యాన్ని అరికట్టేందుకు కమిషన్ తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నది. సిఏక్యూఎం చట్టం అమలు కావటం లేదు. ఇందుకు కమిటీల ఏర్పాటు ఏది? మీరు తీసుకున్న చర్యలు ఏవి? గతకాలపు మాటలు గాల్లో మాటలు అని సుప్రీంకోర్టు మండిపడింది. ఈ వైఖరి మీకు తగదని పేర్కొన్నది. దీనికి సమాధానంగా వాయుకాలుష్య నియంత్రణకు మూడు ఉపకమిటీలను వేశామని, మూడు నెలలకోసారి కమిటీ సమావేశాలు ఉంటున్నాయని సుప్రీంకోర్టుకు సిఏక్యూఎం ఛైర్ పర్సన్ వివరించారు. అప్పుడప్పుడు జరిగే సమావేశాల వలన ఏం ప్రయోజనం ఉందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇన్ని చర్యలు తీసుకొన్నా కూడా సామర్థ్యలోపానికి కారణం ఏమిటని నిలదీసింది.



28-9Pg6exHMNWJQE.qxd:28-9Pg6exHMNWJQE.qxd 01/01/01 8:46 AM Page 1



# తిరుమల ప్రక్షాళన జరిగేంతవరకు ధర్మపోరాటం

## - బిసివై జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్



పీఠాధిపతులతో పాటూ పాదయాత్ర నిర్వహిస్తున్న రామచంద్రయాదవ్

**పుంగనూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** తిరుమల ప్రక్షాళన జరిగేంతవరకు ధర్మపోరాటం ఆగదని బిసివై జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ స్పష్టంచేశారు. శుక్రవారం ఉదయం ఆయన పుంగనూరు నుంచి తిరుమలకు చేపట్టిన పాదయాత్ర ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడారు. వేల ఏళ్ళ నుంచి అత్యంత పవిత్రంగా వెలుగొందిన తిరుమలలో ప్రసాదాలకు అపవిత్రత కల్పించిన వారిని అరెస్టుచేయాలని, గత సిఎం, తితిదే ఛైర్మన్‌లు,ఇవోలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శ్రీశ్రీశ్రీ రామానుజాచార్య పరంపర శ్రీయదుగిరి యతిరాజ్ మఠాధిపతి శ్రీశ్రీశ్రీ నారాయణ రామానుజ జీయర్ స్వామిలతో పాటూ అయోధ్యలోని హనుమాన్ పీఠాధిపతి,శ్రీ మహంత్ కళ్యాణ్‌దాస్‌జీ మహారాజ్,శ్రీయాదవ గురుపీఠం కర్ణాటక నుంచి శ్రీకృష్ణ యాదవానంద గురూజీలు శుక్రవారం ఉదయం పుంగనూరుకు చేరుకున్నారు. వీరికి ఘనంగా స్వాగతం పలికిన రామచంద్రయాదవ్ వారితో కలసి హనుమంతరాయదిన్నె నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు వెలసిన తిరుమలలో జరిగిన అపరాధన పరిహారానికి భారతీయ చైతన్యయువజన పార్టీ పాదయాత్ర సంకల్పించి,తిరుమలలో ప్రక్షాళనకు ధర్మపోరాటాన్ని ప్రారంభించామన్నారు. ఒకటి రెండు తప్పులను దేముడు కూడా క్షమిస్తారని, అయితే,దైవంపట్లనే మహాపరాధం చేసిన వారిని మనుషులని అనరని అన్నారు. తిరుమల మొత్తం కల్తీమయమైపోయిందని,ఐదేళ్ళలో తిరుమలను దోచేసుకున్నారని ఆయన ఆరోపించారు. స్వామి వారి ప్రసాదాలలో కల్తీ ఇపుడు వెలుగుచూడలేదని,ఇది ఏళ్ళతరబడి జరుగుతోందన్నారు. తిరుమలలో హోటళ్ళు,ప్రైవేట్ లాడ్జిల వ్యవహారం బడావ్యక్తుల లాబీయింగ్‌గా మారిపోయిందన్నారు. తిరుమల ప్రక్షాళన కోసం జరుగుతున్న ఈధర్మపోరాటంలో ప్రజలు స్వచ్ఛందంగా మద్దతివ్వాలని కోరారు. శుక్రవారం మధ్యాహ్నం రామచంద్రయాదవ్ పాదయాత్ర బృందం పుంగనూరు దాటి చౌడేపల్లి ప్రాంతాలకు చేరుకున్నారు.

# శ్రీవారిపై జగన్‌కు అచంచల విశ్వాసం



- దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ 34 సార్లు శ్రీవారి దర్శనం
- శ్రీవారికి ఐదు సార్లు పట్టువస్త్రాలు సమర్పించిన వైయస్.జగన్
- జగన్ పాదయాత్ర ప్రారంభంలోను పూర్తయిన శ్రీవారి దర్శనం

**తిరుపతిరూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** తిరుమలేశుడికి చరణదాసుడు...శ్రీకళ్యాణ వెంకన్నకు పరమ భక్తుడు జగనన్న చరిత్రలో నిలిచిపోయారని...ఇది అక్షర సత్యమని...జగనన్న జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టం మహా పాదయాత్ర అని మాజీ మ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. జగన్ పాదయాత్ర కూడా శ్రీవారి ఆశీస్సులతోనే ప్రారంభమై...శ్రీవారి అనుగ్రహంతోనే ముగింపు చేసి, శ్రీవారి దర్శనం చేసుకున్నారని గుర్తు చేసారు. దైవ సంకల్పమో...కాకతాలీయమో తెలియదు గానీ జగనన్న చేసిన పాదయాత్ర 3680 కిలోమీటర్లు కొనసాగిందని... పాదయాత్ర ముగిసాక అలిపిరి నుంచి తిరుమలకు వెళ్లడానికి ఎక్కిన మెట్లు కూడా 3680 అని తెలిపారు. 2019 ఎన్నికలలో గెలిచిన తర్వాత శ్రీవారి దర్శనం చేసుకున్నాకే ముఖ్యమంత్రిగా జగన్ శ్రీవారి దర్శనం చేసుకున్నారని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో టిటిడి సహకారంతో 3250 నూతన దేవాలయాలను నిర్మించారన్నారు. ఆలయాల దూపదీప నైవేద్యాలకు నోచుకోని 6709 దేవాలయాలలో నిత్య పూజలు ప్రారంభించారని తెలిపారు. కరోన సమయంలో 40వేల మంది అర్చక స్వాములకు రూ.5వేల రుపాయాల చొప్పున సాయం అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అర్చక శిక్షణ అకాడమీ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం ఆలయానికి బంగారు రథాన్ని తయారు చేయించారని, ఇదంతా హిందూ సంప్రదాయాలను కాపాడటం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఐదు సార్లు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన వ్యక్తికి డిక్లరేషన్ సమర్పించాలని పదే పదే చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే జగనన్నపై ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు, నిందారోపణలను చూస్తుంటే నిజమైన శ్రీవారి భక్తులు అందరికి బాధకలుగుతుందన్నారు. ఇంత దుర్మార్గంగా వ్యవహరించే వారిని సాక్ష్యాత్తు శ్రీమన్నానారాయుణుడే శిక్షిస్తాడని, అందులో ఎటువంటి అనుమానం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో శ్రీవారి లడ్డులో నెయ్యి కల్తీ జరిగిందన్న తప్పుడు ప్రకటనను కప్పిపుచ్చుకునెందుకు చేస్తున్న కుట్రగానే భావించాల్సి వస్తోందన్నారు. జగనన్న ఇంటివద్ద వున్న గోశాలలో నిత్యం గోపూజ జరుగుతుందని, గోపూజ చేయడమంటే ముక్కోటి దేవతలను ఒకేసారి పూజించటమే అవుతుందని, హిందూ మతం చెబుతుందన్నారు. ఈ సమావేశంలో తుడ మాజీ ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీకాకుళం ఆర్డీఓగా కుప్పం యువతి

**కుప్పం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** కష్టపడి చదివితే ఉన్నతస్థాయికి చేరవచ్చని నిరూపించారు సాయిప్రత్యూష. కుప్పం నియోజక వర్గం తుమ్మిశి గ్రామంకు చెందిన గుర్రప్ప, పుష్పలతల కు మార్తె సాయి ప్రత్యూష.



తాజాగా రాష్ట్ర ప్రభుత్వం సాయిప్రత్యూషను శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది సాయిప్రత్యూష గ్రూప్ 1 పరీక్షలు రాసి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. ఏడాది పాటు శిక్షణ అనంతరం ఆమెకు తొలి పోస్టింగ్ శ్రీకాకుళం జిల్లాలో కేటాయించారు. 2019లో ప్రత్యూష గ్రామ సచివాలయ పరీక్షలు నాసి పంచాయతీ కార్యదర్శిగా ఎంపికై విధుల్లో చేరారు. ఓ పక్క కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూనే మరో పక్క గ్రూప్ 1 పరీక్షలకు సిద్ధమై గతేడాది ఉత్తీర్ణత సాధించారు. కుప్పం పబ్లిక్ స్కూల్‌లో ప్రత్యూష పదవ తరగతి దాకా చదివారు. ఆర్డీఓగా ప్రత్యూష నియామకం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాయలవారి కోటలో లైటింగ్ షో

## - ఘనంగా పర్యాటక దినోత్సవం

**చంద్రగిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** చారిత్రాత్మక చంద్రగిరి రాయలవారి కోటలో గురువారం రాత్రి సౌండ్ అండ్ లైటింగ్ షో అట్టహాసంగా ప్రారంభించుకున్నట్లు తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులతో కూడిన హెరిటేజ్ వాక్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. రాయలవారి కోటకు చేరుకున్న ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి మెరుగైన అవకాశాలు వున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో తిరుమల, శ్రీకాళహిస్తి వంటి పుణ్యక్షేత్రాలతో పాటు బీచ్ రిసార్ట్‌లు, జలపాతాలు కలిగిన పర్యాటక ప్రదేశాలు వున్నట్లు తెలిపారు. పర్యాటక ప్రేమికులకు రాయలవారి చరిత్ర పట్ల అవగాహన కల్పిస్తూ లైటింగ్ షో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2017లో భారీ వర్షాలకు పిడుగుపాటుకు గురై కోటలోని సౌండ్ అండ్ లైటింగ్ వ్యవస్థ ధ్వంసమయ్యిదన్నారు. ఈ నేపథ్యంలో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా, రాష్ట్ర పర్యాటక శాఖ, లక్స్ అండ్ డెసిబెల్స్ ప్రైవేటు భాగస్వామ్యంతో పబ్లిక్, ప్రైవేటు పార్టనర్ షిప్ (పి.పి.పి.) విధానంతో రూ.6 కోట్లు వెచ్చించి సౌండ్ అండ్ లైట్స్ వ్యవస్థను పునరుద్ధరించినట్లు తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా పర్యాటకుల కోసం త్వరలో ఫుడ్ కోర్టు, బోటింగ్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసం రచన పోటీలలో ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.



# ఇది హిందువుల అంతర్గత వ్యవహారం, పోలీసులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల మహా ప్రసాదం లడ్డూ తయారీలో జంతు అవశేషాలు కలిపిన నెయ్యి వినియోగించి అపవిత్రంచేయడానికి కారకులు ఏపీ ఉప ముఖ్యమంత్రి సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ , అలాంటి నెయ్యి సరఫరాకు అనుమతులు మంజూరు చేసిన టీటీడీ బోర్డు సభ్యులు బాధ్యత వహించాలి. నాటి టీటీడీ బోర్డులను నియమించినవాళ్ళూ బాధ్యులే. హిందువులు పరమ పవిత్రంగా భావించే లడ్డూలే కల్తీపై వారే సమాధానం చెప్పాలి. తిరుమల దర్శనానికి వెళ్లాలని నిర్ణయించుకున్న నాటి ముఖ్యమంత్రి శ్రీ జగన్ విషయంలో ఆయన మతాన్ని , ఆయన పర్యటనను లక్ష్యంగా చేసుకొని మట్లాడాల్సిన సమయం కాదిది. వ్యక్తులను అన్య మతాలను లక్ష్యంగా చేసుకోవద్దు. ఇక్కడ తిరుమల ప్రసాదం అపవిత్రం కావడం. ఆలయ ఆచారాలకు భంగం వాటిల్లేలా టీటీడీ పాలక మండలి నిర్ణయాలు తీసుకోవడం అనేది హిందువుల అంతర్గత వ్యవహారం హిందూ ధర్మాన్ని కాపాడతామని బాధ్యత తీసుకున్నవారే అందుకు విరుద్ధంగా వెళ్లినందున వారిని ప్రశ్నించాలి. తిరుమలలో ధర్మాన్ని కాపాడతామని బాధ్యత తీసుకున్నది వైవీ సుబ్బారెడ్డి ఆ తరువాత కరుణాకర రెడ్డి ఆ సమయంలో అక్కడ ఉన్నతాధికారిగా ఉన్నది ధర్మారెడ్డి తొలుత ఈ ముగ్గురూ తిరుమల లడ్డూ అపవిత్రతకు గురైన అంశంపై సమాధానం చెప్పాలి. శిక్షలు ఎవరికి, ఎలాపడాలి అనేది విచారణలో తేలుతుంది. ఆపై శిక్షలు అనేవి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి చూసుకుంటాడు. తిరుమల యాత్రకు వెళ్తున్న శ్రీ జగన్ నుంచి డిక్లరేషన్ తీసుకోవడం అనేది టీటీడీ అధికారుల బాధ్యత . ఈ విషయంపై కూటమి పక్షాలుప్రత్యేకంగా మాట్లాడాల్సిన అవసరం లేదు.డిక్లరేషన్ ఇస్తారా లేదా..ఆలయ సంప్రదాయాలు మర్యాదలు నిబంధనలు పాటిస్తారా లేదా అనేదివెళ్ళే వ్యక్తి విచక్షణకు వదిలేయాలి. అధికారులూ బాధ్యత గుర్తెరగాలి. ఈ విషయంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉండగ



తుని ఘటన, అధికారంలోకి వచ్చాక కోనసీమ ఘటనల్లో ప్రజలు ఎంతో సంయమనంతో వ్యవహరించారు. ఈ తరుణంలోనూ వైసీపీ కుత్సిత పన్నాగాల విషయంలో అంతే అప్రమత్తంగా ఉండాలని కోరుకొంటున్నాను. వాళ్ళు కోరుకుంటున్న గొడవలు మనం ఇవ్వవద్దు,

మతాల మధ్య గొడవలు సృష్టించాలనే ఆలోచనల్లో ఉన్న వైసీపీ వ్యవహార శైలిపట్ల పోలీసు శాఖ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# 'చిరుతపులి'తో సోషల్ మీడియా చెలగాటం!

## - అదిగో పులి అంటే ఇదిగో తోక అంటూ..

## - షికార్లు చేస్తున్న పుకార్లు - భయాందోళనలో ప్రజలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** సోషల్ మీడియా వల్ల ఎంత మంచి జరుగుతుందో అంతే చెడు కూడా జరుగుతుందనే చెప్పాలి. గత ఇరవై ఐదు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా పలు ప్రాంతాల ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న చిరుత విషయంలో ఇదే జరుగుతుంది. దివాన్ చెరువు అభయారణ్యంలో ఉన్నప్పుడు అంతగా సమస్య తలెత్తలేదు. కాని మంగళవారం కడియం నర్సరీ ప్రాంతానికి వచ్చినప్పటి నుంచి ఈ పుకార్లుకు అంతులేకుండా పోతుంది. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అధికారులు కూడా అయోమయంలో కొట్టుమిట్లాడాల్సి వస్తుంది. దీనంతటికి కారణం సోషల్ మీడియా అనే వాదన బలంగా వినిపిస్తుంది. చిరుత కడియం నర్సరీ ప్రాంతానికి వచ్చిందని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు క్షణాల్లో తెలియడం అందరూ అప్రమత్తం అవ్వడం సంతోషించదగ్గ విషయమే. కాని ఈ చిరుత పులి అక్కడ ఉంది.. ఇక్కడ ఉంది అంటూ సోషల్ మీడియాలో లేనిపోని పోస్టు పెట్టడం వల్ల ప్రజలంతా గందరగోళంతో కూడిన భయాందోళనకు గురవుతున్నారు. వాస్తవానికి మంగళవారం సాయంత్రం దోసాలమ్మ కాలనీ సమీపంలో మధువర్మ అనే నర్సరీ వారు ఈ పులిని చూడటం అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. అధికారులు వచ్చి అక్కడ చిరుత ఉన్నట్లు కాలి ముద్రల ద్వారా గుర్తించారు. ఆ తర్వాత ఎవరు పులిని చూసిన దాఖలాలు లేవు. అలాగే ఏ సీసీ కెమెరాలకు అది చిక్కలేదు. కాని దాని కదలికలు మాత్రం పూర్తిగా అధికారులు ఎప్పటికప్పుడు గుర్తిస్తూనే ఉన్నారు. అయితే శుక్రవారం ఈ చిరుత జాడ ఎక్కడా కనబడలేదు. గురువారం కనిపించిన ప్రాంతంలో 20 ట్రాప్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రాత్రి అంతా ఆ ప్రాంతాలను ఈ కెమెరాలు చిత్రీకరించాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆ కెమెరాలను అధికారులు ఎంత పరిశీలించిన ఎక్కడా చిరుత జాడ కనిపించలేదు. అయితే ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటం వల్ల దాని పాద ముద్రలు కూడా ఎక్కడా లేవు. దీంతో ఈ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. పులి అక్కడి నుంచి వెళ్లిపోయిందని విస్తృత ప్రచారం చేపడుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం, చొప్పెల్ల లాకుల సమీపంలో చిరుతను చూశామని సమాచారం అందడంతోఆ జిల్లా ఫారెస్ట్ అధికారి ఎంవి ప్రసాద్‌రావు తన బృందాన్ని అక్కడకు పంపించారు. అక్కడ ఎలాంటి ఆనవాళ్లు కూడా లేవు. అలాగే కడియం ఆవ ప్రాంతంలో చిరుతను చూశామని అక్కడ వాళ్లు చెప్పడంతో మరో బృందం అక్కడికి పరుగులు తీసింది. అక్కడ కూడా ఎలాంటి జాడ కనబడలేదు. అంతేకాదు గురువారం రాత్రి దుళ్ల వచ్చిందని కొందరు కాదు ఏడిదలో ఉందని మరికొందరు తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఆయా ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు ఈ చిరుత సమాచారం తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. దేన్ని నమ్మకుండా వదిలిపెట్టడానికి అవకాశం ఉండదు. అందుకని ఎవరి సమాచారం ఇచ్చినా ఆ ప్రాంతానికి పరుగులు పెడుతున్నారు. కాని ఆ సమాచారం ఇచ్చే వారు.

# ఐటి పాలసీపై సిఎం చంద్రబాబు సమీక్ష..



**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఐటీ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ పాలసీపై నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఏపీని ఐటీ హబ్ చేసేలా పాలసీ రూపకల్పన పై ప్రధానంగా చర్చించారు సీఎం ఏపీలో ఏఐ కంపెనీల స్థాపనకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. విశాఖపట్నం కేంద్రంగా ఐటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలుపై ఉన్నతాధికారులతో చర్చించారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ సేవల ద్వారా ప్రభుత్వ ఆదాయం పెంచుకోవచ్చని భావిస్తోన్న సర్కార్ ఆ దిశగా ఈ సమావేశంలో కసరత్తు చేసింది. ఐటీ సేవలు ఏపీ ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పాలసీ రూపకల్పన చేయాలన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** గంజాయి బానిసలే అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న ఇరువురి యువకులను అన్నవరం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించి అన్నవరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన పేరుమల్లకోవిల జోగేంద్ర తొండంగి మండలం తమ్మయ్యపేట గ్రామానికి చెందిన భాదిని నూకరాజు అను ఇద్దరు వ్యక్తులు గంజాయికి బానిస అయ్య ఒడిస్సా అటవి ప్రాంతం నుండి గంజాయిని తెచ్చుకుని, కొంచెం గంజాయిని వారు తాగుతూ, మిగిలిన గంజాయిని ఎక్కువ రేటుకు అమ్ముకుంటూ డబ్బులు సంపాదిస్తున్నారని శుక్రవారం 4.2 కిలోలు గంజాయిని తరలిస్తూ, కత్తిపూడి గ్రామ శివారున, కాకినాడ వెళ్ల హైవేపై ఉండగా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. దీనిపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గంజాయి ముద్దాయిలను అరెస్టు చేసిన ప్రత్తిపాడు సిఐ బి.సూర్య అప్పారావు, అన్నవరం ఎస్సై వి.కిషోర్, అన్నవరం అడిషనల్ ఎస్సై



ఎల్.ప్రసాద్, మరియు అన్నవరం పోలీస్ సిబ్బందిని అభినందించారు. గంజాయికి బానిస అయిన యువత తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, గంజాయి త్రాగుతూ గంజాయి అమ్ముతున్న యువతకు ఈ కేసు ఒక హెచ్చరిక అని, అలా చేసిన వారిపై ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, జైలుకి పంపడం జరుగుతుందని, కావున యువత గంజాయికి దూరంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

# దుర్గమ్మను దర్శించుకున్న కర్ణాటక మంత్రి



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 27, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారిని కర్నాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే శుక్రవారంనాడు దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- గానామృతంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మకు గానామృతఝురితో కళాకారులు నీరాజనాలర్పించారు. శుక్రవారం నెల్లూరుకుచెందిన భారతీ సంగీత విద్యాలయం ఆచార్యులు ఎ రమాదేవి నేతృత్వంలో దుర్గా ఆపదుద్ధార స్తోత్రం, జయజయజయ దేవి, అంబాస్తవం, మహిషాసురమర్ధిని, తిరుతిరు జవరాల, భో శంభో అంటూ గాంధర్వరీతిన అందించిన కీర్తనలు భక్తులను అలరించాయి.

# తిరుమలలో డిక్లరేషన్ రూల్ జగన్‌కూ వర్తిస్తుంది : వైఎస్ షర్మిళ

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ హయాంలోనే తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. లడ్డూలకు వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ల్యాబ్‌లో నిర్ధయం అయిందని చెప్పారు.ఈ ఘటనకు సంబంధించిన నిజానిజాలు ప్రజలకు తెలియచేయాలని డిమాండ్ చేశారు. మళ్ళీ తప్పు జరుగకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై పీసీసీ అధ్యక్షురాలిగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి తాను లేఖ రాసినట్లు తెలిపారు. లడ్డూ కల్తి ఘటనను సుమోటోగా తీసుకొని విచారణ జరపాలని కోరామన్నారు. మరోవైపు జగన్ తిరుమల పర్యటనలో డిక్లరేషన్ అంశంపై మీడియా ప్రతినిథులు ప్రశ్నించగా ఆమె స్పందించారు. డిక్లరేషన్ రూల్ అందరికీ వర్తిస్తుందన్నారు. రూల్స్ అప్లైడ్ ఫర్ ఆల్ పీపుల్ అని వ్యాఖ్యానించారు.

# రాజకీయాలకతీతంగా కర్ణాటక, ఏపి ప్రభుత్వాలు పరస్పర సహకారంతో ముందుకు నడుస్తాయి: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

## కుంకీ ఏనుగులు.. ఏపి-కర్ణాటక మధ్య ఒప్పందం కుదుర్చుకున్న పవన్ కల్యాణ్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కుంకీ ఏనుగుల అంశంపై ఏపీ - కర్ణాటక ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరింది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంత్రి ఈశ్వర్ ఖండ్రే సమక్షంలో ఇరు రాష్ట్రాల అటవీశాఖ అధికారులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కర్ణాటక నుంచి 8 ఏనుగులను ఏపీకి పంపే అంశంపై ఒప్పందం జరిగింది. చిత్తూరు పార్వతీపురం మన్యం శ్రీకాకుళం జిల్లాల్లోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారం కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విషయంపై ఇటీవల పవన్‌కల్యాణ్ బెంగుళూరు వెళ్లి కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే, అక్కడి అధికారులతో చర్చించారు. కుంకీ ఏనుగులను పంపాలని ప్రతిపాదించగా వారు సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించిన ఒప్పందం నేడు జరిగింది. చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారం కారణంగా తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించేలా కుంకీ ఏనుగులు తేవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కర్ణాటక వెళ్లి ఆ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో చర్చించగానే ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఏపీలో ప్రస్తుతం 23 శాతం అటవీ ప్రాంతం ఉందని ఇది 50 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అటవీ శాఖ నిర్వహిస్తున్న క్యాంపులో ఉన్న ఏనుగులు వయసు మీరిన కారణంగా ఇబ్బందులు ఎదురువుతున్నాయని వివరించారు. అందుకే అదనంగా కొన్ని కుంకీ ఏనుగులు పంపాలని కర్ణాటకను కోరామన్నారు. వీటి ద్వారా ఏపీలోని చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో ఏనుగుల దాడుల సమస్యను అరికట్టే అవకాశం ఉందని తెలిపారు. సరిహద్దు అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ లాంటి సమస్యలు సంయుక్తంగా ఎదుర్కోవాల్సి ఉంది. అటవీ అంశాలతో పాటు రాష్ట్రాల మధ్య సరిహద్దు సవాళ్ళు చాలా ఉన్నాయి. వాటిని పరిష్కరించుకోవాలి. అటవీ సంరక్షణలో కర్ణాటల ఐటీని కూడా విస్తృతంగా వినియోగిస్తోంది. పర్యటకంగానూ అటవీ ప్రాంతాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్నారు. సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించేలా ఇరు రాష్ట్రాలు పని చేయాల్సి ఉంది అని పవన్ తెలిపారు. పంట పొలాలపై అడవి పందులు, నక్కలు, ఎలుగు బంట్లు వంటి వన్యప్రాణులు దాడి చేయడం గురించి మనకు తెలిసిందే. అటవీ ప్రాంతాలకు దగ్గర్లో ఉన్న గ్రామాల్లో ఈ పరిస్థితి నిత్యకృత్యం. పంట పొలాలే కాదు. కొన్నిసార్లు గ్రామాలపైనా ఇవి దాడి చేస్తున్నాయి. వాటని గ్రామస్థులు తరిమి కొడుతుంటారు.

28-9-TERA PAGE 8.qxd:28-9-TERA PAGE 8.qxd 01/01/01 8:40 AM Page 1



# 'శ్రీశ్రీశ్రీ రాజావారు' టీజర్ రిలీజ్



మ్యాడ్, ఆయ్ చిత్రాలతో వరుస బ్లాక్ బస్టర్స్ అందుకున్న యంగ్ ప్రామిసింగ్ హీరో నార్నే నితిన్, శతమానం భవతి సినిమాతో టాలీవుడ్‌కు నేషనల్ అవార్డ్ అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ సతీష్ వేగేశ్న. శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై గుర్తుందా శీతాకాలం వంటి సక్సెస్ ఫుల్ సినిమా చేసిన ప్యాషనేట్ ప్రొడ్యూసర్ చింతపల్లి రామారావు బ్లాక్ బస్టర్ కాంబోలో వస్తున్న క్రేజీ మూవీ శ్రీశ్రీశ్రీ రాజావారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలో సంపద హీరోయిన్‌గా నటిస్తోంది. దసరా పండుగకు శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను ప్రముఖ దర్శకుడు వంశీ పైడిపల్లి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వంశీ పైడిపల్లి మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ రాజావారు టీజర్ చూశాను చాలా బాగుంది. ప్రేమను ఎలక్షన్స్‌తో పోలుస్తూ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. దర్శకుడు సతీష్ వేగేశ్న గతంలో శతమానం భవతి సినిమాతో నేషనల్ అవార్డ్ గెలుచుకున్నారు. ఈ సినిమా టీజర్ చూస్తే ఆయన ఫ్లేవర్‌లోనే మూవీ ఉంటుందని తెలుస్తోంది. మంచి లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రమిది. నార్నే నితిన్ నాకు ఎన్టీఆర్ మ్యారేజ్ టైమ్ నుంచి తెలుసు. మ్యాడ్, ఆయ్ సినిమాలతో ప్రామిసింగ్ హీరోగా ఎదుగుతున్నాడు. ఆయనకు శ్రీశ్రీశ్రీ రాజావారు మరో బ్లాక్ బస్టర్ హిట్ ఇస్తుందని నమ్ముతున్నాను. నార్నే నితిన్‌ను మాసీగా ప్రజెంట్ చేశారు సతీష్ వేగేశ్న. రామారావు ఎప్పటి నుంచో ఈ మూవీ రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఆయనకు ఈసినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమా టీజర్‌ను నేషనల్ అవార్డ్ విన్నర్, స్టార్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. ఆయన మా టీమ్‌కు తన బెస్ట్ విశేష్ అందించినందుకు థ్యాంక్స్ చెబుతున్నాం. మ్యాడ్, ఆయ్ సినిమాల తర్వాత యంగ్ టాలెంటెడ్ హీరో నార్నే నితిన్‌కు మా శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమా హ్యాట్రిక్ హిట్ కాబోతోంది. శతమానం భవతి సినిమాతోనేషనల్ అవార్డ్ గెలుచుకున్న దర్శకులు సతీష్ వేగేశ్న మరో సారి మంచి లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని రూపొందించారు. శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమాను హై బడ్జెట్‌తో క్వాలిటీలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. దసరాకు మా మూవీని థియేటర్స్‌లోకి తీసుకొస్తున్నాం.

# 'చిట్టి పొట్టి' ట్రైలర్ రిలీజ్ ఈవెంట్

రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా చిట్టి పొట్టి. ఈ చిత్రాన్ని భాస్కర గ్రూప్ ఆఫ్ మీడియాపై భాస్కర్ యాదవ్ దాసరి నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. సిస్టర్ సెంటిమెంట్‌తో ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన చిట్టి పొట్టి సినిమా అక్టోబర్ 3న గ్రాండ్ థియేటరికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా వచ్చిన డా.కేర్ గ్రూప్ చైర్మన్ ఏఎం రెడ్డి మాట్లాడుతూ, చిట్టిపొట్టి సినిమాను ప్రతి అంశంలో జాగ్రత్తలు తీసుకుని క్వాలిటీగా మూవీని రూపొందించారు భాస్కర్. మంచి కంటెంట్‌తో పాటు పాటలు, నటీనటుల సెలెక్షన్ అన్నీ బాగున్నాయి. ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుందనే నమ్ముతున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నాం అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ వెంకట్ మాట్లాడుతూ, చిట్టి పొట్టి సినిమా పాటలకు మంచి స్పందన వస్తోంది. మా డైరెక్టర్ భాస్కర్ ఎంతో అభిరుచితో పాటలు చేయించుకున్నారు. మూవీ లిరిక్స్ కుదిరాయి. మా మూవీ అల్బమ్ ఎంత హిట్ అయ్యిందో సినిమా కూడా అంతే సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. హీరోయిన్ కస్వి మాట్లాడుతూ, మా చిట్టి పొట్టి సినిమా ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. అక్టోబర్ 3న మా సినిమా థియేటర్స్‌లోకి వస్తోంది. బ్రదర్ అండ్ సిస్టర్ సెంటిమెంట్‌తో మంచి ఫ్యామిలీ ఎమోషన్స్‌తో సినిమా ఉంటుంది. హీరోయిన్ పవిత్ర మాట్లాడుతూ, చిట్టి పొట్టి సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ ప్రొడ్యూసర్ భాస్కర్‌కి థ్యాంక్స్. కస్వి, రామ్‌తో కలిసి నటించడం మంచి ఎక్స్‌పిరియన్స్ ఇచ్చింది. మేమంతా ఫ్యామిలీలా మారిపోయాం. చిట్టి పొట్టి సినిమాను మీరంతా తప్పకుండా థియేటర్‌లో చూస్తారని ఆశిస్తున్నా అన్నారు. దర్శక నిర్మాత భాస్కర్ యాదవ్ దాసరి మాట్లాడుతూ, మా చిట్టి పొట్టి సినిమా పాటలకు ఇప్పటికే మంచి రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ కూడా బాగుందనే ప్రశంసలు దక్కుతున్నాయి. అన్నా చెల్లెలు మధ్య అనుబంధం నేపథ్యంలో మంచి ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రాన్ని రూపొందించాను. ప్రతి ఒక్క కుటుంబంలో అన్నా చెల్లి ఉంటారు. వాళ్లందరికీ కనెక్ట్ అయ్యేలా సినిమా ఉంటుంది. మూడు తరాలలో ఒక ఆడపిల్ల ముందు చెల్లెలిగా, తర్వాత మేనత్తగా, ఆఖరికి బామ్మగా మారే జర్నీలో ఆమె భావోద్వేగాలు, ప్రేమ, కష్టాలను ఈ సినిమాలో చూపించబోతున్నాం. అలాగే ఇప్పుడున్న సోషల్ మీడియా ఒక ఆడపిల్లపై ఎలాంటి ప్రభావం చూపిస్తుంది. ఆ సందర్భంలో అన్న తన చెల్లిని ఎలా ప్రొటెక్ట్ చసుకుంటాడు అనేది మీ అందరికీ నచ్చుతుంది. మా చిన్న సినిమాను మీడియా బాగా సపోర్ట్ చేస్తోంది. అక్టోబర్ 3న చిట్టి పొట్టి సినిమాను థియేటర్స్‌లో చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. హీరో రామ్ మిట్టకంటి మాట్లాడుతూ, ఫ్యామిలీ అంతా కలిసి ఉంటే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో దర్శకుడు రాజమౌళి ఫ్యామిలీ నిరూపించింది. చిట్టిపొట్టి సినిమాలో నటించిన తర్వాత నాకు ఒక సోదరి ఉంటే బాగుండును అనిపించింది. ఒక మంచి ప్రయత్నం చేశాం. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుంది. నా సోదరిగా పవిత్ర బాగా నటించింది అన్నారు.



# 'రోటి కపడా రొమాన్స్' వాయిదా

హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. అక్టోబర్ 4న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు. అయితే అనివార్య కారణాల వల్ల ఈ చిత్రం విడుదల వాయిదా పడింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా ఉంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. కొన్ని అనివార్య కారణాల వల్ల చిత్ర విడుదలను వాయిదా వేశాం. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తాం అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఏదో ఒక కొత్త పాయింట్‌ను ప్రేక్షకులకు చెప్పాలనే ఉద్దేశంతో ఇలాంటి ఓ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం చిత్రానికి ఎంతో ప్లస్‌అవుతుంది. సినిమా విజయం గురించి ఎలాంటి డౌట్‌లేదు. తప్పకుండా హిట్‌కొడుతున్నాం. అయితే ఏది ఏరేంజ్‌అనేది ఆడియన్స్ చేతిలో ఉంది. ఇదొక ఎమోషన్‌లో రైడ్. లవ్, ఎమోషన్ ఉంటుంది. అన్ని రకాల ఎమోషన్స్ చిత్రంలో ఉంటాయి అన్నారు.



# కామెడీ థ్రిల్లర్ 'జిగేల్' టీజర్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హను రాఘవపూడి లాంచ్ చేసిన త్రిగుణ, మేఘా చౌదరి, మల్లి యేలూరి, డా.వై. జగన్ మోహన్, కామెడీ థ్రిల్లర్ జిగేల్ టీజర్. త్రిగుణ, మేఘా చౌదరి లీడ్ రోల్స్‌లో రూపొందుతున్న కామెడీ థ్రిల్లర్ జిగేల్. మల్లి యేలూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డా.వైజగన్ మోహన్, నాగార్జున అల్లం టాప్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ మూవీ ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హను రాఘవపూడి ఈ సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు. త్రిగుణను లాకర్ టెక్నిషియన్‌గా పరిచయం చేస్తూ మొదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. హీరో క్యారెక్టరైజేషన్ హిలేరియస్ అండ్ ఎంటర్‌టైనింగా ఉంది. త్రిగుణ, మేఘా చౌదరిల లవ్ ట్రాక్ బ్యూటీఫుల్‌గా ఉంది. ఇరవై యేళ్లుగా ఎలా తెరవాలో తెలియని ఓ లాకర్‌ని ప్రజెంట్ చేస్తూ వచ్చిన సీక్వెన్స్ చాలా ఎక్సయిటింగ్‌గా ఉంది. త్రిగుణ చాలా ఎనర్జిటిక్‌గా కనిపించారు. మేఘా చౌదరి తన స్క్రీన్ ప్రజెన్స్‌తో ఆకట్టుకుంది. టీజర్‌లో సాయాజీ షిండే, పోసాని పాత్రలు అలరించాయి. దర్శకుడు కామెడీతో పాటు మంచి థ్రిల్ ఉండే ఎంగేజింగ్ కాన్సెప్ట్‌తో ఈ సినిమాని రూపొందించారని టీజర్‌చూస్తే అర్థమవుతోంది. టీజర్‌లో టెక్నికల్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో ఉన్నాను. మొత్తానికి టీజర్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది. ప్రముఖ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్ కాగా ఆనంద్ మంత్ర మ్యూజిక్ అందిస్తున్నారు. వాసు డిఓపిగా పని చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నటీనటులు: త్రిగున్, మేఘచౌదరి, షియజి షిండే, పోసాని కృష్ణమురళి, రఘుబాబు, పృథ్వీ రాజ్, మధు నందన్, ముక్కు అవినాశ్, మేక రామకృష్ణ, నళిని, జయ వాణి, అశోక్, గడ్డం నవీన్, చందన. టెక్నికల్ టీం: ప్రొడ్యూసర్స్: డా.వై.జగన మోహన్, నాగార్జున అల్లం. డైరెక్టర్: మల్లి యేలూరి, స్టోరీ–స్క్రీన్ ప్లే: నాగార్జునఅల్లం. మ్యూజిక్ డైరెక్టర్: ఆనంద్ మంత్ర, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వర రావు, డ్యాన్స్/కోరియోగ్రఫీ: చంద్ర కిరణ్; ఫైట్స్/స్టంట్స్: డ్రాగన్‌ప్రకాష్, మల్లి. చీఫ్ అసోసియేట్ డైరెక్టర్: నెప్పలి మురళీ కృష్ణ. అసోసియేషన్ డైరెక్టర్స్: అదృష్ట దీపక్, కంచర్ల నవీన్ కుమార్, తేజ శ్రీ దుర్గ సాయి కృష్ణ, ఏలూరి. అసోసియేట్ కెమెరా మెన్స్: గుత్తుల వేంకటేశ్వర రావు, కర్ర నాగబాబు. లిరిక్స్: భాస్కర భట్ల, ఆనంద్ మంత్ర. సింగర్స్: యజిన్ నిసార్, హారిక నారాయణ్ సిందూజ శ్రీనివాస్. కాస్ట్యూమ్స్: ఏడుకొండలు. మేకప్: రాఘవ: ప్రొడక్షన్ కంట్రోలర్: బాలాజీ శ్రీను. కారెడ్ల ప్రొడక్షన్ మేనేజర్: కోటేశ్.



# హేమలత రెడ్డికి గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు

జెమినీ టీవీ యాంకర్‌గా చేసి, నిన్ను చూస్తూ సినిమాతో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హేమలత రెడ్డి నేడు గ్లామన్ ఇండియా 2024 అవార్డు– బెస్ట్ టాలెంట్, బెస్ట్ ఫోటోజెనిక్ ఉప శీర్షికలు మీద అవార్డు అందుకున్నారు. కిరీటం గెలిచిన తర్వాత హేమలత రెడ్డి తన గ్లోరీ కిరీటంతో అంతర్జాతీయ షూట్ చేశారు. గ్లామస్ డైరెక్టర్ మన్ దువా కూడా అక్కడ ఉత్సాహంగా తమ ఆనందాన్ని పంచుకున్నారు. తర్వాత హేమలత రెడ్డి మన్ దువా మేడమ్‌తో కలిసి బటుకేశవరా ఆలయాన్ని సందర్శించారు. ఈ నెల 28న తిరిగి హైదరాబాద్‌కి వస్తున్నారు. హేమలత రెడ్డి మలేషియాలో గ్లామన్ మిసెస్ ఇండియా 2024గా టైటిల్ పొందారు. ఆమె మన దేశానికి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రానికి గర్వపడేలా చేసిందని మేము సంతోషంగా ప్రకటించాము. ఆడియన్స్ ఇచ్చిన తర్వాత ఇది ఒక సంవత్సరం సుదీర్ఘ ప్రయాణం, అందాల పోటీల గ్రామర్‌లు ఉన్నారు. వారు ఆమెకు బాగా శిక్షణ ఇచ్చారు. ఆమె విశ్వాసాన్ని పెంచారు. తెలుగు ఇండస్ట్రీ నటి కావడంతో అన్ని ప్రయత్నాలు, తయారీ తర్వాత ఆమె గ్లామన్ మిసెస్ ఇండియా 2024 టైటిల్ విజేతగా నిలిచింది. అలాగే ఆమెకు 2ఉపశీర్షికలు కూడా లభించాయి. ఆమె గ్లామన్ మిసెస్ ఇండియా 2024 యొక్క ముఖమని మేము ప్రకటించాలనుకుంటున్నాము.



# 'వైభవం' నుంచి ఫస్ట్ సాంగ్

రమాదేవి ప్రొడక్షన్స్ పతాకంపై నూతన తారాగణంతో తెరకెక్కుతున్న ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్ 'వైభవం'. యువ ప్రతిభాశాలి సాత్విక్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రంలోని పల్లె వీధుల్లోన పాతను విడుదల చేశారు. రుత్విక్–ఇక్రా ఇద్రిసి జంటగా నటిస్తున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. చిన్ననాటి జ్ఞాపకాలను, తల్లిదండ్రుల ప్రేమను, స్వచ్ఛమైన స్నేహాన్ని, పల్లె వైభవాన్ని గుర్తు చేసే ఈ పాటకు దర్శకుడు సాత్విక్ స్వయంగా సాహిత్యాన్ని, బాణీలను సమకూర్చగా, రితేష్ జి రావు ఆలపించారు. త్వరలోనే ఈ చిత్రం ఫస్ట్ కాపీ సిద్ధమవుతుందని, రానున్న రోజుల్లో మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని దర్శక నిర్మాతలు తెలిపారు.



# 'తల్లి మనసు' షూటింగ్ పూర్తి

రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'తల్లి మనసు'. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగు పెట్టి నిర్మిస్తున్న చిత్రమిది. పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి.శ్రీనివాస్ దీని ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ, సన్నివేశాలకు అనుగుణంగా హైదరాబాద్‌లోని వివిధ లొకేషన్స్‌లో టాకీ, క్లైమాక్స్, పాటలతో సహా షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తి చేశాం. సినిమా ప్రారంభోత్సవం రోజున ఏదైతే సింగిల్ షెడ్యూల్‌లో ఈ చిత్రం చిత్రీకరణను పూర్తి చేస్తామని చెప్పామో, అందుకు తగ్గట్టు సింగిల్ షెడ్యూల్లో షూటింగ్ పూర్తి చేశాం. మంచి కథ, కథనాలు ఈ చిత్రానికి ప్రధాన బలమైతే, అందుకు సరిపోయే ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులు మరో బలం. మనసును కట్టిపడేసే అద్భుత చిత్రంగా దీనికి మలిచాం. మా నాన్న పర్యవేక్షణలో దర్శకుడు అద్భుతంగా సినిమాను తీశారు. మేము అనుకున్నట్టే చాలా బాగా వచ్చింది. తొలి ప్రయత్నంలోనే ఒక మంచి సినిమా తీసినందుకు ఆనందంగా ఉంది. షూటింగ్ సకాలంలో పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయి అని చెప్పారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, ఓ మంచి చిత్రాన్ని ప్రేక్షకులకు అందించాలన్న తపనతో మాఅబ్బాయి నిర్మాతగా చేస్తున్నచిత్రమిది. వాస్తవిక జీవితానికి అద్దంపట్టేవిధంగా ఉంటుంది. అందుకే నా వైపు నుంచి మా అబ్బాయి నిర్మాతగా తీసేందుకు ప్రోత్సహించా అనిఅన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ మాట్లాడుతూ, ఓమధ్య తరగతి తల్లిచుట్టూ తిరిగే కుటుంబకథతో, పలురకాల భావోద్వేగాలు, ఆ తల్లి సంఘర్షణల నేపథ్యంలో ఈ చిత్రాన్ని మలిచాం అని చెప్పారు. ఈ చిత్రంలోని ఇతర ముఖ్య పాత్రలలో, రఘు బాబు, శుభలేక సుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవిప్రసాద్, ఆదర్శ్ బాలకృష్ణ, శాంతకుమార్, గౌతం రాజు, దేవిశ్రీ, జబర్దస్త్ ఫణి తదితరులు తారాగణం.





## భారత్, బంగ్లా తొలి రోజు ఆట వర్షార్పణం

**న్యూఢిల్లీ:** వర్షం కారణంగా టీమిండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి రోజు క్రికెట్ మ్యాచ్ అర్ధాంతరంగా ముగిసింది. కాన్పూర్ వేదికగా భారత్, బంగ్లాదేశ్ మధ్య శుక్ర వారం రెండో టెస్టు మ్యాచ్ వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన కొద్ది సేపటికే ఆటకు బ్రేక్ పడింది. తొలిరోజు ఆట ముగిసే సమయా నికి బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టా నికి 107 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో భారత్ టాస్‌గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. జకీర్ హసన్ ఒక్క పరుగు కూడా చేయకుండా ఔట్ కావడంతో తదుపరి క్రీజులోకి వచ్చిన షద్మాన్ ఇస్లాం 36 బంతుల్లో 24 పరుగులు, 4 ఫోర్లు, నజ్ముల్ హసన్ షాంటో 57 బంతుల్లో 31 పరుగులు, 6 ఫోర్లు చేసే టప్పటికి ఔటయ్యారు, అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన మొమినుల్ హక్ 81 బంతుల్లో 40 పరుగులు, 7 ఫోర్లు, ముష్ఫకర్ రహీం 13 బంతుల్లో 6 పరుగులు, ఒక ఫోర్‌తో క్రీజ్‌లో ఉన్నారు. ఇక భారత్ బౌలర్లలో ఆకాశ్‌దీప్ 2 వికెట్లు పడగొ ట్టగా, అశ్విన్‌కు ఒక వికెట్ దక్కింది. కాగా ఈ రెండోటెస్టు తొలిమ్యాచ్ ప్రారంభం నుండి వెలు తురు లేమి, వర్షంకారణంగా పలుమార్లు అంత రాయాలు కలిగాయి. బ్లాంగ్లాదేశ్ బ్యాటింగ్‌లో 35ఓవర్ల తర్వాత మొదలైనవర్షం ఎంతకీ తగ్గక పోవడంతో అంపైర్లు ఆటను రద్దు చేశారు.

# స్టార్ ప్లేయర్లు ఔట్

### • ఐపిఎల్ మెగా వేలంలోకి ఎంట్రీ • వదిలించుకునే ప్లాన్‌లో ఫ్రాంచైజీలు



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025కు సంబంధించి నవంబరులో ఆటగాళ్ల మెగా వేలం జరగనుంది. ఈ మెగా వేలానికి ముందు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఫ్రాంచైజీల రిటెన్షన్, ఆటగాళ్ల విడుదల చేయడం వంటి వాటిపై మార్గదర్శకాలను ప్రకటించాల్సి ఉంది. త్వరలో ఈ గైడ్‌లైన్స్‌ను విడుదల చేయనుంది. దీనికి ముందే పలువురు ప్లేయర్లను ఫ్రాంచైజీలు వదులు కోవడానికి సిద్ధపడినట్లు సమాచారం. వీరిలో 5గురు స్టార్ ప్లేయర్లు కూడా ఉండటం ఇప్పుడు చర్చనీయాశమైంది. ఈ నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలంలో భాగమయ్యే అవకాశం ఉన్న స్టార్ క్రికెటర్లను గూర్చి తెలుసుకుంటే పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వీరిలో ముంబయి ఇండియన్స్‌కు ఐదు ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిళ్లను అందించిన మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను మెగా వేలానికి ముందు ఆ ఫ్రాంచైజీ రిలీజ్ చేయాలనే ఆలోచనలో ఉంది. 2024 ఐపిఎల్‌కు ముందు కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మను పక్కనపెట్టి, అతని స్థానంలో హార్ధిక్ పాండ్యాకు ఫ్రాంచైజీ అవకాశం కల్పించింది. ఇప్పుడు కూడా ఐపిఎల్-2025కు పాండ్యానే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీంతో రోహిత్ శర్మ మరో ఫ్రాంచైజీ మారవచ్చనే ప్రచారం గట్టిగా జరుగుతోంది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు తరపున ఈ ఏడాది జరిగిన ఐపిఎల్‌లో స్టార్ టీ20 బ్యాటర్ మాక్స్‌వెల్ దారుణంగా విఫలమయ్యాడు. స్థాయికి తగినట్లు పెర్ఫార్మ్ చేయకపోవడంతో అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాడు. దీంతో మాక్స్‌వెల్‌ను కూడా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ వదలించుకునేందుకు సిద్ధపడింది.

అలాగే వెంకటేశ్ అయ్యర్ గత సీజనులో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అద్భుతంగా ఆడాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో కీలక ప్రదర్శనలు చేశాడు. అయితే కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపిఎల్ వేలానికి ముందు వెంకటేష్ కన్నా ఇతర ప్లేయర్లను ఉంచుకునేందుకు ప్రాధాన్యతనిస్తోంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో భాగస్వామిగా ఉన్న కేఎల్ రాహుల్ కూడా వచ్చే మెగా వేలంలో పాల్గొంటాడని తెలుస్తోంది. రాహుల్ వచ్చే సీజనులో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లో చేరే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అదేవిధంగా ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్ కెప్టెన్‌గా ఉన్న డుప్లెసిస్‌ను వదలుకునేందుకు ఆ ఫ్రాంచైజీ సిద్ధవుతోంది. ఈ నేపథ్యంలోనే కొత్త కెప్టెన్ కోసం ప్రయత్నిస్తునట్లు తెలుస్తోంది. ప్రస్తుతం డుప్లెసిస్ వయస్సు సుమారు 40 ఏళ్లు ఉన్నా కెప్టెన్సీ, బ్యాటింగ్ పరంగా ఎటువంటి సమస్యలూ లేనప్పటికీ రాయల్‌నఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ ఓ యంగ్ కెప్టెన్‌ను నియమించుకునేందుకు ఆలోచన చేస్తోంది.



అర్జున్, హారికలకు బహుమతులు అందజేస్తున్న తెలంగాణ సిఎం రేవంత్

## చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులు

### అర్జున్,హారికలకు చెరొక రూ.25లక్షలు ప్రకటించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబరు 27:** ఎఫ్ఐడిఇ చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణపతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. భారతదేశం తరపున తొలిసారి స్వర్ణపతకాలను సాధించిన తెలంగాణ క్రీడాకారులు అర్జున్(హన్మకొండ),ద్రోణవల్లి హారిక(ఖమ్మం) జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని అభినందించిన సిఎం ఇద్దరు క్రీడాకారులకు చెరో రూ.25లక్షల నగదు చొప్పున ప్రోత్సాహకం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి,సిఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు చదరంగ విజేతలను అభినందించారు. హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో ప్రతిష్టాత్మక 45వ ఎఫ్ఐడిఇ చెస్ ఒలింపియాడ్ 2024 సెప్టెంబర్ 10 నుంచి 23 వరకు జరిగింది. టైటిల్ కోసం 190కి పైగా దేశాలు పోటీ బరిలోకి దిగాయి. దేశ విదేశాల తరఫున ప్రపంచ అగ్రశ్రేణి ప్లేయర్లు తలపడ్డారు. అయితే ఈ చెస్ ఒలింపియాడ్‌లో భారత పురుషుల,మహిళల జట్లు తొలిసారి స్వర్ణం నెగ్గి చరిత్ర సృష్టించాయి. భారత్ గతంలో 2014,2022 రెండు ఎడిషన్ చెస్ ఒలింపియాడ్‌లోనూ కాంస్య నెగ్గింది. కరోనా కారణంగా 2020,2021లో పోటీలను వర్చువల్‌గా నిర్వహించారు. 2020లో రష్యాతో కలిసి సంయుక్తంగా భారత్ స్వర్ణం గెలెచింది. ఇక 2021 పోటీల్లో భారత్ కాంస్యం సాధించింది. అయితే వర్చువల్‌గా జరిగిన టోర్నీల ఫలితాలను అధికారికంగా రికార్డుల్లో చేర్చలేదు. ఈసారి స్వర్ణం గెలవడం వల్ల భారత్‌కు అధికారికంగా ఇదే తొలి గోల్డ్ అయ్యింది.

## వెస్టిండీస్, శ్రీలంక టి20 సిరీస్ ఖరారు

**న్యూఢిల్లీ:** శ్రీలంకలో వెస్టిండీస్ పర్యటన ఖరారైంది. పరిమితి ఓవర్ల సిరీస్‌ల కోసం వెస్టిండీస్ జట్టు శ్రీలంకలో పర్యటించ నుంది. ఈపర్యటనలో తొలుత మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ జరగనుంది. ఈసిరీస్ అక్టోబరు13,15,17వ తేదీల్లో డంబుల్లా వేదికగా మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం అక్టోబరు 20వ తేదీనుండి వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ అక్టోబరు 20, 23, 26 తేదీల్లో క్యాండీ వేదికగా జరగను న్నాయి. కాగా ఇటీవల కాలంలో శ్రీలంక ఫార్మాట్లకతీతంగా రాణిస్తోంది. స్వదేశంలో భారత్‌ను వన్డే సిరీస్‌లో 2-0 తేడాతో ఓడించిన శ్రీలంక ఆ తర్వాత ఇంగ్లండ్‌ను వారి సొంత గడ్డపై ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఓడించింది. తాజాగా స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ శ్రీలంక సత్తా చాటుతోంది. కాగా వెస్టిండీస్ విషయానికి వస్తే ఈ కరీబియన్ జట్టు ఇటీవల దక్షిణాఫ్రికాను మూడుమ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. దానికి ముందుకు జరిగిన రెండు మ్యాచ్‌లటెస్టుసిరీస్‌నువిండీస్ 0-1తేడాతో కోల్పో యింది. అంతకుముందు ఇంగ్లండ్‌తోజరిగిన మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను కూడా వెస్టిండీస్ 0-3 తేడాతో ఓటమిపాలైంది.

### వరల్డ్ సూపర్ టోర్నీలో.. గాయత్రీ, జాలీ జోడీకి

## క్వార్టర్ ఫైనల్ బెర్త్ ఖరారు



**న్యూఢిల్లీ:** మకావ్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 టోర్నీలో మహిళల డబుల్స్ బ్యాడ్మింటన్ విభాగంలో భారత్‌కు చెందిన పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ క్వార్టర్ ఫైనల్స్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకుంది. మకావ్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో గాయత్రి-ట్రెసా ద్వయం 22-20, 21-11తో చైనీస్ తైపీకి చెందిన లిన్ చి చున్-టెంగ్ చున్ సున్ ద్వయంపై విజయం సాధించింది. మరోపక్క భారత్ బ్యాడ్మింటన్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ ఈ సూపర్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్ ఫైనల్లో ప్రపంచ 38వ ర్యాంకర్ శ్రీకాంత్ 21-13, 21-18తో భారత్‌కే చెందిన ప్రపంచ 57వ ర్యాంకర్ ఆయుష్ శెట్టిపై గెలుపొందాడు. తొలి గేమ్‌లో స్కోరు 12-10 వద్ద శ్రీకాంత్ వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి 16-10తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అదే జోరులో గేమ్‌ను దక్కించుకున్నాడు. రెండో గేమ్‌లో తేరుకున్న ఆయుష్ ఒక దశలో 14-10తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అయితే శ్రీకాంత్ ఒక్కసారిగా విజృం భించి వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి అంతరాన్ని తగ్గించాడు. ఆ తర్వాత ఆయుష్ ఒక పాయింట్ నెగ్గగా, ఆ వెంటనే శ్రీకాంత్ చెలరేగి వరుసగా ఐదు పాయింట్లు సాధించి 19-16తో ఆధిక్యంలోకి వచ్చాడు. ఈ దశలో ఆయుష్ 2 పాయింట్లు సాధించాన మరోవైపు శ్రీకాంత్ 3 పాయింట్లు గెలిచి గేమన్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసకున్నాడు. కాగా మహళల సింగిల్స్ విభాగంలో భారత్ కథ ముగిసింది. బరిలో మిగిలిన ఏకైక ప్లేయర్ తస్నిమ్ మీర్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిపోయింది.ఇక మిక్స్‌డ్ డబుల్‌స ప్రిక్వార్టర్ ఫైనల్లో భారత్‌కు చెందిన సిక్కిరెడ్డి-సుమీత్‌రెడ్డి జంట మలేషియాకు చెందిన వోంగ్ టియెన్ సి-లిమ్ చియెవ్ సియోన్ జోడీ చేతిలో ఓటమిపాలైంది.

## రెండో రోజు పట్టు బిగించిన శ్రీలంక

### రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్ 602 వద్ద డిక్లేర్

### ఇంకా 580 పరుగులు వెనుకబడిన న్యూజిలాండ్



**న్యూఢిల్లీ:** తొలి టెస్టులో న్యూజిలాండ్‌కు షాకిచ్చిన శ్రీలంక రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌ను 602-5 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. గాలే స్టేడియం వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మొదట దినేశ్ చండీమల్ 116 పరులతో సెంచరీ చేసి కదం తొక్కగా, ఆ తర్వాత కమింద్ మెండిస్ 182 పరుగులతో నాటౌట్‌గాను, కుశాల్ మెండిస్ 106 పరుగులతో నాటౌట్‌గా శతకంతో చెలరే గారు. దాంతో లంక రెండో రోజే పట్టు బిగించింది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన న్యూజిలాండ్ ఆట ముగిసే సరికి 2 వికెట్ల నష్టానికి 22 పరుగులు చేసింది. ఇంకా ఆ జట్టు 580 పరుగులు వెనుకబడే ఉంది. కాగా శ్రీలంక యువ కెరటం కమిందు మెండిస్ రికార్డుల పర్వం కొనసాగిస్తున్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి రెండు ఇన్నింగ్స్‌ల్లో శతకాలు బాదిన తొలి క్రికెటర్‌గా చరిత్ర పుటల్లోకెక్కిన కమిందు తాజాగా మరో ఫీట్ సాధించాడు. సొంతగడ్డపై గాలే స్టేడియంలో సెంచరీతో చెలరేగి 1,000 పరుగుల మైలు రాయిని అందుకున్నాడు. 1949 తర్వాత తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సొంతం చేసుకున్న క్రికెటర్‌గా కమిందు చరిత్ర సృష్టించాడు. లంకకు టెస్టులో ఆయువుపట్టుగా మారిన మెండిస్ 13 ఇన్నింగ్స్‌లోనే వెయ్యి క్లబ్‌లో చేరాడు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14